
# తెలుగు జ్యోతి

తెలుగు కళా సమితి వారి సారస్వత మాస పత్రిక

# Telugu Jyothi

A Literary Magazine from
The Telugu Fine Arts Society, Inc.



"Sritilayalu"
Music Program
July 25, 1999
2.00 PM
(Page 6)

"Family Picnic"
August 14, 1999
11.00 AM
(Page 7)


''దారివెంట ముత్యాలు గురియగా
వెలుగులు నీడలు మడుగులొత్తగా
ఇన్నూరేండ్లకు ఈనాడిదిగో
భారత మహిళల భాగ్యలక్ష్మిగా
స్వాతంత్ర్య శ్రీ సహచారిణిగా
వచ్చెను శ్రావణ వరలక్ష్మి.''

– వేదుల సత్యనారాయణ శాస్త్రి.

(''దేశభాషలందు తెలుగు లెస్స'' నుండి కృతజ్ఞతలతో)

## శ్రావణ పౌర్ణమి

హిందువుల పండుగలలో రాకీ పున్నమి కూడా చెప్పుకోదగింది. ఈ పండుగ సోదరీమణుల పండుగగా రూపాంతరం చెందింది. సోదరుల చేతికి 'రక్షాబంధనాన్ని' కట్టి తీపి తినిపించడం ఆచారం. రంగురంగులలో, వేర్వేరు ఆకారాల్లో వెండి, జలతారు, బంగారులతో వారివారి తాహతుకు తగిన రాఖీలు ఖరీదుచేసి అక్కలు, చెల్లెండ్రు వారివారి సోదరుల మణికట్టుకు కడతారు. సోదరుడు తలపెట్టే పనులన్నీ విజయవంతం కావాలని అతనికి శుభాలు, సౌఖ్యం చేకూరాలని కోరుకుంటుంది. దానికి ప్రతిగా తన రక్తాన్ని ధారపోసి అయినా ఆమె మానమర్యాదలను కాపాడతానని సోదరుడు ప్రమాణం చేయడం ఈ పండుగలోని పరమార్థం.

నూతన యజ్ఞోపవీత ధారణ కూడా (ఆగస్టు 26, 1999 నాడు) శ్రావణ పూర్ణిమనాడే చేస్తారు.

**TFAS Home Page: tfas.com**

Bulk Rate
US Postage
PAID

Address Service Requested

# ABSON
# IMPORTS, INC.

1628 Oak Tree Road, Suite #4
Edison, NJ 08820 (opp. Burger King)
**TEL: (732) 205-1515; FAX: (732) 205-1516**

email: absil@aol.com

On other days by appointment only

నాణ్యత కలిగి అపురూప నైపుణ్యతతో తీర్చిదిద్దిన


మా షోరూమును సందర్శించండి

మీ సలహాలు మాకు అత్యంత ప్రీతికరం

We carry Freshwater Pearls, Coral, Goldstone, Jade & Semi-Precious Beads, Readymade Semi-Precious Stone Necklaces ... and much, much more! You are invited to come and visit our new showroom and

## TAKE ADVANTAGE OF OUR GOOD QUALITY & PRICES

*On Other Days By Appointment Only*




1096/997

FROM THE PRESIDENT... ..... June - July 1999

తెలుగు జ్యోతి పాఠకులకు,

తె.క.స. నిర్వహణలో జూన్ 6వ తేదీన జరిగిన "స్వరమాధురి" కార్యక్రమం వూహించనంతగా జనాదరణ పొందినది. శ్రీమతి సుశీలగారి గానామృతమునకు, శ్రీ రామకృష్ణగారి రాగాలాపనకు వెలకట్టలేం. హాలు పూర్తిగా 600 వందల సీట్లు నిండిపోగా, ఎక్కువగా వచ్చినవారు 200 మంది పైగా తిరిగి వెళ్ళారు. యింతటి జనాదరణ వుంటుందని తెలిసివుంటే పెద్ద ఆడిటోరియమ్ తీసుకునే వారం. ప్రోగ్రాం ముందు రెండు రోజులు విరామం లేకుండా ఫోన్ కాల్స్ వచ్చి కార్యవర్గ సభ్యులను తికమక పెట్టేసాయి. పైగా ప్రోగ్రాం ముందు రోజు ప్రొద్దున 11గంటలకు audio system operator కు accident అవగా సాయంత్రం 5గంటలలోగా మరో ఆడియో సిస్టమ్ సంపాదించడం చాల కష్టమైనది. Seating విషయంలో ఎవరికైనా కష్టం కలిగించి వుంటే సహృదయంతో మన్నించగలరని నమ్ముతున్నాము. బ్రిడ్జ్‌వాటర్ గుడిలో ధ్వజస్థంభ ప్రతిష్ఠాపన సందర్భంగా జరుగుతున్న వేడుకలలో జూలై 2వ తేదీన మరోసారి శ్రీమతి సుశీల, శ్రీరామకృష్ణగార్ల సంగీత కార్యక్రమం జరగడం మళ్ళీ హాలు నిండుగా 300 మంది రావడం రాత్రి 11గంటల వరకూ కదలకుండా గానలహరిలో తేలిపోవడం మరో గర్వకారణం.

సిన్సినాటీలో జరిగిన తానా సభలకు 7500 మంది హాజరైనారనీ, భోజన సదుపాయములు గొప్పగా వున్నా, పిల్లల కార్యక్రమములు ఎవ్వరికీ నచ్చలేదనీ వార్త! శ్రీనాగఫణి శర్మగారి అష్టావధానమునకు జనం క్రిక్కిరిసి వుండడం విశేషించ దగ్గ విషయం. అమెరికాలో తెలుగు భాషకు భవిష్యత్తు వుందా అన్న ప్రశ్నకు జవాబుగా న్యూయార్కు పబ్లిక్ లైబ్రరీలో తెలుగు విభాగం స్థాపన! యిది సాహితీ ప్రియులకు సంతోష వార్త. Flushing Branch లో తెలుగు విభాగం జూలై 24 వ తేదీన ప్రారంభోత్సవం జరగనున్నది. యీ విషయంలో TFAS, TLCA సంఘములు ఎంతో కృషి చేయడమే కాకుండా, ఆర్థికంగా సహకరించాయి. వేమూరి చంద్రావతి రామనాథం ట్రస్టు వారు వెయ్యి డాలర్లు విరాళమిచ్చారు.

యిటీవల తెలుగు వారు జనాభా ఎక్కువై వేసవికాలం వస్తే వడదెబ్బ కన్నా పార్టీల దెబ్బ మీరిపోతూంది. పిల్లలందరూ పెరగడంతో బాటు మనం పెద్దవారమవడం జరిగి వూహిరాడనంతగా వారాంతపు సెలెబ్రేషన్స్..

Sweet sixteen, graduations, Weddings, 25th anniversaries, 50th birthdays, గృహప్రవేశాలు యిలా రకరకాలు. ఒకరకంగా మన తెలుగువారి ప్రాభవాన్ని తెలియ జేస్తూ వుండడం మంచిదే! తరచూ అందరం కలుసు కోవడం జరుగుతుంది. కానీ మా కార్యవర్గపు సమావేశములకు వ్యవధి లేకుండా పోతోంది!!!!!!! శ్రమలోపం లేకుండా ప్రయత్నించినా Piscataway School, October 15th - November 15th వరకూ దొరకనందున, యీసారి దీపావళి కార్యక్రమం East Brunswick or Hazlet School లో జరగనున్నది.

**"School auditoriums are different from movie theaters. School buildings, grounds and auditorium are maintained by the Township; the revenue comes from tax payers money. It is very expensive to replace curtains, carpeting, chairs etc. Schools are not into entertainment business; they rent the places as a community service. They have a right to refuse."**

ఆడిటోరియమ్ లోనికి food or drinks తీసుకు రావద్దని ఎంతగా చెప్పినా వినకుండా దాదాపు 50 శాతం ప్రేక్షకులు soda cans, water bottles and napkins తేవడమయినది. ప్రోగ్రాం అవగానే, ఎవరు తెచ్చినవి వారు తీసుకెళ్ళి చెత్త కుండీలో వేసినా కొంత బాగుండేది. మా కార్యవర్గపు సభ్యులకు యివన్నీ తీయడం కష్టమని కాదు. అన్నింటికీ సిద్ధపడే యీ పదవులు స్వీకరించాము. కానీ యివన్నీ చూచి custodians school management కు కంప్లైంట్ యివ్వడమైనది. పది మందికీ నీడనిచ్చే వృక్షాన్ని కట్టెపుల్లలకని నరికి వేయడం అవివేకం. మన సాంస్కృతిక కార్యక్రమాలు జయప్రదం కావాలంటే, పిల్లలకు మన సంస్కృతి తెలియపలెనంటే మనం స్కూలు ఆడిటోరియములు శుభ్రంగా వుంచడం చాలా ముఖ్యం. మనం ప్రవాసాంధ్రులం, స్థాన బలిమి లేనివారం. భారతీయులందరికి తలవంపులు తేవడమే కాదు, కార్యక్రమాలు నిలిచి పోతాయి.

ఆడిటోరియమ్ డిసిప్లిన్ – తె.క.స. కార్యవర్గమునకు పరిమితం కాదు. ప్రతి తెలుగవానికీ బాధ్యత వుంది. ప్రోగ్రాం తర్వాత మిత్రులు కొందరు నాకు కూడ ఫిర్యాదు చేశారు. మిత్రులారా కార్యక్రమాలకు వచ్చిన వారు ఎదుటివారు చేస్తున్న తప్పులను చూచి తల త్రిప్పుకోకుండా కమ్యూనిటీ స్పిరిట్ తో, సున్నితంగా తమ ప్రక్కవారిని హెచ్చరించి మందలిస్తే కొంత సాయంగా వుంటుంది. అంతే కాదు, ప్రక్కవారు తమలను గుర్తిస్తున్నారన్న భీతిలో చాలమంది జాగరూకతగా మసలుకుంటారు. మున్ముందు కార్యక్రమాలలో ముందంజ వేసి తెలియ చేయండి.

పాడుతా–తీయగా సంగీత కార్యక్రమం సుమారు నవంబరు 20 తేది ప్రాంతంలో జరుపనున్నాము. లలిత సంగీతములో ప్రావీణ్యత వున్నవారు ముందుగానే మీ పేర్లు నమోదు చేయవలసి వున్నది. త్వరలో రిజిస్ట్రేషన్ ఫార్మ్ తయారు చేసి తె.క.స. సభ్యులకు, చుట్టు ప్రక్కలున్న ఆరెనిమిది తెలుగు సంఘములకు పంపగలము. యీ కార్యక్రమమునకు orchestra and audio సమ కూర్చుటకు వెయ్యి డాలర్లు కావలసివున్నది. స్థానిక కళాకారులను ప్రోత్సాహ పరిచే సదుద్దేశంతో మేము చేయమన్న యీ ప్రయత్నమునకు, దాత లెవరన్నా విరాళ మిచ్చిన, లేదా కంపెనీ స్పాన్సర్స్ ను తీసుకు రాగలిగిన మా ధన్యవాదాలు.

..... జనని

**Dr. Murty Bhavaraju** became the Editor-in-Chief of IEEE Trans. on Power Sytems. He is responsible for coordinating reviews of about 500 international papers and publishing 4 issues (1600 pgs)/yr. **Personal**: Bhavaraju Parabrahma Murty is the eldest son of distinguished econimist, Prof. B. Sarveswara Rao of Andhra U. Married to Bharati Turaga he has two daughters, Rajita and Vasudha and the former is married to Dr. Ravi Chennapragada. Came to Canada in 1965 & US in 1969. **Education**: BE (Hons) from Andhra U. ME from IISC, MS & Ph.D. in Engg from U of Sasktchewan, Canada. **Professional:** With PSE&G since 1969 and manages a team responsible for strategic planning, reliability and environmental assessments. Chaired several committees that developed standards, guides and position papers. Published over 40 tech. papers. Fellow of IEEE. Chaired the Power Engr. Soc., Fellow of Evaluation Comm., US Expert Advisor on CIGRE Comm.,"Power Systems Analysis & Techniques. Registered PE in NJ. Listed in Marquis Who's Who in America 1990-91. **Cultural:** VP, Carnatic Music Assoc. of NA (1989-90), President, TFAS (1990-93), Associate Editor, Telugu Jyothi (1996-99), Member TANA conference comm. (1993), Member, Constitution and By Laws Comm. HTCS, Bridgewater, NJ (1995). Writes short sketches in Telugu. **TFAS congratulates Murty garu for his achievements.**

# తెలుగు జ్యోతి


*****************************************

సంపుటి:16 జూన్ - జూలై 1999 సంచిక:4

*****************************************



**The Telugu Fine Arts Society, Inc.**
**(A tax exempt and not for profit corporation)**
**10 Taylor Run, Holmdel, NJ 07733**

తెలుగు కళా సమితి



**Editor, Telugu Jyothi**
Dr.Kidambi Raghunath
1 Woodlake Drive
Piscataway, NJ 08854
P: (732) 463-0876
F: (732) 463-1221
Kidambi1@aol.com



**Board of Trustees**
**1998 & 1999**

*President*
Dr. Mrs. Janani K. Krishna
10 Taylor Run .
Holmdel, NJ 07733
P: (732) 957-0404
F: (732) 264-1102
sjkbkrish@worldnet.att.net

*Vice President*
Dr. Rama K. Narra
P: (732) 828-8268
narrark@aol.com

*Secretary*
Dr. K. Srinivas Rao
76-22, 265th St.
New Hyde Park, NY 11040
P: (718) 347-9070
F: (718) 343-3429
rao@lij.edu

*Treasurer*
Dr. Murali R. Kolli
P: (914) 357-1196
mrkolli@aol.com

**Committees**

*Annual Events*
Dr. Satyaveni Rao
P: (732) 335-7671
satyaveni@aol.com

*Membership Services*
Dr. Ramakrishna Seethala
P: (609) 936-9195
seethalr@bms.com

*IT Services & Special Projects*
Mr. Shanthikumar Chilumula
P: (732) 389-3008
Shanthikumar@yahoo.com

*Community Affairs:*
Mrs. Seetha Avatapalli
P: (609) 275-2802
seetha10@hotmail.com

*Youth Affairs:*
Dr. Prem Nandiwada
(732) 536-6375
neelun@aol.com

***Advisor:***
Mr. Venkaiah Dama
P: (718) 762-7173
F: (718) 886-7007
vdama@aol.com


## మామాట

వేసివి వచ్చిందంటే ఎన్నో రకాల సాంస్కృతిక కార్యక్రమాలు..చాలామంది పెద్దవాళ్ళు పిల్లలు ఇక్కడ ఉద్యోగాలలో ఉండడంవల్ల, మనుమలను, మనుమరాండ్రను చూసిపోదామనే తలంపుతో వచ్చి వారాంతాలలో జరుగుతున్న కార్యక్రమాలకు వస్తున్నారు. అలాగే తెలుగుజ్యోతికి కూడా రచనలు వారి దగ్గరనుండి వస్తున్నాయి. మరీ మంచిదే కానీ, వారు వారి పిల్లలను తెలుగు కళా సమితిలో యావజ్జీవసభ్యులు కమ్మని ప్రోత్సహించమని మనవి. ఎందుకంటే వారు మళ్ళీ ఈ దేశానికి వచ్చినప్పుడు ఈ సమితులు, ఈ పత్రికలు ఉండాలిగా. ప్రజాస్వామ్యంలో ఎవరికివారే సహాయం చేసుకోవాలి. మహారాజపోషకులు ఎవరూ ఉండరు.

మళ్ళీ మన పిల్లలు విద్యారంగాలలో ముందంజ వేస్తున్నారు. మన సంఘయావజ్జీవసభ్యులు శ్రీ తిరుమలరావు, శ్రీమతి డా. పావని తిపిర్నేని కుమార్తె చిరంజీవి రేణుక హైస్కూల్ కో వాలెడిక్టోరియన్‌గాను, అలాగే డా. మూర్తి, శ్రీమతి భారతి భావరాజు కుమార్తె చి. వసుధ మెడికల్ కాలేజ్ కమెన్స్‌మెంట్ స్పీకర్‌గాను (ఈ సంచిక 25వ పేజీలో చూడండి)ఎన్నుకోబడ్డారు. వారికి తె.క.స. తెలుగుజ్యోతులు అభినందనలను తెలుపుతున్నది. తమ తమ భాషణాలను పంపుతే ప్రచురించగలం. ఈ విధంగా యువత అభిప్రాయాలను తెలుసుకోగలుగుతాం..

జూన్ 22వ తేదీన హైదరాబాదులోని కళానిలయం సంస్థ(కార్యదర్శి ఏ. సురేందర్) వారు ఒక సభలో శ్రీ విఠలాచార్య బంగారు పతకాన్ని శ్రీ మాడుగుల నాగఫణిశర్మ ఆధ్వర్యాన కేంద్రమంత్రి శ్రీ బండారు దత్తాత్రేయగారిద్వారా ప్రముఖనటుడు శ్రీ టి.ఎల్. కాంతారావుకు సమర్పిస్తున్న సందర్భంగా తెలుగుజ్యోతి సంపాదకునిగా, సాంస్కృతిక వారధిగా నాకు కూడా శాలువ కప్పి వెండిపతకాన్ని, జ్ఞాపికను బహూకరించారు. ఈ సన్మానం తెలుగు కళా సమితి సభ్యులకు, పాలకవర్గానికి, తెలుగుజ్యోతి సంపాదకవర్గానికి, పాఠకలోకానికి జరిగినట్లు భావిస్తున్నాను.

శ్రీ మూర్తి భావరాజుగారు వ్యక్తిగత కారణాలవల్ల తమను సహాయ సంపాదకుల బాధ్యతనుండి తొలగించమని పరోక్షంగా తగిన సహాయం చేయగలనని కోరారు. ఆయన కోరికను పాటించి త్వరలో మరో సహాయ సంపాదకులను మీముందుంచుతాము. ఆయునకు తెలుగుజ్యోతి కృతజ్ఞతలను తెలుపుతున్నది.

ఈ మధ్య ఎన్నో తెలుగు సాఫ్ట్‌వేర్‌లు ఇంటర్నెట్‌నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చును. ఇక మీరందరూ తెలగులో టైప్‌సెట్ చేసి పంపించగలరని ఆశిస్తున్నాను. అలాగే తెలగుజ్యోతికి కూడా సహాయపడగలరని ఆశిస్తూ...

ఇట్లు తమ నేస్తం........ కిడాంబి రఘునాథ్.


***Telugu Jyothi Committee:***
Dr. Kidambi Raghunath, Dr. Murty Bhavaraju, Mr. Bose Bethanapalli, Mrs. Bharati Bhavaraju, Mr. Ramakrishna Chalikonda, Dr. Janani Krishna, Mrs. Suprabha Pavuluri, Mr. Diwakar Peri, Mr. Raghava Ponnaluri, Mr.Rao Potharlanka, Mrs.Prabha Raghunath, Dr. D. Srinivasa Rao, Dr.K.Srinivasa Rao, Dr. K.V. Rao, Dr. P. Venugopala Rao, Mr. U. Anantha Sudhakar, Dr. Sathyam Upadrashta.


## విషయసూచిక


1. From the President........ 3
2. మామాట..... 4
3. తె.క.స. వార్తలు... విశేషాలు 5
4. మనసార.... పాట.... మంత్రవాది శ్రీరామమూర్తి .... 9
5. మ్రోగింపనా.... గేయం.... సుప్రభ .... 9
6. TFAS Accounts...... 9
7. ఊహ... కథ.... ఇందిరా రంగారావు.... 10-11
8. ఆనతి - అనుమతి... గేయం..దూసి ధర్మారావు.. 11
9. A Man... Poem... Nitart Vartakavi ..... 11
10. హైదరాబాదు లేఖ.. ముదిగొండ శివప్రసాద్... 13
11. స్వప్నభంగం... పెద్దకథ... ముదిగొండ శివప్రసాద్..... 15-17,19
12. ధర్మం.. అధర్మం...7.. సీరియల్... బోస్ బేతనపల్లి....... 18,19
13. కైకాల సత్యనారాయణ తో ముఖాముఖి.... 20,21
14. బొట్టు... గేయం.... సాయిలక్ష్మి....... 23
15. Commencement Speech.. Vasudah Bhavaraju.. 25
16. Empowerment of Women in AP. M. Subbamma.. 26,27
17. ఎడబాటు... గేయం.... రాచకొండ నరసింహశర్మ.... 27
18. మెఱుపులు-పెదన ఎత్తుగడ.....వేమూరివేంకటరామనాధం. 28,29
19. ప్రకృతికన్య... గేయం... కె. సరోజ.... 29
20. త్యాగరాజు హృదయంలో సీతమ్మ... ద్వారం వి.జె.లక్ష్మి.... 30,31
21. తూరుపు దివ్వె... గేయం... ఎ. శైలజ.... 31
22. ఇతరభాషల్లో కందపద్యాలు... జి.వి.ఆర్.కె. శర్మ..... 33-35
23. Matrimonials.... 36
24. న్యూయార్క్.... గేయం.. డి.ఏ.ఎల్.ఎన్. మూర్తి...... 36
25. సన్యాసికి..... గేయం... జి.వి.ఆర్.కె. శర్మ..... 37
26. Application Form.... 38



The views expressed in the articles published in this magazine are those of the authors only and not necessarily those of the management or editorial board.



*****************************************

We acknowledge with thanks Mr. Kanuri Jagadish Prasad, the Editor and the management of Andhra Jyothi weekly and Mr. K.V. Govinda Rao, the Editor of Wisdom magazine for permitting us to publish articles from their magazines.

*****************************************

# తె.క.స. వార్తలు...విశేషాలు

**ఏప్రిల్ 25, 1999:**

గత పది సంవత్సరాలుగా తొలుత న్యూయార్క్, తదుపరి న్యూజెర్సీ దేవాలయములలో అగ్రపూజారిగా వుంటూ అందరి గౌరవాభిమానములకు పాత్రులైన శ్రీ భమిడిపాటి మురళి కృష్ణ, శ్రీమతి రామలక్ష్మి దంపతులు వారి ద్వితీయ పుత్రుడు చి॥ మారుతికి 10వ ఏట శ్రీవేంకటేశ్వరాలయ ప్రాంగణంలో బ్రహ్మోపదేశము ఘనంగా చేశారు. దాదాపు 150మంది బంధు మిత్రులు విచ్చేశారు. చి॥ మారుతికి తె.క.స. ఆశీస్సులనంద చేస్తున్నది.

ఏప్రిల్ 25వ తేదీననే మన సభ్యులు శ్రేయోభిలాషులు శ్రీ చిట్టి శర్మ, గీత దంపతులు నూతన గృహప్రవేశము చేసి, సత్యనారాయణ వ్రతముతోబాటు బంధుమిత్రుల సమక్షమున వారి ద్వితీయ పుత్రికకు నామకరణము జరిపిరి. యీ శుభ సందర్భముగా చిట్టి శర్మ, గీత దంపతులకు తె.క.స. అభినందలందిస్తున్నది.

**ఏప్రిల్ 30, 1999:**

తె.క.స. సభ్యులు శ్రీ పొన్నలూరి రాఘువ, పార్వతి దంపతులు నూతన గృహప్రవేశం చేశారు. తె.క.స. కార్యదర్శిగా రాఘువ, కార్యక్రమములకు సంధాతగా పార్వతి మనకందరికీ చిర పరిచితులు. స్వగృహంలో యీ యువదంపతుల జీవితం స్వర్గధామంలా వుండాలని కోరుకుంటున్నాము.

**మే 8, 1999:**

Telugu Association of Greater Delaware Valley ఉగాది సంరంభం భారీ ఎత్తుగ యధావిధిగా జరిగింది. ప్రముఖ అతిధిగా శ్రీ కైకాల సత్యనారాయణగారు విచ్చేసారు. దాదాపు 1200 మంది హాజరైనారు. కార్యక్రమం టంచనుగా ప్రారంభించినా ప్రతి item నకు మధ్య విరామకాలం ఎక్కువైనందున, ముగింపు ఆలస్యమవడంతో కొందరికి ఆశాభంగం కలిగించింది. యీ సంవత్సరం ప్రత్యేకించిMothers Day గుర్తిస్తూ TAGDV వారు న్యూయార్క్, న్యూజెర్సీ, వాషింగ్‌టన్ (డి.సి.) తెలుగు సంఘముల అధ్యక్షురాండ్రను వేదిక మీదకు పిలిచి శాలువలు కప్పి సత్కరించడం, వారి స్నేహ శీలతకు నిదర్శనం. ఆ సందర్భంలో 'వందేమాతరం' పేరుతో శ్రీమతి జనని కృష్ణగారు చేసిన ప్రసంగం అందరి మనసులనూ ఆకొట్టుకున్నది.

**మే 15, 1999:**

ప్రముఖ సినిమా నటుడు, రాజకీయ వేత్త " నవరస నటనా సార్వభౌమ" శ్రీ కైకాల సత్యనారాయణ గారితో కొందరు తె.క.స. సభ్యులు విందు భోజనం పంచుకుని, ముచ్చటించుకున్నారు (వివరాలు లోపలి పేజీలు చదవండి.)

**మే 22, 1999:**

TAGDV అధ్యక్షులుగా త్రైరాష్ట్రములలో చిర పరిచితులు, తె.క.స. సభ్యులు శ్రీ పత్రి ప్రసాద్, సుజాతగార్ల వివాహ రజతోత్సవం, శ్రీమతి కొచ్చెర్లకోట నిర్మల, పరంజ్యోతి గారింట దాదాపు 50-60 మంది బంధు మిత్రుల ఆధ్వర్యంలో కన్నుల విందుగా జరిగినది. పాతికేళ్ళ వైవాహిక జీవితం పంచుకున్న యీ దంపతులకు తె.క.స. హార్ధికాభినందనలు అంద జేస్తున్నది.

**మే 30, 1999:**

దాదాపు పాతికేళ్ళుగా న్యూజెర్సీలో నివసించి యిటీవలనే కాలిఫోర్నియాకు తరలి వెళ్తున్న పోతర్లంక పూర్ణచంద్ర రావు, శోభ దంపతులు (తె.క.స. కోశాధికారిగా మనకందరకీ సన్నిహితులు) వారి జేష్ఠ పుత్రిక వైద్య విద్యాభ్యాసం పూర్తి చేసిన సందర్భంగా 'మొఘల్' రెస్టారెంట్‌లో ఆటపాటలతో బాటు ఘనంగా విందు భోజనం ఏర్పాటు చేశారు. దాదాపు 100 మంది పైగా బంధు మిత్రులు విచ్చేసారు. శ్రీ పూర్ణచంద్ర రావు దంపతులకు వీడ్కోలు, డా. ప్రతిభకు తె.క.స. అభినందనలు.

**జూన్ 5, 1999:**

TANA Secretary గా ఎన్నికైన శ్రీ చెరుకుపల్లి నెహ్రూ, శ్రీదేవిగార్ల కుమారుడు అశీష్ 17వ ఏట భరతనాట్యంలో ప్రవీణత సంపాదించి, "రంగప్రవేశం" జరిపాటు. హైస్కూలు ముగించి, కాలజిలో అడుగిడుతున్న యీ చిరంజీవికి శుభాశీస్సులు. క్వీన్స్ లో జరిగిన యీ రంగప్రవేశం 650 మంది బంధుమిత్రుల సమక్షంలో దివ్యంగా వుండినది. యీ దేశంలో పెరిగిన మన మగపిల్లలు కూడ నాట్యశాస్త్రాభ్యాసం చేయడం ప్రావీణ్యత సంపాదించడం గర్వించ దగ్గ విషయం.

**జూన్ 6, 1999:**

మధుర గాయని శ్రీమతి పి. సుశీల, శ్రీ వి. రామకృష్ణ గార్ల లలిత సంగీత కార్యక్రమం తె.క.స. నిర్వహించింది. శ్రీమతి సుశీల గారి స్వర మాధురికీ, శ్రీ రామకృష్ణగారి రాగాలాపనకూ వెల కట్టలేం. హాలు పూర్తిగా 600 సీట్లు నిండిపోగా ఎక్కువగా వచ్చినవారు దాదాపు 200 మంది పైగా తిరిగి వెళ్ళడమైనది. ప్రోగ్రాం ముందు 48 గంటలకాలం విరామం లేకుండా టిక్కట్లకని ఫోన్ కాల్స్ వచ్చి, కార్య వర్గమును తిక మక పెట్టేశాయి. యింతటి జనాదరణ లభిస్తుందని మేం వూహించ లేదు. వచ్చినవారందరూ గాన లహరిలో తన్మయత్వం చెంది ఎంతగానో మెచ్చుకున్నారు.

**జూన్ 13, 1999:**

హైదరాబాదులో శ్రీమతి మల్లాది సుబ్బమ్మగారిని తెలియనివారుండరు. దాదాపు 40 సంవత్సరాలుగా స్త్రీ జనోద్ధారణకై శ్రమించి, స్త్రీ సేవా సంస్థలను నిర్మించి, స్త్రీ సంక్షేమ కార్యక్రమములనుద్ధరించి, స్త్రీ జనాభ్యుదయం ధ్యేయంగా 60 పుస్తకములను రచించిన ప్రతిభాశాలి. ప్రముఖురాలు శ్రీమతి మల్లాది సుబ్బమ్మగారు వేంకటేశ్వర దేవాలయ ప్రాంగణంలో నేటి ఆంధ్ర వనితల పరిస్థితిని వివరిస్తూ గొప్పగా ఉపన్యసించారు. వచ్చినవారందరూ సుబ్బమ్మగారి వాగ్ధాటికి ముగ్ధులయారు.

**జూన్ 19-20, 1999:**

8 సంవత్సరాలుగా న్యుజెర్సీ వాస్తవ్యులు, తె.క.స. సభ్యులు (మాజీ ATA అధ్యక్షులు) శ్రీ కాశీనాథుని మహేశ్వర ప్రసాద్, రత్న కుమారి దంపతులు వారి ద్వితీయ పుత్రుడు చి॥శ్రీనివాస్ వైద్య విద్యాభ్యాసం పూర్తి చేసిన సందర్భంగా (Boston University - Medical College) - Pavillion ఆవరణలో ఆటపాటలతోబాటు సుమారు 200 మందికి ఘనంగా విందు భోజనం జరిపారు. యీ చిరంజీవికి మరుసటి రోజున స్వగృహంలో బంధు మిత్రుల సమక్షంలో శాస్త్రోక్తంగా బ్రహ్మోపదేశము జరిగినది. డా. శ్రీనివాస ప్రసాద్‌ను తె.క.స. ప్రత్యేకించి అభినందిస్తున్నది.

**జూన్ 26, 1999:**

తె.క.స. సమితికి మూల పురుషులు డా. కె.వి.రావు, జ్యోతి రావు గార్ల జేష్ఠ పుత్రుడు చి॥ మాధవ్, న్యూ జెర్సీ వాస్తవ్యులు తె.క.స. సభ్యులు డా. మండూరి లక్ష్మయ్యగారి కనిష్ఠ పుత్రిక చి॥సౌ॥మాధవిని వేంకటేశ్వరాలయంలో శాస్త్రోక్తంగా వివాహమాడిన సందర్భంగా తె.క.స. నూతన వధూవరులకు ప్రత్యేక శుభాకాంక్షలందిస్తున్నది. ఆ సాయంత్రం Ramada Inn లో వినోదం, విందు భోజనం. 300 పైగా ఆత్మీయులు, బంధు మిత్రులు విచ్చేసారు. విశేషమేమంటే పెండ్లి కూతురు పల్లకి ఎక్కితే, పెండ్లి కుమారుడు అశ్వాన్నధిష్టించినాడు.

తె.క.స. సభ్యులు త్రై రాష్ట్రములలో చిర పరిచితులు, శ్రీ వెంపరాల శేఖర్, శ్రీమతి సుజాత గార్ల ప్రధమ పుత్రుడు చి॥సంజయ్‌కి ఆరవ ఏట శ్రీ వేంకటేశ్వరాలయ ప్రాంగణంలో శాస్త్రోక్తంగా బంధు మిత్రుల సమక్షంలో బ్రహ్మోపదేశం జరిగినది. పంచ శిఖలతో ముద్దులొలికే యీ బాలుని ఉపనయనం చూడ ముచ్చటగా యుండినది. యీ చిరంజీవికి ఆయురారోగ్య లతో బాటు ఉజ్వల భవిష్యత్తునిమ్మని ఆ దేవుని ప్రార్థిస్తున్నాము.

**జూలై 11, 1999**

ప్రాచీన సాహిత్య దర్శిని అన్న శీర్షిక క్రింద " పోతన భాగవత గానసుధ" అన్న పద్యకావ్య పఠనాన్ని బృహత్ ద్విసహస్రావధాని బ్రహ్మశ్రీ డా. మాడుగుల నాగఫణిశర్మ గారు గానం చేసి వ్యాఖ్యానించగా, డా. చిట్టి రామకృష్ణమూర్తి, శ్రీ కాశీనాథుని మహేశ్వరప్రసాద్, డా. వాడపర్తి కుమార్ ప్రభృతులు రెండు సి.డిలుగా రూపొందించి, శ్రీ ప్రసాద్‌గారి యింట బ్రహ్మశ్రీ పేరాల భరతశర్మ, బ్రహ్మశ్రీ నాగఫణిశర్మ గారలతో కలిసిన పలువురు ఆహూతుల సమక్షంలో విడుదల చేశారు. ముందుతరాలవారికి తెలుగుభాష అందాల్ని, ఛందస్సును అందజేయాలనే తలంపుతో యింకా పెక్కు సీడిలను రూపొందించాలని వీరి సత్సంకల్పం. --తె.క.స

# TELUGU FINE ARTS SOCIETY

# తెలుగు కళా సమితి

PRESENTS

## SRUTI LAYALU

INSTRUMENTAL MUSIC CONCERT

(A unique combination of popular string instruments – Veena, Sitar and Violin)

On Sunday July 25th, 1999

At Bridgewater Temple Auditorium, Bridgewater, NJ

Registration: 2:00 p.m. Program Starts: 2:30 p.m.

### SITAR CONCERT

By

**PANDIT ATMARAM SARMA** (Govt. Music College, Hyderabad, India)

Accompanied on Tabla by **USTAD SHABBIR NISAR** (Son of Ustad Shaik Dawood)

### VEENA CONCERT

By

**Smt. T.PADMINI** (Deciple of Tirupati Ramanuja Suri and Nedunuri Krishnamurthy)

A grade AIR artiste from India, visiting TANA

Accompanied on Mridangam by **Mr. PRAKASH RAO**

### VIOLIN CONCERT

By

**Mr. ARUN RAMA MURTHY**

Accompanied on Mridangam by **Mr. GANESH RAMA NARAYANAN**

(Be proud of our next generation musicians)

**This program is highly recommended by music lovers. Don't miss this opportunity.**

**Donation: Adults - $10, Children (4 to 14) - $5**

For Information Call:

| | | | |
|---|---|---|---|
| Dr. Janani Krishna | (732) 957-0404 | Dr. R.K.Narra | (732) 828-8268 |
| Dr. Murali Kolli | (914) 357-1196 | Dr. Prem Nandivada | (732) 536-6375 |
| Dr. Satyaveni Rao | (973) 335-7672 | Mr. Ramakrishna Seethala | (609) 936-9195 |
| Mrs. Seetha Avatapalli | (609) 275-2802 | Mr. Shanthikumar Chilumula | (732) 389-3008 |
| Mrs. Madhavi Polepalle | (732) 264-7422 | Mrs. Prabha Raghunath | (732) 463-0876 |

Visit TFAS on web @ www.tfas.net

# SUBRAHMANYAM GANTI

## M.D.,F.A.A.P

*Kind and Gentle Care for Your Child*

**Board Certified in Pediatrics**
**Limited to infants, children and adolescents**

Williamsburg Commons
2C Auer Court
East Brunswick, NJ 08816

**(732) 390-0211**

2nd location opening in May 1999

4.7 MILES OR 10 MINUTES DRIVE FROM
MIDDLESEX MALL, STELTON ROAD, PISCATAWAY
JUST MINUTES FROM JFK & MUHLENBERG HOSPITALS


906 Oak Tree Road
Suite E
South Plainfield, NJ 07080

**(908) 822-1181**

*By Appointment Only*
*Weekends & Evenings Available*

*Most Insurances Accepted*

*Affiliated to JFK, Muhlenberg, St. Peters & Robert Wood Johnson Hospitals*



# TELUGU FINE ARTS SOCIETY

Announces

# THE FAMILY PICNIC

**on Saturday, August 14, 1999 from 11 AM to 7 PM**
**at Pavillion Grove, Duke Island Park, Bridgewater, NJ**

This picnic area is located 5 miles away from Bridgewater Temple.
Attractions - Boating, Hiking, Games, Entertainment and Good Food !

Come with Family & Friends, have fun & enjoy the beautiful outdoors !!!
Donation - Adult : $6; Children : $4 (4 to 10 Yrs age); Toddlers : free
Please register early to allow for sufficient food accomodation to be made
(Note: Drinking water is 200 yards away from Picnic site. We suggest that each family brings water for drinking and handwash)



## DIRECTIONS TO DUKE ISLAND PARK:

FROM ROUTE 287

Southbound: take exit 17 (Somerville/Rt 202/206 South)
follow the Rt 22 West bound directions below

North Bound: follow Rt 287North to Rt 22 West,
follow the Rt 22 West directions below

FROM ROUTE 22

East Bound: after Milltown Rd in Bridgewater,
take the next exit of Rt 22 east bound onto Rt 28
after 2 miles Rt 28 will intersect Rt 206 South
now follow the Rt 22 west bound directions as below

West Bound: follow Rt 202/206 South
when highway splits take Rt 206 South
at 2nd traffic light make a right turn onto Somerset Street
travel approx. 5 to 6 miles (road name will change to Old York rd)
Duke island Park is on the left - look for Pavillion Grove in the Park

## For further information contact :

| | | | |
|---|---|---|---|
| Seetha Avatapalli | (609) 275-2802 | Janani Krishna | (732) 957-0404 |
| Prem Nandivada | (732) 536-6375 | R.K.Narra | (732) 828-8268 |
| Shanthi Kumar Ch | (732) 389-3008 | Murthy R Mallela | (732)274-9356 |
| Seethala Ramakrishna | (609)936-9195 | Satyaveni Rao | (973)335-7671 |

HAVE CREATIVE IDEAS? WANT TO VOLUNTEER? LIKE TO ORGANISE & CONDUCT GAMES?
PLEASE CALL ANY OF THE ABOVE PEOPLE

## Some Unaudited TFAS Accounts for 1999

### TRIMURTHY DAY:

Co-sponsor, HTCS at
Hindu Temple, Bridgewater, NJ
March 20, 1999 - 8.00 AM - 5.00 PM
Attendance: Approx. 300
Lunch: By Volunteers
Admission Donations: Free

| | |
|---|---|
| Donations Collected: | $1,669.00 |
| Expenses: | $ 663.38 |
| **Balance** | **$1005.00** |
| Temple share 50% | $ 501.00 |
| ***Net Profit to TFAS*** | ***$ 504.62*** |

### UGADI 1999:

Raritan High School, Hazlet
April 17, 1999, 5.00 PM - 10 PM
Attendance: About 450
Dinner: Udipi Catered.

| | |
|---|---|
| Admission Collection: | $4,008.00 |
| Vendors & Sales | $ 623.00 |
| Advertisers: | $ 150.00 |
| Donation: | $ 200.00 |
| Inventory Credit: | $ 79.55 |
| **Total Income:** | **$5,060.55** |
| Food: | $2,400.00 |
| School: | $1,400.00 |
| Audio: | $ 350.00 |
| Perini: | $ 200.00 |
| Misc. | $ 980.55 |
| **Total Expenses** | **$5,330.55** |
| ***Net Loss to TFAS*** | ***$ 270.00*** |
| ***($0.60/person)*** | |

### MEERA KE GIRIDHAR:

Raritan High School, Hazlet
December 12, 1998, 4 PM
Attendance: About 350
Conducted by Sudha Devulapalli
of Kalaanjani School of Dance

| | |
|---|---|
| Admission Collection: | $3,305.00 |
| Food Sales: | $ 250.00 |
| Sponsors: | $ 850.00 |
| Brochure Advertisers: | $3,200.00 |
| (Kalanjanli Collection) | |
| **Total Income:** | **$7,605.00** |
| Brochure Printing: | $ 600.00 |
| Hazlet School | $1,406.00 |
| Kalanjali Expenses | $2,799.00 |
| TFAS Expenses: | $1,074.00 |
| **Total Expenses:** | **$5,879.00** |
| **Net Profit to TFAS:** | **$1,726.00** |

Note: Sponsor Logistic Solutions, Inc.
$750.00 not included in accounts.

...... **TFAS**

## మనసార

మనసార నినుజూడ మనసాయెరా
కరుణించి ఒకసారి కనుపించరా
॥ మనసార ॥

వెన్నెల్లు విరజిమ్ము నీ మోము జూచి
వెన్నెల రేడు వెలతెల బోవుగా
॥ మనసార ॥

కమలాలు నీ నయనకమలాల జూచి
కమలాలు నీ కరకమలాల జూచి
కమలాలు నీ పాదకమలాల జూచి
సిగ్గిల్లి మొగ్గలే ముకుళించుగా
॥ మనసార ॥

ముదమార కనులార నిను చూడనీరా....
మరిమరి నిను చూచి మైమరువనీరా....
కడకెటులో నీ ఒడిలో కడతేర నీరా.
॥ మనసార ॥

- మంత్రవాది శ్రీరామమూర్తి
Edison, N.J.

## మ్రోగింపనా..........

మ్రోగింపనా.......... హృదయవీణా.......
వినిపించనా ..... నాఎదలోన
పొంగారు ఓ ,,,,,,,,,,,,,, తెనుగుపాటా.........

మధురాతి మధురమౌ మనభాషలోని
మధురిమల నన్నిటిని నేచేర్చి కూర్చి
కలబోసి, కరిగించి, రాగాలు చేసి
మ్రోగింపనా....... హృదయవీణా........

మలయపవనపు హాయినీ
తెనుగు కవనపు తీపినీ
నీలి గగనపు గరిమనూ
కలబోసి కరిగించి రాగాలుచేసి
మ్రోగింపనా........ హృదయవీణా......

బొండు మల్లెల తావినీ
తెన్గు గుండెల గీతినీ
పొంగు సంద్రపు ఘోషనూ
పండు వెన్నెల కాంతినీ
కలబోసి కరిగించి రాగాలు చేసి
మ్రోగింపనా....... హృదయవీణా........

గోదారి కెరటాల గానాలనూ (గీతాలనూ)
కృష్ణమ్మ తరగలలో భావాలనూ (కావ్యాలనూ)
వెన్నమ్మ పరుగులలో నాట్యాలనూ
(పదకవితలూ)
కలబోసి, కరిగించి రాగాలుజేసి
మ్రోగింపనా........ హృదయవీణా........

త్యాగయ్య గళములో రాగాలనూ
మంజీర శింజినుల రావాలనూ
వేదాలు వల్లించు నాదాలనూ
కలబోసి కరిగించి రాగాలు జేసి
మ్రోగించనా........ హృదయవీణా.......

పోతన్న పద్యాల మాధుర్యమూ (మకరంద)
తిమ్మన్న కుసుమాల సౌరభ్యమూ (విరజిమ్ము)
కవిత్రయము కవనాల చాతుర్యమూ (భాషలో)
శ్రీనాథు సీసాల విన్యాసమూ (అందియల)
కలబోసి కరిగించి రాగాలుజేసి
మ్రోగించనా...... హృదయ వీణా..........


విశ్వనాథుని మేటి వాగ్ధారనూ
కృష్ణ శాస్త్రివి ప్రేమ భావాలనూ
కోన సీమల అంద చందాలనూ
నారికేళపు మధుర సలిలాలనూ
కలబోసి కరిగించి రాగాలుజేసి
(మ్రోగించనా........ హృదయవీణా...........)

నీ ఎదను కరిగించి రాగమును పొంగించి
భావములు వెల్లువై తేనియల జల్లులై
కవనాలు కురిపించ మనతల్లి మదిపొంగ
మ్రోగింపనా............. హృదయవీణ
వినిపింపనా....... యీ ఎదలోన
పొంగారు ఓ ........ తెనుగుపాట........

- సుప్రభ

# ఊహ

మనుషుల్లో ఎదుటి వారి గురించి ఊహించే ఊహలు ఎక్కువ. ఆ ఊహలు, యదార్థం కాదనే నిజం ప్రత్యక్షంగా తెలిస్తే...



ఇందిరా రంగారావు

అపర్ణకి చాలా చికాకుగా ఉంది. రోజులో ఎన్ని గంటలు ఈ కరెంటు కట్ చేస్తూ వుంటారో అని. భర్త శేఖర్‌కి ఉద్యోగరీత్యా పూనేకి ట్రాన్స్‌ఫర్ అయ్యింది. సహజీవన అపార్టుమెంట్సులో ఒక ఫ్లాటు అద్దెకు తీసుకొని ఉంటున్నారు. కూతురు అలేఖ్య, కొడుకు సన్ని, శేఖర్, అపర్ణ పూణేకి మెల్లిగా అలవాటు పడ్డారు. బిల్డింగ్ మొత్తానికి వీళ్ళు ఒక్కరే తెలుగువాళ్ళు. ఒక విధంగా చెప్పుకోవాలంటే కాస్మోపాలిటన్ కుటుంబాలు ఇలా అన్ని రకాల కుటుంబాలు ఉండటం బాగానే ఉందనుకొంది అపర్ణ. ఒక్కో ఫ్లోరులో నాలుగు కుటుంబాలు ఉన్నాయి. తలుపులు తెరిస్తే ఎదురుగా మిగతా మూడు ఫ్లాట్ల తలుపులు తెరిచిఉంటాయి. కరెంటుపోయినపుడు, వెలుతురు, గాలికోసం వాళ్ళతోబాటు తమ తలుపులు తెరిచేది. వచ్చిన కొత్తలో అపర్ణకి తీరిక సమయం దొరకటమే గగనమయ్యేది. అలాంటిది మిగత మూడు ఇళ్ళవాళ్ళ పని ఎవుడు పూర్తిచేసుకుంటారో ఏమో తెలవదు వెంటనే "భాభీజీ" అంటు ఇంటిలోనికి వచ్చేయటం పరిపాటి అయ్యేది. ఇలా ఇంటికి వచ్చిన స్నేహితురాళ్ళకి టీ, బిస్కెట్లు ఏది వీలుంటే అది ఇచ్చేది "అతిథిదేవోభవ" అని చూసుకొనేది. వాళ్ళ కబుర్లు అయ్యేదాక ఓపికతో వింటూ భరించేది. దానివల్ల తమ తెలుసుకున్నది ఏమంటే ఉత్తుత్తి కబుర్లు, ఒకర్ని గురించి మరొకరిమీద చాడీలు చెప్పటంతో రానురాను ఈ స్నేహితురాళ్ళ రాకపోకలు విసుగును కల్గించేవి. కరెంటు పోతే, గాలి, వెలుతురు లేకపోయినా భరించగలనుకాని, వీళ్లనింక భరించటం చాలా కష్టమనుకొని తలుపులు వేసుకొని తన పని చేసుకోవటంలో నిమగ్నురాలయ్యేది. ఇలా చేయటంతో అపర్ణ పనులన్నీ సవ్యంగా చేయగల్గేది. పక్క కుటుంబాల వారికిది కంటకంగ ఉండేది. "బాభీజీ ఆజ్‌కల్ ఆప్ మిలైనహీహై! క్యాబాత్‌హై" అంటు తలుపులు తట్టి మరీ అడిగేవారు. అపర్ణకి ఏం చెప్పి వీళ్ళనుంచి తప్పించుకోవాలా అని కోపం వచ్చినా అణుచుకొని తలుపులు తెర్చి అన్యధా భావించకండి. నాకు పనిమనిషి లేదు. భర్తకి పిల్లలకి అన్ని వేళకి అమర్చుకోవాలి. మన మాటల వల్ల నా పనులు టైంకి సవ్యంగా చేయలేకపోవటమే ముఖ్య కారణం. నా పనులు పూర్తికాగానే నేనే స్వయంగా మీ ఇళ్ళకు వస్తానని చెప్పి తలుపులు మూసికొని కుర్చీలో కూర్చుండి పోయేది కళ్ళు మూసుకొని.

అపర్ణకి రొటీనుతో జీవితం చాలా విరక్తిగా అనిపించేది. తెల్లవారి లేచింది మొదలు, విసుగు, విరామం లేకుండా శేఖరుకి, పిల్లలకి అన్నీ అమర్చాలి, భజారు పనులు, బ్యాంకు పనులు, పిల్లల చదువు విషయాలు ఒకటేమిటి అన్ని పనులు తనే చూసుకోవాల్సి వచ్చేది. ఈ సంసారం అనేది కూడా ఉద్యోగం చేయని స్త్రీలకి ఇరవై నాలుగు గంటల డ్యూటీ అనుకొనేది. భర్త శేఖర్ ప్రొద్దున్న ఇల్లు విడిచి వెళ్ళిన వాడు ఇంటికి తిరిగి రావటం ఇక చీకటి పడిన తర్వాతే. వీటన్నిటితో ఒక రెండు రోజులు మార్పుకోసం ఎక్కడికైన వెళ్ళివస్తే బావుండును అని కోరుకొనేది.

పూణేలో తెలుగు పుస్తకాలు స్టేషను దగ్గర ఉండే బుక్‌స్టాల్‌లో దొరుగుతాయని తెల్సుకొంది. బజారుపని పూర్తి చేసుకొని స్టేషన్ దగ్గర ఉండే బుక్‌స్టాల్‌కు వెళ్ళి ముందుగా ఏమేమి మెగజైన్స్ ఉన్నాయో అని చూసుకొంది. వాటిల్లోంచి తనకిష్టమైన పత్రికను తీసుకొంది. బాల్కనీలో కూర్చుని పత్రిక తీసి మెల్లగా చదవటంలో నిమగ్నురాలైంది. ఆడుకొంటామంటూ పిల్లలు బయటకు వెళ్లిపోయారు. కాలింగ్‌బెల్ మోగటం విని, లేచివెళ్ళి తలుపులు తెర్చి చూసింది అపర్ణ. శేఖరు అల్సిపోయిన ముఖంతో చిరునవ్వు చెరనీయక అలానే నించుని ఉన్నాడు. అతని చేతిలోని ఫైల్స్, టిఫిన్ బాక్స్, వాటర్ బాటిల్ ఉన్న బ్యాగ్ చేతిలో తీసుకొంది. శేఖరు లోపలికి వస్తూ "మనుషులు ఎక్కువ బస్సులు తక్కువ అబ్బా! క్యూల్లో నించుని నించుని నీర్సం వచ్చేస్తోంది. ఈసారి బోనస్ డబ్బుతో స్కూటర్ కొనుక్కొంటే గానీ పని జరిగేలా లేదు అపర్ణ" అంటూ కుర్చీలో వడుంవాల్చాడు. కిచెనుకి వెళ్ళి ముందుగానే చేసి పెట్టుకున్న ఉప్మా, కాఫి ట్రేలో పెట్టి అతని ముందు ఉంచింది తను ఒక కుర్చీ ఈడ్చుకొని ఎదురుగా కూర్చుంది. "ఉప్మా భేషుగ్గా ఉందోయ్. తెల్ల దొరలవల్ల మనకు అలవాటైన వ్యసనం ఈ కాఫీ ఉంది చూశావూ, అల్సటపోయి, జీవం పుంజుకొనే గొప్ప ఔషధమిది" అన్నాడు. శేఖరు మాటలకి చిన్నగా నవ్వుకుంది అపర్ణ. జేబులోంచి పొడుగాటి కవరు తీసి అపర్ణ చేతికిచ్చాడు శేఖరు. "మీ అన్నగారు వీరభద్రంగార్నించి స్పీడు పోస్టులో వచ్చింది." అన్నాడు. అన్నగారి కొడుకు శ్యాం అమెరికాలోని ఒక పెద్ద హాస్పటలులో డాక్టరుగా పనిచేస్తున్నాడు. వాడి పెళ్ళి విశేషాలతో ఉన్న ఉత్తరం అది. శ్యాం ఇండియాకు వచ్చాడని, వెంటనే ఒక సంబంధం ఖాయం చేశామని తక్కువ వ్యవధి ఉండటం వలన శుభలేఖలు ప్రింటు చేయించలేకపోయామని, ఒక వారంలోపే పెళ్ళి ముహుర్తం పెట్టుకొన్నామని మీరంతా సకుటుంబ సమేతంగా వచ్చి శ్యాం పెళ్ళి దగ్గర ఉండి జరిపించాల్సిందిగా, కోరుతున్నానని, పెళ్ళి కార్యక్రమాలు. ఎలా నిర్ణయించింది తెలియ జేశాడు. పెళ్ళి ముందురోజు ఒడుగు, భోజనాలు పెట్టుకొన్నామని, సాయంత్రం పెళ్ళికొడుకుని చేయటం దగ్గర వారికి మాత్రం డిన్నరు ఉంటుందనీను, ఇకపోతే పెళ్ళిరోజు ప్రొద్దున్న స్నాతకం, కాశీయాత్ర ఇంట్లోనే చేస్తున్నామని, ఆటుపిమ్మట మగపెళ్ళి వాళ్ళంతా బ్యాండు మేళంతో పెళ్ళి హాలుకి తరలి వెళ్తామని, టిఫిను కార్యక్రమం అంతా పెళ్ళి హాలులోనే అని తర్వాత పెళ్ళి తంతు పూర్తి కాగానే మధ్యాహ్నం భోజనాలు, సాయంత్రం రిసెప్షను, పాటకచేరి కార్యక్రమాలు ఉంటాయని విశదీకరించి తెలియబర్చారు వీరభద్రం.

మార్పు కావాలని ఎంతగానో కోరుకుంది. తన మనసులోని మాట తన్నగారి కొడుకు పెళ్లిరూపంలో తీరబోతోందని ఎంతగానో సంతోషించింది అపర్ణ. "పెళ్లికి వెళ్లటం గురించి మీ ఉద్దేశ్యం తెలియజేయండి, వ్యవధి చాలా తక్కువ, వెళ్ళే మాటుంటే అన్నీ అమర్చుకోవాలి, ఏర్పాటులు చూసుకోవాలి మరి" అని శేఖర్ వంక సంతోషంగా చూసింది.

"అపర్ణ నీకు తెలియని విషయమంటూ ఏమీ లేదు మన మధ్య, అయినా నీవు అడిగావు కాబట్టి నా అభిప్రాయం తెలియజేస్తున్నాను. వినుమరి, ఇప్పుడిమధ్యనే ఈ ఊరికి ట్రాన్స్‌ఫర్ మీద వచ్చాము. కాబట్టి శెలవు ఇంత త్వరలో ఇస్తారా అనేది చూడాలి. పిల్లల చదువులకి ఆటంకం. వాళ్ల పరీక్షలు దగ్గరకు వస్తున్నాయి. వాళ్ళ స్కూలు నుంచి పర్మిషన్ విషయం చూడాలి. రైలు టిక్కెట్లు, పెళ్లికొడుకు చదివింపులు, మన ఖర్చులు అన్నీ కలుపుకొని ఐదారువేలైనా సమకూర్చుకోవాలి. ఇంతకన్నా గిన్ను చెక్కు పంపి, ఫోనులో అందరితో మాట్లాడటం సబబనిపిస్తోంది".. అన్నాడు శేఖరు.

అపర్ణ కాఫీ, టిఫిను ప్లేటు వున్న ట్రేను చేతికి తీసుకొని కళ్ళలో నీరు ఉబుకుతుండగా మౌనంగా కిచెనువేపు అడుగులు వేసింది. సరిగ్గా ఆలోచిస్తే శేఖరు చెప్పిన మాటలు వాస్తవంగానే అనిపించాయి. పుట్టింటివార్ని తల్చుకుంటే కొత్త భయమనిపించింది. ఒక్కగానొక్క మేనల్లుడి పెళ్లికి రాలేకపోయారని ఎంతగా ఆడిపోసుకుంటారో అని, ఏం చేయాలి అనుకొంది. మధ్యతరగతి కుటుంబాల్లో మామూలు కోరికలు తీరాలంటే మరి ఎన్నో వదులుకోవాల్సి వస్తుందని మనసుకి నచ్చజెప్పుకొంది అపర్ణ.

ప్రొద్దునే "ఆఫీసులో చాలా పనివుందని" శేఖరు వెళ్ళిపోవడం తను గమనించింది. యధావిధిగా పనులన్నీ ముభావంగానే చేసింది. పిల్లలు స్కూలుకు వెళ్లిపోయారు. ఇంతలో కాలింగ్‌బెల్ మ్రోగడం విని తలుపులు తెరచి చూసింది. ఎటూ కానివేళ ఎవరయివుంటారో అనుకొంది. ఎదురుగా శేఖరు చిర్నవ్వుతో ఒక కవరు తన చేతికి అందించాడు. "ఈరోజు సాయంత్రం బొంబే, హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్‌కి రైలు టిక్కెట్లు తీసుకున్నాను. టిక్కట్లు, డబ్బు కవర్లో పెట్టాను. నీవు ప్రయాణానికి అన్నీ సిద్ధం చేసుకో, నేను పిల్లల్ని స్కూలు నుంచి పర్మిషను తీసుకొని ఇంటికి పిల్చుకువచ్చేస్తాను" అని పరుగుతో బయటకు వెళ్ళిపోయాడు శేఖరు.

ఆశ్చర్యపోవడం తనవంతయింది. భర్తని తప్పుగా అర్థంచేసుకుంది. ఇంతమంచి వ్యక్తిత్వం వున్న శేఖరు తన భర్త అయ్యాడని ఎంతో సంతోషంతో కూడిన అనుభూతిని పొందింది అపర్ణ.

పిల్లలు అలేఖ్య, సన్ని. శ్యాం పెళ్లికి వెళ్తున్నామని ఎంతో సంతోషించారు. ఇంటికి తాళంపెట్టి ఆటోలో స్టేషన్‌కు చేరుకున్నారు. ముందుగా టిక్కెట్లు రిజర్వు చేసుకోవడం వల్ల కష్టంలేకుండా కంపార్ట్‌మెంట్‌కు చేరుకున్నారు. కూలికి డబ్బులిచ్చి "హమ్మయ్య రైల్లోపడ్డాం" అని ఊపిరి పీల్చుకున్నారు అపర్ణ, శేఖరు. పెళ్ళిళ్ల సీజను కావడం వల్ల రష్ బాగావుంది. ప్రయాణీకుల పరుగులు, అమ్ముకునేవారి అరుపులతో ప్లాటుఫాం గోలగోలగా వుంది. వాళ్లకి ఎదురుగా పాలరాతి శిల్పంగా వున్న ఇరానీ అమ్మాయి కూర్చొనివుంది. ఎవరికీ కన్పించకుండా తల వంచుకొని కన్నీళ్ళు తుడ్చుకుంటోంది. ఆమె ఒళ్ళో రబ్బరు బొమ్మలావున్న చిన్న బేబీ కూర్చుని ఏడుస్తోంది. కిటికీని ఆనుకొని ఇంకో ఇరానీ ముసలామె ఏడుస్తూండటం గమనించింది అపర్ణ. ప్రక్కనే సర్దార్‌జీ ఆందోళనతో ఇరానీ అమ్మాయినీ, ముసలామెనీ చూస్తుండటం జరిగింది. ఇరానీ అమ్మాయికి ఇరవైఏళ్ళ వయసు వుంటుందనిపించింది. ఇరానీ అమ్మాయి, కిటికీదగ్గరున్న ముసలామె చేతిని తీసుకొని కళ్ళకి అద్దుకొంది. చేయి ఊపుతుండగా రైలు మెల్లగా కదిలి వేగాన్నందుకొంది. సర్దార్‌జీ బేబీని ఎత్తుకొని, జేబులో వున్న కీచైన్‌తో ఆడించడం చేశాడు.

ఎన్నో ప్రశ్నలు అడగాలనుకొంది అపర్ణ. ఇరానీ అమ్మాయి భర్త సర్దార్‌జీ ఏమనుకొంటాడో అని ఆసక్తిని విరమించుకొంది. ఇరానీ అమ్మాయి ఓ పది, పన్నెండు గజాలుండి గోధుమరంగుతో వున్న సిల్కు ఘాగ్రా, అదే రంగులో పొడుగు చేతులున్న చోళీ, పల్చని షిఫానుకి అందమైన లేసుతో వుండే చున్నీని తలమీంచి ముసుగు వేసుకొని, ఒళ్లంతా కప్పుకొని, నాజూకుతనం ఉట్టిపడేలా, ఎంతో అందగత్తె అన్పించేలావుంది. ఇంత అందంగా ఎలా సృష్టించాడో ఈ అమ్మాయిని భగవంతుడు అనుకొంది! ఇంత అందమైన ఇరానీ అమ్మాయి పేరు ఇంకెంత అందంగా వుంటుందో అని అనుకొంది అపర్ణ. రైలు కుదుపుకి చల్లగాలికి, సర్దార్‌జీ ఒళ్ళో బేబీ హాయిగా నిద్రపోయింది.

"ఏమండీ!మన ఎదురుగా కూర్చున్న జంటను చూశారా?". అమ్మాయి ఇరానీ, భర్త పంజాబీ. ఇంటర్‌కాస్ట్ పెళ్ళిళ్లు చాలా ఎక్కువయ్యాయి ఈరోజుల్లో. ఈ జంట ఇరువేపులా తల్లిదండ్రులు ఎన్ని కష్ట-నష్టాలకు గురైవుంటారో కదా! బేబీ ఎటూ కాకుండా అవుతుంది. ఎందుకంటే జాతి, మత భేదాల వల్ల." అని చెప్తూ శేఖరువంక చూసింది అపర్ణ. "ఎవరికి ఎలా ఇష్టమో, ఆలోచించుకొని పెళ్ళిళ్లు చేసుకోవడంలో తప్పుగా అన్పించడంలేదన్నాడు" శేఖరు. "చెప్పడం చాలా తేలికండీ, మనదాకా వచ్చినప్పుడుగానీ అర్థం తెలీదులెండి అంది. ఇరానీ అమ్మాయి పేరు యాస్మిన్ జబేదా మెహరున్నిసా, నసీమా, వహీద, జాహిద, దిల్‌నవాజ్, ఏదైతే బావుంటుందో అని వర్ణాంతర వివాహాల గురించి, చర్చించుకొని, కాలక్షేపం చేసుకున్నారు శేఖరు, అపర్ణలు. ప్రొద్దున్నించి పెళ్లి ఎక్సైట్‌మెంటు ప్రయాణ బడలికతో, త్వరగా డిన్నరు ముగించుకొని, అంతా నిద్రలోకి జారుకున్నారు.

బేగంపేట స్టేషను వచ్చేసింది తెల్లారకుండానే. శేఖరు పిల్లల్ని తీసుకొని, హమాలీని తెస్తానంటూ ప్లాట్‌ఫాం వేపు వెళ్ళాడు. ఎదురుగా సర్దార్‌జీ కన్పించలేదు. బేగంపేట స్టేషన్లో రైలు ఎక్కువ సమయం ఆగదు. ఇరానీ అమ్మాయి చక్రాలున్న సూట్‌కేసుని ఒక చేతికి తీసుకుంది. ఇంకో చేత్తో బేబీని ఎత్తుకొంది. అపర్ణకేసి చిర్నవ్వుతో నవ్వుతూ "హల్లో అంటే అంది స్వచ్ఛమైన తెలుగులో" అంటే, ప్రయాణం బాగా జరిగింది. పూణే స్టేషన్లో కిటికీ దగ్గర నించున్న ముసలామె మీరనుకున్నట్లు మా అత్తగారే. సర్దార్‌జీ నాతోటి ప్రయాణీకుడు మాత్రమే. మీరనుకున్నట్లు నాపేరు నిజంగా దిల్‌నవాజ్. నేను పుట్టిపెరిగింది హైదరాబాద్ కావడం వల్ల తెలుగుభాష మాట్లాడటం వచ్చును. మీరు చర్చించుకొన్న కొన్ని విషయాలు రైలు శబ్దానికి సరిగ్గా వినిపించలేదు. ఈప్రయాణం ఎప్పటికీ గుర్తుపెట్టుకొంటాను. ఖుదాహాఫీస్" అని చెప్పుకొంటూ జనంలో కల్సిపోయింది ఊహాసుందరి.

జరిగిన పొరబాటు తల్చుకొంటూ బిత్తరపోవటం అపర్ణవంతైంది.ఇది నిజమని రైలు కూతవేసి, ఊహకి అంతులేదంటూ ముందుకుసాగింది.

# ఆనతి - అనుమతి

పాడమని నీ ఆనతి ఏది దేవా?
పాడమని నీ అనుమతి?
ఉదయవీణల పసిడి తీవెల తీపిశృతిలో
పాడమని నీ ఆనతి? ఏది దేవా అనుమతి?

రేయి చీకటి కుటీరంలో
మౌనమై నే కనులు మూసే వేళలో
వేయి రేకుల వేకువలకై
కమలమై నా కనులు తెరిచే వేళలో
ఏది దేవా? ఆనతి! పాడమని నీ అనుమతి?

పిలుపుతో నీ మ్రోల తడబడి
నీ కొలువులో ఈ మూల నిలబడి
పాడదామని మనసుతో మాటాడదామని
పాటరాకా మాటలేకా మూగబోయిన బతుకులో
రాగమేదో పోసి నన్నూ పాడమని
ఏది దేవా? ఆనతి! నీ అనుమతి?

*(గీతాంజలి ప్రేరణతో. . .)*

- దూసి ధర్మారావు

**Srikakulam, AP**

## A Man

I once knew a man
Who recycled many a can
And reduced pollution
That points to a conclusion
He isi good
He does everything he should
I hope you do too
Or the world will turn into....
SOOT! SOOT!! SOOT!!!

- **Nitart Vartakavi** (10 yrs)
Curacao, CA

# VENKAIAH DAMA MS. CLU. ChFC

## INSURANCE, PENSION & ESTATE PLANNING

143-02 45TH AVENUE (**HINDU TEMPLE BLOCK**) FLUSHING, NY 11355
Phone: (718) 762 7173 & 886 4077 Fax: (718) 359 7384

LOW COST LEVEL PREMIUM TERM
NO COST PERMANENT INSURANCE
SHORT PAY LIFE
SECOND TO DIE INSURANCES
DISABILITY INCOME
EDUCATIONAL PLANS

OVERHEAD EXP. PLANS
FIXED ANNUITIES
VARIABLE ANNUITIES
PENSION PLANS
IRA & KEOGH PLANS
PROFIT SHARING & 401 K PLANS



**500,000 Level Premium Term Insurance**

| | 10 yr. Level Male | 10 yr. Level Female | 20 yr. Level Male | 20 yr. Level Female |
|---|---|---|---|---|
| 20 | 339 | 264 | 374 | 299 |
| 30 | 349 | 269 | 399 | 319 |
| 40 | 574 | 499 | 744 | 649 |
| 50 | 1064 | 839 | 1429 | 1164 |

**Low Premium Permanent Insurance**

**200,000 Insurance**

| | Yrly. Prem. Male | Yrly. Prem. Female | Yrs. Payable Male | Yrs. Payable Female | 20 yrs. Male | 20 yrs. Female | Cash Value Age 65 Male | Cash Value Age 65 Female |
|---|---|---|---|---|---|---|---|---|
| 20 | 1656 | 1410 | 13 | 12 | 40880 | 34460 | 277000 | 245700 |
| 30 | 2218 | 1870 | 12 | 12 | 58550 | 49290 | 180600 | 150690 |
| 40 | 3282 | 2684 | 10 | 11 | 71370 | 62800 | 101900 | 89750 |
| 50 | 4848 | 3798 | 10 | 11 | 96340 | 85270 | *96340 | *85270 |

*@ 70

Premiums and results are for those in good health & Non-smokers.

Northwestern Mutual Life®

The Quiet Company

# హైదరాబాదు లేఖ - జూన్, జూలై 1999

జూన్ నుండీ పోస్టల్ రేట్లు మళ్ళీ పెరిగాయి. కానీ అంతర్జాతీయ ఫోన్‌కాల్ రేట్లు తగ్గాయి. హైదరాబాదులో ఒక్కసారిగా ఎన్నో ఫ్లై ఓవర్లు వచ్చాయి. నగరసౌందర్యం పెరిగింది. నేను నిద్రపోను, మిమ్మల్ని నిద్రపోనివ్వను అంటూ కష్టపడి పనిచేస్తున్నారు ముఖ్యమంత్రి.

1999వ సంవత్సరం సంస్కృతసాహిత్య ప్రచారవత్సరంగా ప్రకటించారు. అందుకై ఎన్నో కార్యక్రమాలు జరుగుతున్నాయి. రాష్ట్రంలో తొమ్మిదిరోజులు పద్యనాటకోత్సవాలు చాలా విజయవంతంగా జరిగాయి. ఏకనాథభాగవతము అనే గ్రంథం శ్రీ మతి విమలాశర్మగారు తెలుగులోనికి అనువదించారు. అధికార భాషాసంఘం అధ్యక్షునిగా సహస్రావధాని మాడుగుల నాగఫణిశర్మగారు నియుక్తులైనారు. కిన్నెర ఇంటర్నేషనల్ సంస్థపక్షాన శ్రీ మతి ఉషాగాయత్రిగారి శిష్యురాలు శ్రీ మతి శైలజాదేశాయ్ కృష్ణలీలాతరంగిణి అనే నృత్యరూపకాన్ని మొదటిసారి ప్రదర్శించటమేగాక గురుసత్కారంగా విశ్వవిఖ్యాతనాట్యగురు నటరాజ రామకృష్ణను సన్మానించటం విశేషం.

ఈసారి హైదరాబాదులో మామిడిపండ్లు కిలో రెండురూపాయలకు గుత్తగా అమ్మారు. జనవరికి ముందు కిలో నలభైరూపాయలకమ్మిన ఉల్లిపాయలు ఇప్పుడు మూడురూపాయలకు దిగాయి. హైదరాబాదు మెట్రోగా మారటంలో జనసంఖ్య ఎనభైలక్షలకు చేరుకుంటున్నది. ఎన్.ఆర్.ఐలకు స్థానిక విద్యాసంస్థలలో కోటా పెంచాలని నిశ్చయించారు. చండీయాగాలు, లలితా సహస్రనామ పారాయణ జ్ఞానయజ్ఞాలు ఉన్నట్టుండి ఒక్కసారిగా ఎక్కువైయ్యాయి. "చెలిమి", "విజేత" అనే క్రొత్త వారపత్రికలు ప్రారంభింపబడింది. టి.వి. ప్రభావంతో పత్రికల సర్క్యులేషన్ దెబ్బతింటున్నది. హరిద్వార్‌నుండి గాయత్రి పరివార్ సంస్థ, నగరంలో గాయత్రి యజ్ఞాలు పెద్ద ఎత్తున నిర్వహించారు. శ్రీ శైలంలో పుష్పగిరి పీఠాధిపతుల నేతృత్వంలో పన్నెండురోజుల చండీయాగం జరిగింది. శ్రీ మతి బండారు రాజేశ్వరి అనే భక్తురాలు తాను రచించిన "దైవారాధన" అనే స్తోత్రాలతో కూడిన గ్రంథాన్ని ఉచితంగా ఇస్తున్నారు. విద్వత్కవి ఆకుండి వెంకటశాస్త్రి రచించిన "నిర్వచన ఆధ్యాత్మరామాయణం" ఆవిష్కరింపబడింది. ప్రముఖ పోలీసు అధికారి, సాంస్కృతికబంధువు శ్రీ యం.వి. నారాయణరావుగారు రచించిన "ది క్వింటెసెన్స్ ఆఫ్ రామాయణం" అనే ఆంగ్లగ్రంథాన్ని కిన్నెర సంస్థవారు రవీంద్రభారతిలో ఆవిష్కరించారు. హోంమంత్రి శ్రీ మాధవరెడ్డి ముఖ్యఅతిథిగా వచ్చారు. దీనికి తెలుగుమూలం బ్రహ్మశ్రీ వేదుల సూర్యనారాయణశర్మగారు రచించిన "అంతరార్థరామాయణము". ఈ సంవత్సరం బి.ఎన్.రెడ్డి అవార్డు గుంటూరు శేషేంద్రశర్మకు ఇచ్చారు. యువకళావాహినివారు ఈ ఉత్సవం నిర్వహించారు. ఒకప్పటి సామ్యవాద రచయిత దాశరథి రంగాచార్య "వేదం నా నాదం" అంటున్నారు. ప్రస్తుతం రామాయణరచనలో నిమగ్నులైనారు.

భారీవర్షాలవల్ల నగరాలలో నీటికొరత ప్రస్తుతానికి తీరింది. మళ్ళీ నగరవీధులలో మొక్కజొన్న కండెలు, నేరేడుపండ్లు వచ్చాయి. డాలరు విలువ 45 రూపాయలకు పెరిగింది. ఎన్నికలు దగ్గరకు రావటంతో అన్ని రాజకీయపక్షాలవారు ఆందోళనలో ఉన్నారు. బిల్‌క్లింటన్ భారత్‌వాదన బలపరచడం కొంత సంతోషాన్ని కలిగించింది. రష్యా, జి-8 దేశాలుకూడా కాశ్మీరుసమస్యపై భారత్‌ను సమర్థించాయి. మోహన్‌బాబు, విజయశాంతి ఈసారి కాంగ్రెసుకు ప్రచారం చేయబోతున్నట్లు వార్తలు వచ్చాయి. ముద్రగడ పద్మనాభం తెలుగుదేశంలో చేరవచ్చు. నందమూరి హరికృష్ణ లెఫ్టిస్టులకు దగ్గరైనారు. ముప్పలనేని శేషగిరిరావు తెలుగుదేశం వదలిపెట్టారు. రేణుకాచౌదరి కాంగ్రెసులో చేరింది. సినీతార జానకి, నటుడు భానుచందర్ బి.జె.పిలో చేరారు. సుప్రసిద్ధ దర్శకుడు దాసరి నారాయణరావు స్వంతపార్టీ పెట్టే ఆలోచన తాత్కాలికంగా మానుకొని కాంగ్రెసును బలపరుస్తున్నారు. చంద్రబాబును ఎన్నికలలో ఓడించాలనే సంకల్పంతో ఆయన ఒక సినిమా తీస్తున్నారు. అది సెప్టెంబరు - అక్టోబరులలో విడుదల కావచ్చు. ఆ సినిమాపేరు "పిచ్చివాడి చేతిలో రాయి."

భారత్, బంగ్లాదేశ్ మధ్య బస్సు ప్రయాణం మొదలైంది. త్వరలో రైలుప్రయాణంకూడా ఏర్పడుతుందని ప్రధాని వాజ్‌పాయ్ అన్నారు. హైదరాబాదులో అంతర్జాతీయ విమానాశ్రయం పనులు మొదలైయ్యాయి. నగరానికి పాతిక కిలోమీటర్ల దూరంలో దక్షిణదిశగా షంషాబాద్ గ్రామ సమీపంలో ఇది వస్తున్నది. కృష్ణాపత్రిక తన శతజయంతి జరుపుకొంటున్నది. రాష్ట్రమంతటా క్లీన్ అండ్ గ్రీన్ పథకం క్రింద కోట్లసంఖ్యలో మొక్కలు నాటుతున్నారు.

పాకిస్థాన్‌పై ఆస్ట్రేలియా ప్రపంచకప్ క్రికెట్ విజయం సాధించినరోజున ఇండియాలో క్రికెట్ అభిమానులు పండుగజేసుకున్నారు. యూనివర్శిటీ, కళాశాలల అధ్యాపకుల జీతాలు గణనీయంగా పెరిగాయి.


సుప్రసిద్ధ నాట్యగురు సంపత్కుమార, ప్రముఖ జానపదగాయకుడు యం. నరసింహమూర్తి, ప్రముఖ రచయితలు మధురాంతకం రాజారాం, వాకాటి పాండురంగారావు గారలు, సుప్రసిద్ధ చలనచిత్రదర్శకుడు విఠలాచార్య కన్నుమూశారు. సుప్రసిద్ధ చలనచిత్ర కథానాయిక చంద్రకళ కాన్సర్‌వ్యాధితో కన్నుమూసింది. ఆమె వయస్సు నలభైఎనిమిది సంవత్సరాలు. వర్థమాన రచయిత్రి దాశరథి విజయలక్ష్మి చిన్నవయస్సులోనే పోవటం బాధాకరం. ప్రముఖ విద్యావేత్త, ఆంధ్రాయూనివర్శిటీ ఇంగ్లీషు ప్రొఫెసర్ శ్రీ నివాసశాస్త్రి చెన్నైలో కన్నుమూశారు. సుప్రసిద్ధ కాంగ్రెసునాయకుడు, మాజీ ముఖ్యమంత్రి జలగం వెంగళరావు కన్నుమూశారు. తెలంగాణాలో ఆయన కాంగ్రెసుకు బలం, బలగంగా ఉండేవారు. రాష్ట్రప్రాథమిక విద్యామంత్రి దేవినేని రమణ రైలుప్రమాదంలో పోయారు. ఆవార్తవిని ఆయనభార్యకు గుండె ఆగిపోయింది. మాజీ స్పీకర్ డి. ప్రసాదరావుగారిని నక్సలైట్లు హత్యచేశారు. ప్రముఖ సాంస్కృతిక పోషకుడు కావేటి ప్రసాద్ వ్యాపార సమస్యల దృష్ట్యా దివాలా తీసి పరారైనారు. మరిన్ని వివరాలతో మళ్లీ కలుద్దాం. అందాకా శలవు. ప్రేమతో మీ ప్రొఫెసర్ ముదిగొండ శివప్రసాద్, 2-2-647/132 బి. సెంట్రల్ ఎక్సైజ్ కాలనీ, హైదరాబాదు 500 013, ఫోను - (040) 761 4668.

# WORLD CLASS TRAVEL

**A FULL SERVICE TRAVEL AGENCY**

IATA ARC CLIA

**DOMESTIC & INTERNATIONAL AIR TICKETS**





GOLF VACATIONS


**AMTRAK TICKETS & VACATIONS**

**HOTEL & CAR RESERVATIONS**

**VACATION PACKAGES DOMESTIC & WORLD WIDE**

**DREAM CRUISES TO FIT EVERY BUDGET**

SKI PACKAGES



**VISA SERVICES & PASSPORT PHOTOGRAPHS ON PREMISES**

**SPECIAL GROUP RATES**

**INCREDIBLE SPRING BREAK PACKAGES**

**FOR YOUR CONVENIENCE WE ARE OPEN**

**MONDAY THROUGH FRIDAY**
**9AM – 6PM**

**THURSDAY 9AM-- 8PM**
**SATURDAY 8.30AM-3.00PM**

**1329 PRINCE RODGERS AVENUE**
**(ACROSS BRIDGEWATER COMMONS)**
**BRIDGEWATER**
**NEW JERSEY 08807**

**PHONE: (908) 722 8300 FAX: (908) 722 1990**

---

ప్రశాంతంగా మీ ప్రయాణం కొనసాగాలంటే, మీ విశ్రాంతి దినాలలో కులాసాగా గడపాలనుకుంటే మీ ప్రయాణసౌకర్యాల నిమిత్తం మా ఉపాధ్యక్షురాలు శ్రీమతి ప్రేమ రొద్దంను సంప్రదించండి.

0198/1298

# స్వప్నభంగం

(పెద్దకథ)

ప్రొఫెసర్ ముదిగొండ శివప్రసాద్

మామిడి చిగుళ్ళు నములుతున్న పుంస్కోకిలాలాపం - కొలనుల్లో శతథా సహస్రధా వికసించిన కమలాల పరిమళాలతో బాటు విజృంభించిన ప్రణవ సంగీత నిక్వణాలు.

చిరుగాలి సవ్వడితో సంస్పర్శతో పులకరించిన సంపెంగల సన్నజాజుల రేకుల తాకిడితో సుతారంగా అతి మెత్తగా మారి ప్రవహించే ప్రసరించే ఉషస్సుషమా కాంతిరేఖలు.

తెల్లదనంతో వెల్లవేసినట్లున్న ఆకాశపు పెండ్లి పందిట్లో ముత్యాల చాందినీలో కామరూప ధారిణులై దశదిశాభి ముఖంగా స్వయంవరానికై పయనిస్తున్న రాజకుమారుల మాదిరి మంద మందంగా సుందరంగా నడక.

భూదేవి ధరించిన చిలక పట్టుచీర మీద అల్లిన జరీ పోగుల్లాగా, ఆకుపచ్చని చెట్లతో గరికెతో నిండిన వనాల మధ్య పొలాల నడుమ విరబూచిన కలువలూ, మందారాలు.

శ్రీనాథుడు రసజగత్తులో లీనమైపోయాడు. అతనికి చుట్టూ తోట కనిపించడం లేదు. తోటల నడుమ దొరువులూ, దొరువుల్లో పరుచుకున్న తామరాకులు, తామరాకులు మీద ముత్యాల్లా దొర్లే నీటిబొట్టూ, నీటిబొట్ల నుండి లేచిన సన్నని తుంపురుల జల్లులు, జల్లులతో తడిసిన గాలి, గాలిలో నిండిన వెలుగు, వెలుగుల రేకులతో వికసించిన పూలు, ఉషస్సే శబ్దంగా రూపంగా రసంగా గంధంగా మారి స్పృశిస్తున్నది.

భూమ్యాకాశాల మధ్య అభేదత్వాన్ని సాధిస్తున్నది. నల్లని రాత్రిని ఎర్రటి పగటిని కలిపి తన తెల్లటి వెండిపోగుతో కలిపి కుడుతున్నది.

శ్రీనాథుడు నిలువెత్తు మనిషీ కరిగిపోయాడు. తానే రసవాహినిగా మారిపోయాడు. మరంద ప్రవాహంగా జారిపోయాడు. అతని శరీరంపై పులకలు కలువ మొగ్గల్లా లేచాయి. ఆతని కళ్ళ వెంట తన్మయ భాష్పాలు రసస్రవంతుల్లా జాలువారాయి. ఆతని భావాలు అలలు, అలలుగా, కెరటాలు కెరటాలుగా, తరంగాలు తరంగాలుగా అనుక్రమంతో పుంఖాను పుంఖంగా విజృంభిస్తున్నాయి.

గద్గదమైన అతని గొంతు సన్నగా శ్రుతి చేయబడింది. మెట్లు మెట్లుగా పలికించబడింది.

రాగ కదంబకం వెలువడింది,  
"రంగవల్లుల నద్దుకొ ఉద  
యాంగణము మాంజిష్ట కాంతుల  
తరుణ కిరణారుణములను తో  
రణ సమూహము తోడ నిలిచెను  
ఇది ఉషస్సుకు కాంతి మూర్తికి  
ఉదయ సుముహూర్తమ్ము లోపల  
ఎదలు కలిసిన గాథ నేను ని  
వేదనము చేసెదను జగతికి " -

శ్రీనాథుడు పాడుతున్నాడు -

పాటలే కవిత్వ లతలుగా పాకుతున్నాయి - పాకిన ప్రతి లత చివరా గుత్తులు గుత్తులుగా శబ్దాల పూలు, కవిత్వపు గెలలు.

గెల గెల నుంచి ఆ తొణికే కవితా రస ప్రసాదం ప్రవాహం. అతని కింక లౌకిక జగత్తూ అందులోని మంగతాయారూ ఎక్కడ జ్ఞాపకముంటుంది?

ఇంట్లో నెయ్యి నిండుకున్నది. రాత్రి శ్రీనాథుడితో ఒకటికి రెండుసార్లు చెప్పింది. ' మరిచిపోకండి - పొద్దున్నే ఆ తోటలోకి పోయి కూర్చొని పగటి కలలు కనడం మొదలెట్టకండి. ముందు ఓ కిలో నెయ్యి తెచ్చిచ్చి మరీ వెళ్ళండి'.

తెల్లవారింది.

శ్రీనాథుడు తోటలోకి వెళ్ళాడు.

ఉషస్సును చూస్తున్నాడు.

ఉషస్సును తాగుతున్నాడు.

ఉషస్సును తనలో నింపుకొని తాను ఉషస్సుతో నిండిపోయాడు. తెల్లని పాల వంటి ఉషస్సు కాగి ఎరుపు రంగుకు తిరగడానికి కొన్ని గంటలు పట్టింది. పొద్దు కర కర పైకి వచ్చింది.

వాకిట్లోకి ఎందుకనో కూరలు రాలేదు. చింతచిగురు మాత్రం వచ్చింది. కొన్ని పప్పులో వేసింది. వంకాయో బీరకాయో వస్తుందేమోనని చాలాసేపు ఎదురు చూసింది. రాలేదు. తాయారుకు చిరాకు ఎక్కువైంది.

ఆ రోజు శనివారం.

తాను వెంకటేశ్వర స్వామివారి పూజ కూడా చేసుకోవాలి. కొబ్బరికాయ తెప్పించాలి. ఎలా??

'ఈయన పిట్టల దొరలాగా ఏ తోటల్లో తిరుగుతున్నాడో ' అనుకుంది మంగతాయారు.

పిట్టల దొరంటే లోకంలో వున్న అర్థమేమిటో ఆమెకు తెలియదు. కాని తన భర్త నిజంగా పిట్టలదొరే.

తాను నడిస్తే ' ఓహో నా ఇంటి కొలనులో హంస తిరుగుతున్నదే'

అంటాడు. కోపం వస్తే 'గువ్వలా ముడుచుకున్నావేం' అంటాడు. ఆకాశంలో చుక్కలు వస్తే 'పురి విప్పుకున్న ముత్యాల చుక్కల కన్నులతో నీలి ఆకాశంలో నెమలిలా పరచుకొని నర్తిస్తున్నది ' అంటాడు. తాను ఏదైనా మాట్లాడితే కోయిల కూస్తున్నదంటాడు.

పెళ్ళైన కొత్తలో ఇవన్నీ తాయారుకు తమాషాగానే వుండేవి. కాని క్రమంగా ఆమెకు విసుగు బయలుదేరింది.

జీవితాన్ని జీవితంగా చూడటమే ఆమెకు తెలుసు కాని కవిత్వాలూ అలంకారాలూ జీవితంలో రంగరించటం ఆమెకు గిట్టలేదు.

స్నానం చేసి వెంకటేశ్వరస్వామి పటం ముందు కూర్చున్నది. అక్షతలను పసుపు వేసి కలిపింది. కాని మనస్సు మాత్రం స్వామి పాదాల మీద నిలవడం లేదు.

పెందలాడే రమ్మని చెప్తే ఇంతవరకూ ఈయన ఇంటి ముఖం చూడలేదు.

ఏం చేయాలి తాను?

పూలూ తులసీదళాలు వేసి స్వామి వారిని పూజించింది. కర్పూర నీరాజనాన్ని తీసుకున్నది. అవసర నైవేద్యంగా కాస్త కలకండ తీసుకున్నది.

ఇంతలో వచ్చాడు శ్రీనాథుడు.

వస్తూనే ఆమెకు కొబ్బరికాయ అందించాడు. కూరల సంచిని వంట ఇంట్లో పడేశాడు.

తాయారు కాయ కొట్టింది. హారతి నిచ్చింది. నైవేద్యం పెట్టి పూజ ముగించింది.

భర్తతో పోట్లాడాలని పూజ మరి కొంచెం త్వరగా ముగించింది.

'ఏమండీ ఎక్కడికి వెళ్ళారు?'

'ఉషస్సు దగ్గరికి'

తాయారుకు బాగా కోపం వచ్చింది.

'అయితే దాని దగ్గరే కూర్చోక పోయారా? మళ్ళీ సంసారమెందుకు??...... నెయ్యి తెమ్మని రాత్రనంగా చెప్పాను - తెచ్చారా?'

'ఆఁ -'

'ఇప్పుడా తెచ్చేది - ఇంత ఆలస్యంగా.'

'తాయారూ ! భోజనం చేసేది పన్నెండు గంటలకు, ఇప్పుడింకా పది కొట్టలేదు - ఎందుకంత హడావుడి.'

'ఇంట్లో ఒక్క కూరలేదు'

'అవిగో నాలుగు కూరలు తెచ్చాను. బచ్చలికూర పప్పులో వెయ్యి. వంకాయ కొబ్బరి పెట్టి వండు, కాకరకాయ వెల్లుల్లి కారం పెట్టు. ములక్కాయ సాంబారు కాయి'.

'ఇవ్వాళ శనివారం వెల్లుల్లి కూడదు'

'అయితే ఏంపోయె - పులుసు బెల్లం పెట్టి వండు -'

తాయారుకు దెబ్బలాడడానికి కారణమేమీ దొరకడం లేదు.

'పూజకు కొబ్బరికాయ లేనే లేదు.'

'సమయానికి వచ్చింది కదా!'

'వస్తుందని నాకేం తెలుసు, కంగారు పడ్డాను'

'నీకు తెలియకున్నా నాకు తెలుసు కదా నీవు పది గంటలకు పూజ చేసుకుంటావని.'

'అవును మరి మీరు చేయకపోతే నేనైనా చేయవద్దా.'

'వెర్రి మొఖమా! శబ్దబ్రహ్మను ఉపాసించే నాకీ సాకారమైన శిలా మూర్తుల పూజతో పనేమిటి!'

భర్త అన్నది తాయారుకు అర్థమైందో కాలేదో చెప్పడం కష్టమే. అయినా ఆయనేదో నాస్తికునిలా మాట్లాడుతున్నాడని మాత్రం ఎందుకో అనిపించింది.

' ఇదిగో చూడండి - మీరు ఏ వస్తువులు ఎప్పుడు తెచ్చారన్నది ముఖ్యం కాదు. దృష్టిని తోటల మీదా దొడ్ల మీదా ఉంచకుండా ఇల్లు గూర్చి ఇల్లాలు గూర్చి ఆలోచించాలనే నా ఉద్దేశం'.

' అలాగే - నేనేమీ కవిత పేర వాస్తవ జగత్తు నుండి పలాయన వాదాన్ని చిత్రగించడం లేదు. కానీ తాయారూ ఒక్కటి చెప్పు - ఈ మానవులెంత మూర్ఖులో ఆలోచించు. ఉదయం ఉషస్సు వారి కోసం వెండి వెలుగులతో సాక్షాత్కరిస్తుంది. సాయంత్రం సంధ్య మళ్ళీ కుంకుమ పొడిని దోసిళ్ళతో వెదజల్లుతూ ఉంటుంది. అయితే వీరికి ఉషస్సు అక్కర్లేదు. ఇది చూసి ఆనందించే శక్తి ఆసక్తి వీరికి లేదు. సూర్యుడు సప్తాశ్వాలతో మనకోసం ఎంతో దూరం నుండి పరుగెత్తుకొని వస్తూంటే వాళ్ళు కాలువ గట్టున చెంబులు పట్టుకొని పడమటి దిక్కుగా ముఖాలు పెట్టుకు నడుస్తారు. తాయారూ ...... నేనూ అలా చేయడం నీ కిష్టమా?? ఈ ప్రకృతిని నా మనస్సులో ముద్ర వేసుకొని, దాన్ని శబ్దాలలో అచ్చులచ్చులుగా కలకండ పోతపోసి సమాజానికివ్వడం తప్పంటావా? ఏం చెప్పు -

తాయారు కూర తరుగుతూ మధ్య మధ్య భర్త ముఖం చూస్తూ వింటున్నది.

' పిచ్చిదానా - దేవుడు మనకోసం ప్రకృతినే వరంగా ప్రసాదించాడు. ఉదయం ఒక రంగుల తెర - సాయంత్రం ఒక రంగుల వల - రాత్రి మొత్తం వెన్నెల పాలనదులు - ముంగిట్లో వున్న ఈ ఐశ్వర్యాన్ని అనుభవించడం చేతకాని వాడికి అజంతా లెందుకు? ఎల్లోరా లెందుకు? హిమాలయాలు మహిమాలయాలూ వాడి తాపాన్ని తీర్చలేవు - గుర్తుంచుకో' కొంతసేపైన తరువాత శ్రీనాథుడి ఆవేశం తగ్గుతుంది - ఆపైన తన పనిలోకి పోతాడు.

తాయారుకిది తెలుసు. అందుకే మాట్లాడకుండా ఊరుకున్నది.

శ్రీనాథుడు లోనికి వెళ్ళాడు.

స్నాన సంధ్యాది విధుల్లో మునిగిపోయాడు.

తన భర్త ఇంటి పనులు నిర్లక్ష్యం చేయడం లేదని తనకు తెలుసు. నిజమే.

కాని తాను కోరుకుంటున్నది కేవలం ఆయన ఇంటి పనులు చేస్తూ ఉండడమేనా?

ఇంతకన్నా ఇంక ఎక్కువ ఏమీ వద్దా?

తనకూ తోటి స్త్రీలలా ఎన్నో కోరికలూ, వాటి సాఫల్యానికై పథకాలు వుండవా??

వాటినన్నిటిని తీర్చేందుకు నెమళ్ళనూ పాలపిట్టలనూ చూస్తూ మురిసిపోయే తన భర్త ఎలా నెరవేర్చగలడు?? ...........

రోజూ వంట చేస్తూ ఇలాగే తాయారు ఆలోచిస్తుంది. ఇవ్వాళ కూడా అలాగే ఆలోచించింది. ఆలోచిస్తూనే వంట ముగించింది.

వంట ముగించి మళ్ళీ ఆలోచించింది.

భర్తకు కవిత, ప్రకృతి ఎంత కళాత్మకంగా ఉండాలో నిత్య జీవితం కూడా అలాగే ఉండాలి.

వంటలో ఏ చిన్న లోపం కనపడ్డా వెంటనే ఆక్షేపిస్తాడు. శ్రీనాథుడు భోజనానికి కూర్చున్నాడు.

తాయారు లేత అరిటాకు వేసింది.

పొడి పొడిగా వున్న నెల్లూరు మొలకొలుకుల బియ్యపు అన్నం పెట్టింది.

చింతచిగురు పప్పు, వంకాయ కొబ్బరి వేసిన కూరా, ముద్దపప్పు వడ్డించింది. స్టీలు గిన్నెలో మోరు కొళంబూ, మరో గిన్నెతో మునక్కాడల సాంబారూ పెట్టింది.

పక్కనే వేరే రెండు పళ్ళాలలో మామిడిపండ్ల ముక్కలూ, అప్పడాలూ, వడియాలూ.

శ్రీనాథుడు పరిషేచన చేసి భోజనానికుపక్రమించాడు. కర్పూరంలా ఘుమఘుమలాడే ఆవు నేతిని చేతి పైకి వేసింది. శ్రీనాథుడు రెండు ముద్దలు తిని అన్నాడు. 'తాయారూ - వంకాయ కూరలో లేత కరివేపాకు ఎందుకు వెయ్యలేదు?

' వేశానే .....'

'ఏమిటి వేశావు నా ముఖం - చూడు ఆకు కొంచెం ముదిరింది. లేత ఆకయితే కూరతో బాటు కరిగిపోవాలి - దాని పరిమళం మొత్తం కూరకు పట్టాలి, తెలిసిందా'.

'తెలిసింది - కాని పతిదేవా! లేత ఆకుకు మీరు చెప్పినంత సుగంధం వుండదు'.

'శ్రీనాథుడు నవ్వి "చూడు యోజనగంధీ! నీ కరస్పర్శతో ఆకులేమిటి, రాళ్ళూ, రప్పలు కూడా చందన తరువుల్లా మారిపోయి మైళ్ళ పొడుగునా సుగంధాన్ని విరజిమ్ముతాయి. నాకు తెలుసు' అన్నాడు.

తాయారు ఏమి మాట్లాడలేదు.

ఆమెకీ పైత్యం కొత్తకాదు. పెళ్ళయిన నాటి నుండీ చూస్తున్న ముచ్చటే.

'చూడు చింతచిగురు పప్పులో కాడలు ఎక్కువగా వున్నాయేమిటి?

'తొందరలో ఏరలేదు'

'ఎందుకింత తొందర - చూడు తాయారూ! మీ నాన్నగారు రామానుజస్వామి గారు ప్రవృత్తి యోగంలో పెద్ద పండితులు - అసలు జీవితమంటే ఏమిటి? కళ అంటే ఏమిటి?? కళా, కాకరకాయా, అని తెలుగు వాళ్ళు సామెతగా వెక్కిరిస్తారు. కాని నిజంగా కళ అనేది ఆకాశం నుంచి వూడి పడదు - కాకరకాయ దగ్గరి నుంచే ప్రారంభమవుతుంది - చేదు కాకరకాయను పొట్టకోసి వెల్లుల్లి కారం పెట్టి వేయించి ఘుమ ఘుమ లాడేటట్లు చేసి స్వాదుష్టంగా మార్చి తినడం కళ కదా? చక్రాలుగా తరిగి ఎత్తుకెత్తు ఉల్లిపాయలు సన్నగా తరిగి కలిపి ఎర్రదడాలుగా, అంత చేదులేకుండా, అంత మాడిపోకుండా సన్నని సెగ మీద సుతారంగా వేయించి తినడం కళ కాదా'?

చతుష్షష్టి కళలో ఇదొక మహోన్నత కళ. కళంటే ఏమిటి తాయారూ, మతమంటే ఏమిటి? చింతచిగురు కాడలు నువ్వు సరిగ్గా ఏరకపోవడం నివృత్తి - సరిగ్గా ఏరడం పేరే ప్రవృత్తి - 'సక్రమంగా చిలుము గొట్టం నింపగలిగిన వాడు బ్రహ్మ విద్యను కూడ సక్రమంగానే అభ్యసించ గలుగుతాడు' అన్నారు స్వామి వివేకానందులు - శ్రీనాథుని ప్రసంగంలో వివేకానందుడూ, అరవిందుడూ, రామకృష్ణుడూ, రామతీర్థులూ అలా నిరంతరం విహరిస్తూ వుంటారు - ప్రతి మాటకూ ఒక ఉదాహరణ ఒక కొటేషను -

'మోర్ కొళంబు వేసుకోలేదు' -

'మోర్ కొళంబు - చిక్కగా పసుపు పచ్చగా వుండాలి. ఇది తెల్లగా బద్దలు బద్దలుగా విరిగింది. అందుకని వేసుకోలేదు'.

'అయినా రుచి బాగానే వుంటుందండి ' -

"నీవేం శబరివా. బాగా వుంటుందని నీకు ముందే ఎలా తెలుసు? ఒకవేళనోటికిబాగున్నాకంటికిబాగుండనక్కరలేదా?కంటికీనోటికీచెవికికాదు - హృదయానికి, ఆత్మకూ కూడ నచ్చాలి ఏ విషయమైనా సరే'-

పెరుగు వేసుకొని మామిడి ముక్కలు నంజుకుంటూ భోంచేస్తున్నాడు శ్రీనాథుడు.

తాయారు భర్తను చూస్తూ అలా ఎదురుగా కూర్చున్నది నిశ్శబ్దంగా.

'తాయారూ తెల్లని ఈ పెరుగన్నంలో గుండ్రంగా ఎర్రగా వున్న మామిడిపండు బద్ద, పాల సముద్రం మధ్య నుండి లేచిన అరుణారుణ కమలంలా లేదు........'

# ధర్మం – అధర్మం – 7

– బోస్ బేతనపల్లి, Fairlawn, NJ.

''గుడ్ మార్నింగ్ అండ్ హాపీ బర్త్‌డే'' అనే పరిచయం ఉన్న రాబర్టు గొంతువిని రీటా ఆగింది. రోజూ ఉదయం పది గంటలకు షాపురైటు వరకు వెళ్ళిరావడం అలవాటు చేసుకుంది రీటా.

''గుడ్ మార్నింగ్. కానీ ఈ హాపీ బర్త్‌డే ఎవరికి? మీకా? ఈ రోజు నా బర్త్‌డే మాత్రం కాదు.''

''మన ఇద్దరిదీ కాదు, ప్రకృతిది. ఈరోజు మార్చి 21వ తారీఖు. అమెరికా పంచాంగం ప్రకారం స్ప్రింగ్ సీజన్ కు ఇది మొదటిరోజు.''

''అయితే కేక్, కేండిల్ ఏవి?'' అంది నవ్వుతూ రీటా.

''సంప్రదాయం ఎక్కడో, ఎప్పుడో ప్రారంభం అయినా.. ఎక్కడో ఒకచోట మార్పుకు గుటికాక తప్పదు. కన్వీనియన్స్ అంతే.'' అంటూ పేపర్ బేగ్ లోనుండి 'రాస్‌బెర్రీ రగౌలా' అంటూ రెండు పీసెస్ చేతిలో పెట్టాడు కావాలంటే అడుగు అన్నాడు బేగ్ షేక్‌చేస్తూ.

''కాండిల్ కావాలంటే నా సిగరెట్టు ఉంది'' అన్నాడు. ''వద్దులే అది తియ్యకు'' అంది రీటా.

''అదేమరి కన్వీనియన్స్ అంటే! హాపీ బర్త్‌డే టు స్ప్రింగ్'' అని నవ్వుతూ నడక ప్రారంభించాడు రీటాతోపాటు.

''రీటా, ఒక ప్రశ్న'' అన్నాడు.

అడుగమన్నట్లుగా చూసింది రీటా.

''కేక్ లేకపోయినా, కాండిల్ లేకపోయినా, పాట లేకపోయినా సంతోషం ఎక్కడ ఉందంటావ్?''

''మనసు తియ్యగా ఉంచుకుంటే అంతా తీపే'' అంటూ ''ఈ స్ప్రింగ్ ప్రత్యేకత ఏమిటో?'' అంది ఆసక్తిగా.

''స్ప్రింగ్ ప్రకృతికి పచ్చదనం...మనుష్యులకు వెచ్చదనం తెస్తుంది. చుట్టూ చూస్తూ ఈ ఎండిపోయి బ్రవున్ రంగుతో ఉన్న గడ్డి చూస్తూవుండగానే పచ్చగా, చిక్కటి తివాసీలాగా అయిపోతుంది.''

రీటా అతని మాటల్నే వింటూ చుట్టూ పరిశీలనగా చూస్తూంది.

''స్ప్రింగ్‌లో వర్షాలు చూస్తాము. ఏరోజు ఎలాంటి వాతావరణం ఉంటుందో చెప్పలేని పరిస్థితి చూస్తాము.'' ఇంతలో ఆకాశంనుండి మేఘగర్జన వినిపించింది. ''ఆ! మెఱుపులు కూడ చూస్తాము. గాలిలో ఒక తియ్యదనం, కల్తీలేని కమ్మదనం, తాజాగా దిగుమతి అవుతూ ఉంటుంది రోజురోజుకు. ఇకమీదట పగలు ఎక్కువై, రాత్రి చీకటి సమయం తగ్గుతుంది. చలికాలంలో ఉన్నట్లు కాకుండా రాత్రిళ్ళు కాస్త వెచ్చగా ఉంటుంది. రెక్కలు ముక్కలు చేసుకొని స్నో షవల్ చెయ్యనవసరం లేదు. స్నోలో పడి కాళ్లు చేతులు విరక్కొట్టుకోవటం ఉండదు. చలికోట్లకు గుడ్‌బై! వెల్‌కమ్ టు రంగురంగుల డ్రస్సులకు ప్రకృతికి హుషారు. పిల్లలకు హుషారు. యువతీయువకులకు హుషారు. పెద్దలకు హుషారు బిజినెస్ వాళ్ళకు హుషారు. అంతా హుషారే హుషారు..''.

''అయితే, పంచాంగ ముహూర్తం వల్లనే ప్రకృతి మార్పు చెందుతుందంటావా'' అడిగింది రీటా.

''వృద్ధుల్లో అతి వృద్ధుడు మన సూర్యుడు, ముసలివాళ్ళలాగానే ఎండదెబ్బకు తట్టుకోలేక ఒక కన్ను చికిలించి, కంటికి చేతిని అడ్డుపెట్టుకొని, చూసీచూడనట్లు ప్రయాణం చేస్తూ ఉంటాడట. భూ పరిభ్రమణంలో భూమధ్యరేఖ మీదుగా ప్రయాణిస్తూ దక్షిణార్ధ గోళం వైపు మాత్రం బాగా చూస్తూ, ఉత్తరార్ధగోళం వైపు ఉన్న కన్ను చికిలించి ఉండటం, చెయ్యి అడ్డు ఉండటం వల్ల–అమెరికా ఉత్తరార్ధ గోళంలో ఉన్నందువల్ల–ఇంతకాలం చలితో గడగడలాడిపోయాం. అడ్డుపెట్టిన చెయ్యి తొలగించే రోజు మార్చి 21న అని మనపెద్దలు నిర్ణయించారు. అదే అమెరికా పంచాంగ ముహూర్తం'' అని చిలిపిగా నవ్వాడు.

హాస్యమాడినా అసలు సంగతి తప్పక చెబుతాడు రాబర్టు. అతన్నే చూస్తూ ''చెప్పు'' అంది చిన్నపిల్లలా రీటా.

''స్ప్రింగ్ రోజున సూర్యుడు భూమధ్యరేఖను మొదటిసారిగా దాటి ఉత్తరార్ధగోళం వైపు ప్రయాణించబోతున్నాడు.''

అర్థమయినట్లుగా బుర్ర ఊపింది రీటా. ''అయితే అన్నా, మీరు సెయింట్ పాట్రిక్స్ డే వీకెండునుండి కనిపించలేదు. ఏమైపోయారు?''

''సడెన్‌గా మా ఆఫీసువాళ్ళు నన్ను కాంప్‌కు పంపారు. అందుకే నాలుగురోజులూ కనిపించలేదు.''

''మళ్ళీ ఎప్పుడో కనిపించేది?''

''ఒంటరిగా బాధపడే నన్ను పరామర్శచేసే నిన్ను చూస్తుంటే ఎంతో ఆనందంగా వుంది. మళ్ళీ కాంప్ వుంది. ఫూల్స్‌డే అంటే ఏప్రిల్ ఫస్ట్‌కి కనిపిస్తాగా.''అన్నాడు నవ్వుతూ.

అప్పటికే బిల్డింగ్ ముందుకు వచ్చేశారు. మళ్ళీ కలుద్దాం అన్నట్లుగా బై అంటూ వెళ్ళిపోయాడు. నవ్వుకొంటూ బిల్డింగ్‌లోకి నడచింది. రాబర్టు మాటల్నే తలచుకుంటూ. బయటికి వెళ్ళినప్పుడల్లా ఎక్కడో ఒకచోట బిల్డింగ్ ముందుగాని, రోడ్డుమీదగాని, షాపులోగాని అవసరానికి ఆదుకున్నట్లు, అలుపు తీర్చడానికి వచ్చినవాడిలాగానే వస్తాడు. ఒక్కనిముషం అయినా కన్పించి వెళ్తాడు. సర్దాగా నాలుగుమాటలు చెప్పిగాని మాయం అవడం...ఆలోచిస్తూనే చేతిలో వున్న సంచీ కిచెన్‌కౌంటర్‌మీద పెట్టి అందులోనుండి కొబ్బరికాయ తీసి క్లీన్ చేసి కొట్టింది. వాసనచూసి మంచి కొబ్బరికాయే అనుకుంది. చెక్కల్లోనుండి ముక్కలు గ్రైండర్‌లో వేసింది. శామ్యూల్‌కి కొబ్బరిపచ్చడి అంటే ఇష్టం ఇడ్లీలతో. గ్రహించిచెయ్యడమేగాని నోరుతెరచి ఎందుకు అడగడు అని నవ్వుకొని పని ప్రారంభించింది.

గుర్ర్, గుర్ర్ మని గ్రైండరు తిరుగుతూనే ఉంది. రీటా ఆలోచన్లు సాగిపోతూనే ఉన్నాయి. మనిషి ఇంట్లో కుదురుగా వుండలేకపోతుంది. టైమ్ ఎలా గడిపాలో తెలియకుండా వుంది. ఒంటరితనం ఎంత తుంటరిది! మనశ్శాంతిలేకుండా చేస్తుంది. ఎందుకో నాన్నమ్మ జ్ఞాపకం వచ్చింది. ముసలివాళ్ళకు తోడు ముసలివాళ్ళు. తోడేకాదు స్నేహంకూడా. అంటే తాతయ్యలేనితనం ఎప్పుడూ మాటల్లో చెప్పకపోయినా కాలుకాలిన పిల్లిలా సైలెంటు సఫరింగు భరించలేక గాబోలు కథ..కాలక్షేపం..గుడి అంటూ తిరుగుతుండేది. నాన్నమ్మను ఇంట్లో అందరూ ఎందుకలా తిరుగుతావు అని విసుక్కోవడం తలచుకొంటే ఎంతో సిగ్గనిపించింది రీటాకు. నాన్నమ్మ పరిస్థితికి తన పరిస్థితికి పెద్దగా తేడాలేదు. నాన్నమ్మ బయట తిరిగినట్లుగానే, ఉదయం గ్రోసరీ అని, మధ్యాహ్నం శామ్‌కు ఫోనుచేసేదానికంటూ బయట తిరగడం చేస్తూనేవుంది. నాన్నమ్మ స్థితిలో... పోయిన తాతయ్య ఎప్పటికీ తిరిగిరాడు. తన పరిస్థితిలో ఉదయం ఇల్లు వదలిపెట్టిన

శామ్యూల్ ఏ రాత్రికయినా ఇల్లు చేరుతాడు. నాన్నమ్మకు నిరీక్షణం లేదు. .... మనశ్శాంతీ లేదు, ఆనందమూ లేదు ...పాపం...

తిరుగుతున్న మిషను క్యూయింగ్ శబ్దమే ఇస్తుందిగాని తిరగడం లేదని గ్రహించిన రీటా మిషను లాగే మెకానికల్‌గా ఆలోచన లేకుండా రెండు వేళ్ళు జార్‌లో పెట్టింది. మిషన్ బేస్‌కి, బ్లేడుకి మధ్య కొబ్బరిముక్క ఇరుక్కుంది. ఇరుక్కున్న కొబ్బరిముక్కను గట్టిగా నొక్కి ప్రక్కకు తప్పించాలని చూసింది. అంతే, వేళ్ళు చుర్రుమనడం, జార్‌లో ఒక్కసారిగా బయటికి రావడం జరిగాయి. చూస్తుండగానే కొంచెం కొంచెంగా నెత్తురు రావడం ప్రారంభించింది. కట్ అయినచోట బండబారినట్లుగా రీటా బుర్రకూడా బండబారిపోయింది. అబ్బా, అనుకుంటూ రెండవ చేతితో దెబ్బతగిలిన ప్రదేశానికి కొంచెం వెనుకగా పట్టుకొని కూర్చొండిపోయింది.

కొద్ది నిముషాలతరువాత టక్‌టక్‌మంటూ తలుపు తడుతున్న శబ్దం వినిపించింది రీటాకు. శబ్దం విన్న రీటాకు భయం, ఆందోళన కలిగాయి. రీటా అమెరికా వచ్చిన మొదటిరోజు నుండి ఈనాటివరకూ ఎవ్వరూ, ఎప్పుడూ తలుపుతట్టిన పాపాన పోలేదు.

మెల్లగా లేచి పీప్‌హోల్ నుండి చూసింది ఎవరైనదీ. అవతల రాబర్టు. రీటా ఎంతో ఆశ్చర్యపోయింది. తలుపు తీసి అలానే నిలబడిపోయింది."నేనే. లోపలికి రావచ్చునా" అన్నాడు.

దారి తప్పుకుంది. పిలవకుండా రాబర్టు పైకి ఎప్పుడూ రాలేదు. చొరవ చేసుకుని వస్తాడేమోనన్న అన్న బెదురు వున్నమాట నిజమే.డూ వున్నదే. అది నీ భయమే సుమా అన్నట్లుగానే ఉన్నాడు ఇంతకాలము వెళుతున్నప్పుడో, బిల్డింగు ముందుగాని.... అవసరానికి ఆదుకున్నట్లుగానో.. అలుపు తీర్చడానికి వచ్చినవాడిలానో కన్పించి...సర్దాగా నాలుగుమాటలు చెప్పి మాయం అయిపోతాడు. రాబర్టు ఉద్యోగమే, బాగున్నట్లు ఉంది. ఎప్పుడూ ఇంటిదగ్గరనే ఉన్నట్లు ఉంటుంది. శామ్ ఉద్యోగమూ ఉంది. పగలంతా పని... సాయంత్రం చదువు.. రాత్రి ఎప్పుడో నిద్ర. ఉదయం సూర్యోదయంతో మనిషిపనికి వెళ్ళిపోతాడు. కొద్దినిముషాల క్రితమే మాట్లాడిన వ్యక్తి ఇలా ఎందుకు వచ్చినట్లు? తేరుకొని "ఏమిటి ఇలా వచ్చారు?" అంది.

"టెలీపతి అంటే మన మనసులో వున్నది ఇతరులు గ్రహించడంలాంటిది. అలాంటిదే సిక్త్‌సెన్స్. నువ్వు ఆపదలో వున్నావు అని నా మనస్సులో గట్టిగా అనిపించింది. మర్యాద కాకపోయినా, ఆత్రం చంపుకోలేక, ఒక్కసారి నిన్ను చూసి వెళితే మనసు తేలిక అవుతుందని ఇలా వచ్చాను." అన్నాడు.

రీటా ఏమీ అనకముందే నెత్తురు కారుతున్న వేళ్ళను చూసి నేను అనుకున్నదే కరెక్టు. చెయ్యి ఎత్తి పట్టుకో ఇప్పుడే వస్తాను. అని మాయం అయిపోయాడు.

రీటా ఆశ్చర్యంనుండి తేరుకొనేలోపే తిరిగివచ్చాడు. బెటాడైన్ తో వేళ్ళు వాష్ చేసి బ్యాండ్ యెయిడ్ వేశాడు రెండు వేళ్ళకు. అంత డీప్‌గా కట్ కాలేదులే ప్రమాదం లేదులే అన్నాడు.

రీటా నోటిమాటలేకుండా అలానే ఉండిపోయింది. రాబర్టు చుట్టూచూస్తూ ఇదన్నమాట అసలు సంగతి అంటూ బిగుసుకొని ఉన్న గ్రైండర్ బాటమ్ కాప్‌ని లూజ్‌చేసి, ఇరుక్కున్న కొబ్బరిముక్కను బయటికి తీశాడు. గ్రైండర్ ఆన్ చేసి కొబ్బరి గ్రైండ్ చేశాడు.

అలానే చూస్తున్న రీటాతో నేనయితే చక్కగా చెక్క గరిటపెట్టి మిక్స్‌చేస్తానుగాని చెయ్యిపెట్టికాదు అన్నాడు.

కనీసం ఏమికావాలో అన్నది ఆయన చెప్పడు. పద్ధతిగా ఎలా చెయ్యాలో ఈయన చెప్పడు. బాగుంది ఇద్దరి వరస గొణుక్కున్నట్లే గట్టిగానే అంది.

అమెరికా పద్ధతిలో ఇలా చెయ్యి అని ఎవరూ చెప్పరు. అలా చెప్పడం అధికారం చూపించినట్లుగానో, నీకు చేతగాదులే అని చెప్పినట్లుగా ఉంటుంది. ఇన్సల్ట్ చేసినవాడికి గిల్ట్ బాధిస్తుంది. ఇన్సల్ట్ అయిన వాడిని హ్యూమిలియేషన్ బాధిస్తుంది. తానొవ్వక ఇతరుల నొప్పింపక తిరుగువాడు నేర్పరి సుమతీ అని.... అమెరికన్స్‌ని దృష్టిలో పెట్టుకొనే చెప్పాడు.

కాఫీ అని అంటున్నా పనివుంది ... మళ్ళీ ఎప్పుడన్నా అంటూ వెళ్ళిపోయాడు రాబర్టు.

పదహేను నిముషాల క్రితం జరిగిన ఆపదతో, దెబ్బ బాధకు ఏడుపు వస్తే.. రాబర్టు సహాయంచేసి వెళ్ళిన తరువాత జీవితంలో ఒంటరితనానికి, ఏమీ చేసుకోలేని నిస్సహాయతకి రీటాకు ఏడుపు వచ్చింది. అలానే కూర్చుండిపోయింది చాలాసేపు. అలా కూర్చుండిపోయిన పరిస్థితిలో, రాబర్టు చేసిన సహాయానికో.. గారాం చేసేదానికి తన మనిషంటూ లేకపోవడమో గాని రీటా కళ్ళనుండి జలజలా కన్నీళ్ళు కారాయి.

-----

రాత్రి ఇంటికి వచ్చిన శామ్యూల్ రీటా చేతికి బ్యాండ్ యెయిడ్స్ వుండటం చూశాడు. సులువుగా వంటలు చెయ్యొచ్చుగదా! కష్టపడ్డావు. చెయ్యికోసుకొన్నావు అని కాస్త కోపంగా, చిరాకుగా కసిరినట్లు అన్నాడు. ఉద్యోగము, చదువు, సంసారం అన్నింటికీ టైమ్ లేక చెప్పలేని అలసటలో వున్న శామ్ అన్నమాటలకు చురుగ్గా చూసింది నీకోసమేగా నేను దెబ్బతగిలించుకొన్నది అన్నట్లు.

శామ్ నిట్టూర్పుతూ "కారు వున్నవాడికి టిక్కెట్లు తప్పవు. అమెరికాలో టాక్సెస్ తప్పవు... (జీవిత) యుద్ధం చేసేవాళ్ళకు గాయాలు తప్పవు. భయం.. ఆందోళన మనిషిని ఆలోచింపజేయనివ్వవు. ఆపద అనుకొన్న క్షణంలో 911ని పిలవాలి తెలిసిందా? మన ఇంట్లో ఫోన్ లేకపోవడం బాగోలేదు. ఈ సమ్మర్ చదువులో ఒక మెట్టు పైకి ఎక్కితే, కనీస అవసరం అయిన ఫోన్ అయినా వేయించుకుందాం" అన్నాడు బాధగా.

ప్రాబ్లమ్ – దానికి సొల్యూషన్. మిషను తిరగలేదు. దాన్ని బాగుచేయించు. ప్రమాదం జరిగింది. 911ని పిలువు. మిషన్స్‌కి ఫీలింగ్సు వుండవు. మరి మనుష్యులకో? సూర్యుడు, చంద్రుడు ఎంతోవెలుగునిచ్చిన ఒంటరివారే. మనిషికూడా అంతేనా? ప్రేమగా దగ్గరకు తీసుకొని సానుభూతితో మనసు చల్లగా చేస్తాడని ఎదురు చూసిన రీటా మనసు చెప్పలేని బాధతో మూలిగింది. జీవితం మీద ఒక రకమైన విరక్తిభావం కలిగింది... మౌనంగా వుండిపోయింది............(సశేషం)

## స్వప్నభంగం - 17వ పేజీ తరువాయి

"ఆ ( - నల్లని ఈ ఇంట్లో తెల్లని నేను , నీలాకాశంలోని చందమామలా కూడా వున్నాను - నీలి కొలనులో వెన్నముద్ద లాంటి హంసలా కూడా వున్నాను."

శ్రీనాథుడు మహానంద భరితుడైనాడు.

" తాయారూ! ఇప్పుడు నువ్వు నా భార్యవనిపించుకున్నావు - ధన్యుణ్ణి నేను ధన్యుణ్ణి.

(ఇంకా వుంది)





నవరస నటనా సార్వభౌమ

# శ్రీ కైకాల సత్యనారాయణ

గారితో ఇంటర్వ్యూ - చిలుముల శాంతికుమార్, ఓరుగంటి వేణు, జననీ కృష్ణ.

ప్రముఖ నటుడు, మాజీ పార్లమెంట్ సభ్యుడు శ్రీ కైకాల సత్యనారాయణ గారితో ఇటీవల తె.క.స. ముచ్చటించింది. ఆ సందర్భంగా పలు అంశాలపై ఆయన వెలిబుచ్చిన అభిప్రాయాలను, ఆయన సినీ జీవిత విషయాలను, తెలుగు జ్యోతి పాఠకులకై ప్రత్యేకంగా పొందుపరుస్తున్నాం.

- ఆయన ఇప్పటివరకూ 754 చిత్రాల్లో నటించి, అత్యధిక తెలుగు చిత్రాలు నటించినసినీనటుడయ్యారు.
- ఆయన నటించిన మొదటి చిత్రం సిపాయి కూతురు. విడుదలయిన చివరి చిత్రం సమర సింహారెడ్డి. విడుదలకు సిద్ధంగా ఉన్న చిత్రం బొబ్బిలి వంశం.
- స్వర్గీయ రామారావు గారితో కలిసి 101 చిత్రాల్లో నటించారు.
- నిర్మాతగా నారాయణ ఫిలిం బానరుపై, రమా ఫిలిం బానరుపై రామారావు, అక్కినేని, శోభబాబు, కృష్ణ, చిరంజీవి మొదలైన ప్రముఖ నటులతో గజ దొంగ, ఇద్దరు దొంగలు, అడవి రాజా, మామా అల్లుళ్ళ సవాల్, బంగారు కుటుంబం, ముద్దుల మొగుడు వంటి అన్నిరకాల ప్రేక్షకులు మెచ్చే ఎన్నో మంచి చిత్రాలు నిర్మించారు.
- ఆయన నిర్మించిన కొదమ సింహం సినిమా, Treasure Hunt గా ఆంగ్ల భాషలోకి అనువదింపబడింది.

*ప్ర: ముందుగా .. మీ జననీ, జన్మభూమి.. తదితర వివరాలు చెబుతారా?*

జ: మా తల్లిగారు, సీతారాములమ్మ. తండ్రి లక్ష్మీనారాయణ. పుట్టింది కృష్ణా జిల్లా, గుడివాడ తాలూకా, కౌతవరం (కౌత్రం) గ్రామం. మా నాన్న గారు టింబర్ డిపో లో క్లర్క్ గా పని చేసేవారు. నేను బి.ఏ. వరకు చదివాను.

*ప్ర: మీ నట జీవితానికి ప్రేరణ కలిగించిన వ్యక్తి ఎవరు?*

జ: మానవ శరీరం అణువులతో కూడుకున్నది. ఈ 'అణు' బంధాలలో, కొందరు సంగీతంలో, కొందరు క్రీడల్లో మరికొందరు నటనలో.. ఇలా పలు రంగాల్లో రాణిస్తుంటారు. ప్రత్యేకంగా ఒకరి ప్రేరణే కారణమని చెప్పలేము.

*ప్ర: మీ తొలి రంగస్థల ప్రదర్శన ఏది? ఎప్పుడు జరిగింది?*

జ: తొలి రంగస్థల ప్రదర్శన - పల్లె పడుచు. అది సుమారు 1950 ప్రాంతంలో ప్రదర్శించటం జరిగింది.

*ప్ర: మీరు వెయ్యాలనుకొని అవకాశం లభించని పాత్ర యేమైనా ఉందా?*

జ: అన్ని రకాల పాత్రలూ వేసేశాను. నవరసాలూ గల పాత్రలను పోషించి 'నవరస నటనా సార్వభౌమ' బిరుదును పొందాను.

*ప్ర: రాను రాను సినిమాల్లో శృంగారం శృతి మించుతోందనడంలో సందేహం లేదు. దీనికి కారణం మీ దృష్టిలో ప్రేక్షకులా లేక దర్శక నిర్మాతలా?*

జ: ప్రస్తుతం వస్తున్న సినిమాల్లో అశ్లీలత పాలు ఎక్కువ ఉన్నమాట వాస్తవం. అందుకు బాధగానే ఉంది. అయితే ఈ సమస్య చెట్టు ముందా విత్తు ముందా అన్న సమస్య లాంటిది. ఏ నిర్మాతయినా లాభాలనాశించే సినిమా తీస్తాడు. ప్రేక్షకులు ఏ రకమైన సినిమాలనెక్కువ ఆదరిస్తే అటువంటి సినిమాలు తీస్తామని వారంటారు. అటువంటి సినిమాలు తీస్తేనేకదా మేం చూసేది అని ప్రేక్షకులంటారు. అందుకని ఇదొక వలయంలాంటిది. ఒకరే బాధ్యులని నేనను.

*ప్ర: ఇప్పటి పరిస్థితులలో తెలుగు ప్రేక్షకులకోసం ఎటువంటి సినిమాలు ముఖ్యం? హాస్యమా? లేక సందేశాత్మకమా?*

జ: నేను వ్యక్తిగతంగా హాస్యాన్ని ఎక్కువ అభిమానిస్తాను. సరదాగా నవ్వుకునే సినిమాలు చాలా ముఖ్యం. కానీ సమాజానికి మంచిని బోధించే సందేశాత్మక చిత్రాలూ అవసరమే. అందుకని, సందేశాత్మకమైన హాస్య చిత్రాలు కావాలంటాను.

*ప్ర: పాశ్చాత్య సినిమాల నుండి మన తెలుగు సినిమాలు గ్రహించవలసిన అంశాలేమిటి? వదిలేయవలసిన అంశాలేమిటి?*

జ: పాశ్చాత్య సినిమాల నుండి అన్నీ వదిలెయ్యొచ్చు. latest techniques అంటారు గానీ, అవి చాలా expensive. పైగా అవి talent ని చంపేస్తాయి. ఏ రకంగా చూసినా మన సినిమాలే బాగుంటాయి

*ప్ర: ఆస్కార్ అవార్డుల స్థాయికి మన చిత్రాలు ఎదగడం లేదని కొందరి అభిప్రాయమైతే, వాటిల్లోనూ రాజకీయాలని మరి కొందరి అభిప్రాయం. మరి మీ అభిప్రాయమేమిటి? అలాగే మన సినిమాలకి ఆస్కార్ స్థాయి గుర్తింపు రావాలంటే ఏం చేయాలి?*

జ: ఇవాళ రేపు అన్నీ రాజకీయమే. శాంతారాం తీసిన - 'దో ఆంఖే బారా హాథ్' వంటి మన చిత్రాలుకొన్ని ఆస్కార్ స్థాయికి ఏమాత్రం తీసిపోవు. హాలీవుడ్ వారు ఎక్కువ ఖర్చు పెట్టవచ్చు. దానిపై కొంత ఆధారపడి ఉంటుంది. ఖర్చుపెట్టగల స్తోమతలో మనవారు బాగా తీస్తున్నారు. ఉదాహరణకు కమల్ హాసన్నటించిన అపూర్వ సహోదరులు ఆస్కార్ స్థాయి కేం తీసిపోదు. ఇక గుర్తింపు రావడమంటారా.. అమెరికా దేశంలో వీరిది వరల్డ్ వైడ్ పబ్లిసిటీ. అన్ని ఫెసిలిటీస్ ఉన్నాయి. వీరు చిత్రీకరించిన టెన్ కమాండ్మెంట్స్ లో ఏరు పాయలా విడిపోవడం

పబ్లిసిటీ మూలంగా ఎంతో పేరు పొందింది. దీనిని మనవారు వసు దేవుడు ఏటిని దాటే సన్నివేశంలో ఎప్పుడో చూపారు.

*ప్ర: పాత సినిమాలతో పోలిస్తే క్రొత్త సినిమాల్లో మెరుగుపడిన అంశం ఏమైనా ఉందా? ఉంటే అదేమిటి?*

జ: అన్నివిధాలా క్రొత్త సినిమాలు పడిపోయాయి. నటనలో గాని, సిన్సి యారిటీ లోగాని, తపనలో గాని, అన్నివిధాలా పాత సినిమాలే బెటర్.

*ప్ర: నేటి సినిమాల్లో పాశ్చాత్య దేశాలను, అయితే స్వర్గధామాలంటూ ఆకాశానికి ఎత్తేస్తారు లేదా సంస్కృతీరాహిత్య ప్రదేశాలంటూ పాతాళానికి తోస్తారు. వాస్తవాలను ఎవ్వరూ సరిగ్గా చిత్రీకరించడంలేదనడంలో మీ అభిప్రాయమేమిటి?*

జ: అలా చూపించాలని ఎవరూ చూపించరు. అది తీసుకున్న సబ్ జెక్ట్‌ని బట్టి ఉంటుంది. ఉదాహరణకు సత్యజిత్‌రే 'పథేర్ పాంచాలీ' సినిమాలో మన దేశాన్ని బీద దేశంగా చూపించి ముందు విమర్శలకు గురైనా, తరు వాత ప్రపంచ ఖ్యాతిని ఆర్జించారు.

*ప్ర: నేటి సినీ రంగానికి ప్రభుత్వ సహకారం ఎంతవరకు ఉంది? ఇంకా ఆవశ్యకత ఉన్నదా?*

జ: ప్రభుత్వ సహకారం ఉందంటారు గానీ ఏమీ లేదండి. ప్రభుత్వం పెట్టే ఆంక్షలవల్ల న్యాయం జరగడంలేదని నా అభిప్రాయం. మంచి లొకేషన్స్‌లో షూట్ చేయలేకపోతున్నాము. 80 శాతం రాష్ట్రంలో చేస్తేనే ప్రభుత్వం సబ్సిడి ఇస్తుంది. ఈ విధమైన ఆంక్షలు పెట్టడం వలన హృదయపూర్వకంగా సినిమా చేయలేకపోతున్నాము. అందుకని హద్దులు పెట్టగూడదు. ఎక్కడ తీసినా, మంచి సినిమాకి రాయితీలు ఇస్తామని చెప్పాలి. అది క్వాలిటీ పెంచడానికి దోహదపడుతుంది.

*ప్ర: సినిమాల్లో నటించాలనే కుతూహలం చాలామందికి ఉంటుంది. అటువంటివారికి మీరిచ్చే సలహా ఏమిటి?*

జ: కుతూహలం ఉంటేనే చాలదు. అందుకు పనికొస్తామా అని ఆత్మ పరిశోధన చేసుకోవాలి. పనికొస్తే, ఏ టైప్ రోల్‌కి పనికొస్తాం? ఆహార్యం, వాచకం, నటన, వీటన్నిటికీ సరిపోతామా అని చూసుకోవాలి. అన్నింటినీ మించి కృషి ముఖ్యం. ఏదైనా కృషిమీదే ఆధారపడి ఉంటుంది. ఇన్నర్ టాలెంట్ తో బాటు తపన కూడా ఉండాలి.

*ప్ర: రంగస్థల కళాకారులపై కళలపై మీ అభిప్రాయమేమిటి? ఆ కళాకారు లకు మీరిచ్చే సలహా ఏమిటి?*

జ: నిజం చెప్పాలంటే వారే నిస్వార్థమైన కళాకారులు. అనాదిగా వారు నష్ట పోయిన వారేగాని, లాభపడ్డవారు కాదు. ప్రస్తుతం ఉన్న రంగస్థల కళాకా రుల దృష్టి అంతా సినిమా రంగం మీదే ఉంది. అది మంచిది కాదు.

*ప్ర: మన నాటకరంగం వృద్ధిలోకి రావాలంటే ఏం చేయాలి?*

జ: సినిమాకి ఏవిధంగా నైతే ఉందో, అదేరకంగా నాటకాలకు కూడా సబ్సిడీలు ఇవ్వాలి. ఏమిచేస్తే వారికి ఉపయోగపడుతుందో గ్రహించి ఆ సదుపాయాలు కలుగజేస్తే బాగుంటుంది.

*ప్ర: అమెరికా జీవన విధానం మీరు గమనిస్తున్నారు గదా. మన భారతీయ జీవన విధానంతో పోలిస్తే మీకు ఇక్కడ నచ్చినదేమిటి? నచ్చనిదేమిటి? ఎందుచేత?*

జ: అమెరికాలో అమెరికన్స్, వారి జీవన విధానాలు, సంస్కృతులకనుగు ణంగా లక్షణంగానే ఉన్నారు. అమెరికాలో నివసిస్తున్న భారతీయుల జీవన విధానం నాకు నచ్చదు. నిజం చెప్పాలంటే, I hate this life ఈ ఒక్క విషయంపైనే అరగంట పైగా చెప్పగలను. అవన్నీ నిజమని మీరూ ఒప్పుకుంటారు. ఒక్క మాటలో చెప్పాలంటే మీరు ఏ జన్మలో ఏ పాపం చేసుకోవడం వల్లనో మీరు ఇలా బ్రతుకవలసి వస్తోందంటాను.

*ప్ర: ఏదైనా ఒక లలిత కళ మనిషికి ఏరకంగా ఉపయోగపడుతుం దంటారు?*

జ: కళలున్న చోటే ప్రాంతం కళకళ లాడుతుందని మన పెద్దలు చెప్పారు. రోజూ ఒకే కూర తినలేం కదా! మన పనులతో బాటుగా ఎక్స్‌ట్రా కరికులర్ ఆక్టివిటీస్ ఉండాలి. మనిషికి డీవియేషన్‌కావాలి లేక పోతే లైఫ్ మొనాటొనస్ అయిపోతుంది.

*ప్ర: ప్రతీ వ్యక్తి వెనుక ఒక స్త్రీ ఉంటుందంటారు. మీ వెనుక అలా ఎవరైనా ఉన్నారా?*

జ: ఆ మాటకి నేనొప్పుకోను. అది కేవలం నానుడి మాత్రమే. ఐతే మీకైనా కర్మ యోగం ఉండాలి. లేదా కుటుంబంలో భార్యా పిల్లలకో ఎవరికైనా ఉండాలి. భార్యగా తన సపోర్ట్ ఉండడం పూర్తిగా వేరు విషయం.

*ప్ర: నేటి కాలంలో సినిమా నటులందరూ రాజకీయాల్లో ప్రవేశిస్తున్నారు గదా. మరి అది కళా సేవ కంటే ప్రజాసేవ ముఖ్యమనా లేక సినిమాల్లో కంటే అక్కడే డబ్బులు ఎక్కువ వస్తాయనా?*

జ: నేను రాజకీయాల్లోనికి ప్రవేశించడానికి కారణం - రామారావు గారు. పేదవారికోసం తినడానికి పట్టెడన్నం, కట్టడానికి బట్ట, ఉండటానికి ఇల్లు అందజేసే ధ్యేయంతో ఆయన తెలుగుదేశం పార్టీని స్థాపించి తొమ్మిది నెల ల్లో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసారు. అప్పుడే ఆయన నన్ను ప్రజాసేవకై పిలి చారు. కానీ బాధ్యతల కారణంగా ఆయన ఆహ్వానాన్ని మన్నించలేక పోయాను. నా బాధ్యతలన్నీ తీరాక చంద్రబాబునాయుడి గారి ఆహ్వానం పై రాజకీయాల్లోకి ప్రవేశించాను. కాబట్టి, ఈ రాజకీయ ప్రవేశం రామా రావు గారి స్ఫూర్తి మాత్రమే గాని డబ్బుకోసం కాదు.

*ప్ర: మీ జీవితంలో ఇప్పటి వరకూ గ్రేటెస్ట్ ఆచివ్‌మెంట్ ఏమిటి?*

జ: ఏమీ ఆచివ్ చేసానని అనుకోవడం లేదు. జీవితంలో ఏదైతే జరగాలని ఉంటుందో అదే జరుగుతుందని నా అభిప్రాయం.

*ప్ర: ప్రవాసాంధ్ర ప్రజలకు మీరిచ్చే సలహా ఏమిటి?*

జ: మన దేశానికి కూడా మీరు సహాయపడండి. మీ టాలెంట్స్ మన దేశ అభివృద్ధి కోసం కూడా వెచ్చించండి. వచ్చినందుకు కొంతకాలం ఉండి డబ్బు సంపాదించుకోండి. శాశ్వతంగా ఇక్కడే ఉండిపోవద్దు.

**PROVIDING SPECIALIZED PEDIATRIC PERSONAL CARE OF INFANTS, CHILDREN AND ADOLESCENTS FOR OVER 15 YEARS**

# DR. VIJAYA RADHAKRISHNA MD. FAAP

**Board Certified Pediatrician and Associate Professor Of Pediatrics at UMDNJ**
**Actively teaching medical, PA students and Pediatric residents**

**Children with disorders including asthma, hyperactivity and attention deficits, childhood nutrition, receive utmost care and counseling. Registered nurses offering online telephone advice during office hours. Also provide Free Prenatal pediatric counseling for expectant parents.**

Dr. VAIDEHI JONNA HAS SPECIAL TRAINING IN ADOLESECENT GYNECOLOGY

*Dedicated & Experienced Associates*

**DR. KALPANA REDDY KONDA & DR. VAIDEHI JONNA**

*Admission Privileges as Senior Pediatrician at Four Hospitals*

| | |
|---|---|
| NEW BRUNSWICK: | RWJH AND ST PETER'S UNIVERSITY HOSPITALS |
| EDISON: | JOHN F KENNEDY MEDICAL CENTER |
| PLAINFIELD : | MUHLENBERG REGIONAL MEDICAL CENTER |

*We Accept Over 20 Health Care Insurance Plans*
*Two Fully Modernized Offices with State of Art Diagnostic Equipment and Computers*

**155 Stelton Road**
**Piscataway, NJ 08854**

**(732) 752-8442**

**2 D Auer Court**
**Willamsburg Commons**
**East Brunswick NJ 08816**
**(732) 390 -7552**

*Monday - Saturday (Day and evening Hours)*
*Separate waiting Room for sick and well care*
*Best of all we communicate in Indian languages*

## బొట్టు

– సాయిలక్ష్మి, Hamilton, OH

బొట్టుకు ప్రపంచమంత నుదురునిచ్చావు
బోలెడు వంకరటింకర రాతలు రాశావు
ఎంత పెద్దబొట్టుతో దాచిపెట్టినా
ఇంత రాతలని మార్చలేదు తరతరాలుగా.

నల్లని కస్తూరి తిలకం నుదుటపెట్టి
అమ్మ తామసానికి ఎదురీదమని
కరుణ, జాలి ప్రేమలు రంగరించి
చాదుగ పెట్టె, దిష్టిచుక్క పెట్టె.

అమ్మకొంగు దాగి, అమ్మ బాటనడచి
తామసాంధులను ఎదురిస్తూ
ఆలిచిప్ప కళ్ళ చిలికిన కరుణతో
గుప్పెట మనసున కురిసిన ప్రేమతో
మాయామోహజాలంలో చిక్కెను కన్నెయై.

ఎర్రబొట్టు నుదుటబెట్టె
ఎర్రటి సూరీడులాటివాడు
రజోగుణానికి నాందిజేశాడు
సృష్టికై, స్వర్గానికి నిచ్చెనలు వేశాడు

ఎప్పుడు ఎర్రగా ఉంటాడో తెలియక
తేలికగా రంగు మార్చే సూరీడుకు
తలవంచి, ఒదిగి ఒదిగి
వంకరటింకరగా నడిచే నేను
సృష్టికే కాక త్రిశంకుస్వర్గానికి దగ్గరయ్యా!

ఎర్ర బొట్టుతో ఎన్నో బొట్టులు కడుపున పండి
ఎర్రని ఇంకో సూరీడుదయించే
నిమిత్తమాత్రులైన సూర్యచేష్టలకు
చిన్నారుల చిత్రమైన నడకలకు
నిలువలేక, పరువెత్తలేక పడిపోతిని.
నుదుటరాతలన్ని చిందరవందలై
బొప్పికట్టె, నుదుట మచ్చపడె
మచ్చున్న చందమామవోలి
పెద్ద బొట్టు పెడితిని వనితనై!

''అహం'' భావనతో అతివనై
''కలం'' అనే త్రిశూలంతో
మనిషాసురుల దాడుల నణచ
విజృంభించితిని పెద్దరక్తపు బొట్టుతో
కుంకుమబొట్టుతో బిందురూపశక్తినై!

తరతరాల తలరాతలను మార్చే
తరుణీమణులు తలలెత్తిరి!
నారీనదము కదలె! పరాశక్తులు కదలె!
బొట్టునే కాదనిరి!
కడలి అంచున చేరిన బిందువునే
కదిలె తరతరాల తరంగాలతో
ఎగిరెగిరి పడితిని కార్యచేష్టలకు
నురగలాటి తెల్లని విభూతి బొట్టుతో
(ఇది సబలలకు అంకితము)

కడలి అంచున చేరిన బిందువునై
కదిలే తరతరాల తరంగాలతో
నివ్వెరపోతిని, నురగనైతిని!
తెల్లబొట్టుపెట్టితి! విభూతిబొట్టు పెట్టితిని!
సూర్యచేష్టలకు ఊపిరినైతిని!
ఎంత పెద్దబొట్టు పెట్టినా, బొట్టు
రాతలని మార్చలేదు తరతరాలుగా!
(ఇది అబలలకు అంకితము)


***LAW OFFICES OF***

## JAYSHREE J. PATEL

Immigration Matters, Immigrant & Non-Immigrant Visas,
Permanent Residence Green Card,
H1 B, F-1, L-1, Labor Certificate, O&P, J-1 Visas

**Real Estate, Closings- Residential & Commercial**

*Our clients inlcude Business Houses, Individuals, Software Companies & Educational Institutions.*

**WE GUARANTEE YOU BEST RATES, PROMPT & EFFICIENT SERVICE**

Call: (732) 404-4051, Fax: (732) 404-4054,
Email: Jayshree10@yahoo.com

1430 Oak Tree Road, Iselin, NJ 08830

# The Advantages of Professional Money Management

*Investment Consulting Services*

Now, individual and small retirement plan investors with assets of $100,000 or more can take advantage of Dean Witter's **Investment Consulting Services**. Our programs offer you professional money management with the same benefits afforded to institutional investors.

Whether you are an individual investor or the administrator of a trust or employee benefit plan, contact us to find out more.

*ViJAY GAVINI*
*Account Executive, Investments*

*(800) 347-5018* DEAN WITTER

© 1997 Dean Witter Reynolds Inc. Member SIPC

తెలుగు వారికి ప్రత్యేకంగా
తెలుగులోనే సంప్రదింపులు

# TASNEEM, M.D.,

PEDIATRICS

Infants, Children and Adolescents

**Office Hours By Appointment**

**136-30 Sanford Avenue, Suite B**
**Flushing, NY 11355**

**(718) 358-3100**




- 22 kt. GOLD SETS

EXCLUSIVELY DESIGNED With.
- Precious & Semi Precious Stones
- Ear Rings, Rings, Bangles,
- Bracelets, Pendants, etc.
- Both South & North Indian Designs.

24 kt. GOLD BANGLES,
- CHAINS, COINS etc.
- PEARLS • CORAL
- JADE • GARNET
- CRYSTALS etc.

- FASHION JEWELRY SETS
(Gold Plated) In Semi Precious Stones, For All Occasions.

## CORAL & JADE NOVELTY INC.

80-35 159th STREET, JAMAICA N.Y. 11432
CALL SHANTA BHAT • 718-591-5154

# MEDICAL STUDENT COMMENCEMENT SPEECH

## Vasudha L. Bhavaraju, Class of 1999

Thank you Dr. Evarts. Good afternoon honored guests, faculty, family, friends, and the Class of 1999.

French philosopher Emile Durkheim described a quality of human nature known as *dualism*. He saw humans as a combination of two opposing sides, one that is concrete and rational, and the other that is emotional and sensory; we all live our lives in a struggle to resolve this duality. Upon entering medical school, I soon discovered that the field of medicine essentially embodies the concept of dualism, with its paradox of raw scientific fact and pure instinct. I noticed that while symptoms and lab results fell into systematic categories, there was rarely a neat algorithm we were taught to treat an elderly man who needed someone to talk to, a woman who lived in fear of her husband, or a teenage boy in distress over his changing voice.

Our individual attempts to resolve this dualism commenced at first year orientation, which brought together this eclectic group of individuals you see before you, from Hershey to Hawaii, from Ghana to Germany. We worked in law and religion and taught ballroom dancing and kayaking in our past lives. We came alone or with families and for a dozen different reasons, were ready and eager to absorb all that was enclosed in biochemical cycles and human physiology. And of course, there was Gross Anatomy, where I could not fathom how every single body part, even empty spaces, had names. But for a moment back then, I wondered what it would be like to someday have one of those spaces named after me: "the canal of Bhavaraju." This course, however, also served as our first confrontation with Durkheim's dualism, as it enabled us to connect a physical being with his or her real life existence; as we realized that the greatest gift a person can give is a donation of themselves to further the knowledge of students who will ultimately treat humankind.

I referred to myself in my second year as the ultimate scientist, and a time when the study of medicine had completely taken over my way of thinking. In a quiet room I became hyperaware of my own heart beating and my pattern of respiration. I became a compulsive hand-washer and I affectionately diagnosed my family members with personality disorders. I also saw this year as the end of my innocence that had once existed as a result of my medical ignorance. I told my mother that nowhere in the medical literature is it cited that you can catch pneumonia from going outside without a coat, and I informed the little neighbor boy that if he crossed his eyes, it was neurologically impossible for his face to freeze that way.

In the whirlwind of technical prose in the classroom, a new approach was emerging as a way for us to educate ourselves. We found one way to tackle the dualism in medicine involved taking the time to notice people of all kinds and recognizing their personal struggles, cultural and religious beliefs, and everything else intangible that affects their physical state. Our classmates founded and worked in organizations such as Medicine Without Borders, Students for Choice, and various interest groups where we planned trips to soup kitchens and programs that built houses for the homeless. We taught local school kids about drugs and safety and focused on women's health concerns. Within this entire framework, we learned that once knowledge of the "inner" person was in place, the scientific knowledge would methodically ease its way in.

Third and fourth years, the clinical years, was when I donned my (short) white coat, loaded up my pockets with books and tools, and just like Dr. Quinn Medicine Woman and George Clooney, I too was going to save the world. I discovered quickly enough, however, that as a medical student, I could do little right. I cut my sutures too long or too short, spent hours writing up an admission note on a patient who was discharged before I was done, and was once actually accused of wheeling a bed down the hallway incorrectly. I learned to use new words like "scut" and to rattle off new phrases like “Patient’s head is normocephalic and atraumatic.” Which, incidentally, is the technical term for “Patient’s head is round without any dents.” I also mastered the efficiency of time when my alarm would go off at 4:15 AM and I could be out the door at 4:22 and in the hospital at 4:30. Unfortunately, if one thing went wrong along the way, such as my shoe coming untied, my entire schedule was completely thrown off.

These years, however, also presented us with scientific challenges alongside a spectrum of emotional involvement. On hospital floors we combined intricate diagnostic skills and procedures while dealing with patients and their families in crisis. We delivered babies and performed well-child checks, and we determined courses of palliation for the dying. All this within the settings of the Hershey Medical Center, Lehigh Valley Hospital, Reading, York, Cleveland, and the many community offices, with colleagues who served as our mentors, our teachers, and our friends, while phasing in and out of our daily routines dropping moments of clarity as we grasped what we could and forged on. It is because of all those outside influences and our own intrinsic drive, that we have made it to Founder’s Hall today.

I realize that it is not realistic to force time into neat little packets like four years, but a graduation almost requires us to do just that. I invite you all now to reflect upon how the other parts of your lives, those beyond our small existences at the Penn State College of Medicine, have changed over the past four years. Close ones you have lost who should have been with you on this day. Close ones you've "gained" - a partner or a child, someone you never dreamed would be here with you on this day. And finally, those innumerable changes within yourselves.

I have often thought of our class as a unique composition of motivations, interactions, and energies. We studied and played and existed together for four years, formulating some wonderful friendships in the process. I charge you to take every experience, from that fleeting moment of clarity to the times of frustration, along with you to the next phase; I believe they will all be worth something as we set off to practice our respective crafts. And finally, don't let them intimidate you out there: because if you can ride the Hersheypark Great Bear Roller Coaster without fear, navigate your way around the University Manor apartment complex, and figure out which stairways in the medical center lead to locked doors, I think you can handle the dualism between the rational and the emotional and all else that you may encounter in the process.

And so soon-to-be-Doctors of the Class of 1999, Best of Luck. ... Vasudha Bhavaraju

# Empowerment of women in A.P., India

–Malladi Subbamma, Social Worker, AP, India

Empowerment of Women in A.P., India అనే ఈ శీర్షిక క్రింద ఈనాడు ఇక్కడి తెలుగు కళా సమితి ఒక చర్చా వేదికను జరపటం ముదావహం. ఈ సమితి అధ్యక్షులు డా. జనని కృష్ణగారు తదితర కార్యకర్తలు ఈ Educational seminar కు నన్ను ఆహ్వానించి నాకీ అవకాశాన్ని ఇచ్చినందులకు కార్యకర్తలకు, సభకు విచ్చేసిన ఆహ్వానితులకు నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. మీరంతా నా కంటే ఎంతో విద్యావంతులని, సంఘ సేవకులని, సంస్కర్తలని, మేధావులని, మీకన్న నేను గొప్పదాన్ని కానని నాకు తెలుసు. అయినా నేను గత 40 ఏళ్ళగా మహిళాభ్యుదయానికై పాటు పడుతున్న ఫుల్‌టైం కార్యకర్తను కనుక మీతో కొన్ని విషయాలు ముచ్చటించ గల స్తోమత వున్నదని భావిస్తున్నాను.

స్త్రీలకు అధికారం కావాలి అన్నప్పుడు, ఇప్పుడు లేదనే విషయం వేరే చెప్పవల్సిన పని లేదు. అధికారం అంటే అదేదో పురుషులపై ధ్వజమెత్తడం అనే అనుమానం మీకొద్దు. స్త్రీలు, పురుషులు కలసి సహజీవనం చెయ్యాలని, ఎవరిపై ఎవరూ అధికారం చలాయించ రాదని, సాంఘిక, ఆర్థిక, రాజకీయాలతో కుటుంబంలో సమానస్థాయి, హోదాలతో జీవిత రంగాన్ని సాధించాలనేదే ఆ పదం యొక్క భావం. అదే ఈ 20 వ శతాబ్దపు కోరిక.

స్త్రీలకు అధికారం ఎప్పుడు, ఎక్కడ, ఏ ఏ రంగాలలో కావాలి అనేదొక మౌలిక ప్రశ్న. ఆ దృష్టితో ఆలోచిస్తే భారత స్త్రీలు ముఖ్యంగా ఆంధ్ర స్త్రీల ఆర్థిక, సాంఘిక, రాజకీయ, సాంస్కృతిక, కౌటుంబిక పరిస్థితిని గురించి, వారి స్థాయి, హోదాలను చర్చించక తప్పదు. అప్పుడే భవిష్యత్ మహిళ స్వేచ్ఛ, సమానత్వం, అధికారం, హక్కులు మనకు దృగ్గోచర మవుతాయి. పట్టుదలతో ముందడుగు వెయ్యగలం.

భారతదేశ జనాభా దరిదాపు 100 కోట్లయింది. అలాగే ఆంధ్ర ప్రదేశ్ జనాభా 7 కోట్లు, అందులో సగం మంది స్త్రీలున్నారు. 50 ఏళ్ళ దేశ స్వాతంత్ర్యానంతరం ఆంధ్ర స్త్రీల విద్య కేవలం 40 శాతం కూడా లేదు. దేశంలో ఇంకా అందరికీ సరిపడ్డ తిండి, గుడ్డ, వసతి, విద్య, వైద్యం, ఉద్యోగాలు లభించడం లేదు. అదికాక మూఢ విశ్వాసాలు చాలా హెచ్చు స్థాయితో వుంటాయి. శాస్త్రీయ దృక్పథం 2 శాతం కన్నా లేదు. అందువల్లనే స్త్రీలలో అవిద్య, అజ్ఞానం పెరిగి, పిల్లలు, భర్త, కుటుంబం ఇంటి చాకిరీకి పరిమితమైన స్త్రీలు స్వేచ్ఛా, సమానత్వం, హక్కులు గురించి ఆలోచించరు. చట్టాల్లో, రాజ్యాంగంలో వున్న హక్కులు 99 శాతం అనుభవించటం లేదు. అందువల్లే పరిపాలనాది కీలక స్థానాలన్నీ పురుషుల కైవసమయ్యాయి. ఇంకా తర తరాల భావదాస్యం వారిలో జీర్ణమై పురుషుడికన్నా తాము తక్కువ, రెండవ శ్రేణి వ్యక్తులమనే భావనతో రాజకీయాలంటేనే స్త్రీలకు ఎలర్జీ కనుక ప్రస్తుతం వారి స్టేటస్సు, పొజిషన్, పరిశీలించి, కారణాలనన్వేషించి ఆయా రంగాల్లో కుటుంబ, రాజకీయ, సాంఘిక, ఆర్థిక, సాంస్కృతిక అధికారాలు ఎలా సాధించాలో అన్వేషిద్దాం.

**కుటుంబం:** అమ్మాయి పుట్టుటే అరిష్టదాయకమని అథర్వణ వేదంలో రాశారు (B.C. 4000) అబ్బాయి అయితే కుటుంబపు పేరు ప్రతిష్టలు, వంశాభివృద్ధి చేస్తాడనే భావం ఇంకా పోలేదు. అందువల్లే పూర్వం ఆడపిల్ల పుట్టగానే చంపేవారు. అలా పోగా మిగిలిన అమ్మాయిల్ని హీనంగా పెంచటం, విద్య వివేకాలకు, ఉద్యోగాలకు దూరం చేసి ఇంత కట్నం ఇచ్చి కన్యాదానం చేస్తారు. ఆపైన భర్త ఆజ్ఞలను ఆమె శిరసావహించాలి. "న స్త్రీ స్వాతంత్ర్య మర్హతి" అన్నట్లు మొదట తండ్రి, తరువాత భర్త, ఆపైన మగ బిడ్డల అదుపులో ఆమె జీవితాంతం ఏదో మగ దిక్కు తోడు ఆమెకుండాలి. ఇక బాధించే భర్తలు, హింసలు పెట్టే భర్తలు, కట్నాలకోసం చంపేవారు, మళ్ళీ పెళ్ళాడేవారు లెక్కకు మిక్కుటంగా వుంటున్నారు. నేను 20 ఏళ్ళగా ఒక ఫామిలీ కౌన్సిలింగ్ నడుపుతున్నాను కనుక నాకు వివరాలు బాగా తెలుసు.

**కుటుంబ హింస:** పెళ్ళి కాగానే ఆమె అత్తింటి వారి కందరికీ సేవ చెయ్యాలి. మగ బిడ్డను కనకపోతే భర్త మళ్ళీ పెళ్ళాడిన కేసులెన్నో నేను చూసాను. అత్త మామల ఆరళ్ళు, భర్తల బాధలు భరించ లేక ఎందరో అమ్మాయిలు ఆత్మాహుతి చేసుకుంటారు లేదా భర్తలే చంపి వాటిని ఆత్మహత్యలుగా మలుస్తారు. ఇవి చాలక కొట్టేవాళ్ళు, తిట్టేవాళ్ళు, సిగరెట్లతో కాల్చేవారు, కొరికే వారు, కో కొల్లలుగా వున్నారు. భార్యలు కుటుంబ గౌరవం కోసం బయటకు చెప్పుకోరు.

**ఆర్థికంగా:** స్త్రీ సంపాదిస్తే ఆమె హోదా పెరుగు తుందనేవారు కొందరైతే, తమకన్నా చిన్న వుద్యోగం చెయ్యాలనే వారు, అసలు ఇంటి పని, పిల్లల పెంపకం, భర్త అత్త మామలకు సేవ చాలు ఇంట్లో వుండు అని పెద్ద పెద్ద చదువులు చదివిన వారిని కూడా వుద్యోగాలు చెయ్యనివ్వని ప్రబుద్ధులున్న దేశం అది. కొందరైతే ఆమె సంపాదనంతా పుచ్చుకుని బస్సు ఖర్చుపై నిచ్చేవారే కాదు. రోజు కూలి మీద బ్రతికే కుటుంబాల్లో భర్త కూలి అంతా త్రాగి, భార్య కూలి కూడా పట్టుకు వెళ్ళే వాళ్ళ సంఖ్య మిక్కుటంగా వుంది. ఆమెకు కేవలం ఇంటి పనులు కోసం, పిల్లల చాకిరీ కోసమే గృహిణిగా స్వీకరిస్తారేమో కాని ఒక స్నేహితురాలిగా, సహచరిగా, సహకార్యవర్తిగా భావించే భర్తలున్నారా అనిపిస్తుంది. చావలేక బ్రతకలేక జీవచ్ఛవాల్లా బ్రతికే స్త్రీ లెందరో వున్నారు.

**రాజకీయంగా:** దేశ స్వాతంత్ర్యం వచ్చి 50 ఏళ్ళు దాటినా చట్ట సభలో స్త్రీల ప్రాతినిధ్యం అత్యల్పం. ప్రస్తుత పార్లమెంటు 543 సభ్యుల్లో స్త్రీలు 40 మంది మాత్రమే వున్నారు. అలాగే ఆంధ్ర అసెంబ్లీ 294 మంది ఎం.ఎల్. యేలలో 11 మంది మాత్రమే స్త్రీలున్నారు. రాజకీయాధికారం స్త్రీలకిస్తే తమ హోదా తగ్గుతుందని పురుషుల బాధ. అందువల్ల మీరు ఇంటిని చక్కబెట్టండని, నేను బయట పని చూస్తానని ఆమెకు ఆర్థిక, రాజకీయ స్వేచ్ఛ లేకుండా చేస్తున్నారు. అది చాలక ఆడవాళ్ళు "పేరాసైట్సు" అని అధిక్షేపిస్తారు. ఆర్థిక స్వేచ్ఛలేని మహిళ అణగి మణగి వుండక తప్పటం లేదు. భూములు, ఇళ్ళు, వ్యాపారాలు, స్థలాలు అన్నీ పురుషపరంగానే వుంటున్నాయి. తెలుగు దేశ ప్రభుత్వంలో ఆడపిల్లలకు 1984 నుండి పుట్టుకతో ఆస్తి హక్కు (పిత్రార్జితంలో) ఇచ్చినా అది ఆచారం కాదని కట్నం ఇచ్చామనే సాకుతో వాటా ఇవ్వటం లేదు. అలా ఆ చట్టం నీరు కారిపోయింది. సంపాదించే స్త్రీలు ఇంటి చాకిరి, షాపింగు, బాంకు పని, పిల్లలు, వంట అన్నీ ఆమే చెయ్యక తప్పటం లేదు. భర్తలు ఇండియాలో అయితే అసలే సాయం చెయ్యరు. ఆ ఆంధ్రులే ఈ దేశంలో అయితే సాయం చేసినా ఇండియాకు రాగానే మానేస్తారు.

**సొసైటీ:** సాంఘికంగా చెప్పాలంటే స్త్రీ పురుషుడి కంటే చాలా తక్కువ స్థాయి కలదనే ఆచారం అన్ని మతాలలో, కులాలలో, జాతులలో ఆచారంగా వుంది. Nature created woman as a low class citizen. ఆమె కేవలం పురుషుడి సుఖంకోసం సృష్టించ బడ్డదని నమ్మేవారు 99శాతం వున్నారు. ఎక్కడైన వ్యభిచారం జరిగితే ఆమెనే నిందిస్తారు. భర్త కన్నా హెచ్చు చదువు వుండరాదని, పెద్ద వుద్యోగం చేస్తే భర్తను గౌరవించరని, భర్త పొడవుగా వుండాలనే విధి నిషేధాలు చాలా వున్నాయి. ఆమెకు పిల్లలు పుట్టక పోతే భర్త మళ్ళీ పెళ్ళాడతాడు కాని భర్త కు లోపం వుంటే ఆమె పెళ్ళాడే హక్కు లేదు. అందరూ ఆడపిల్లలే పుడితే మళ్ళీ పెళ్ళాడేవారున్న దేశం అది. భర్తను వదిలేస్తే స్త్రీని సమాజం, బంధువులు ఈసడింపుగా చూస్తారు. ఆఖరుకి కన్న తల్లి

కూడా కొడుకును, కూతుర్ని తేడాగా చూస్తుంది. ఇలా చెప్పాలంటే సవాలక్ష సమస్యలు ఆడవాళ్ళను చుట్టు ముట్టుతున్నాయి. ఇలా కొన్ని వందల సంవత్సరాలు జరిగిపోయాయి.

1975ని ప్రపంచ మహిళా సంవత్సరంగాను, 1976-85ని ప్రపంచ మహిళా దశాబ్ధంగాను U.N.O.వారు డిక్లేరు చేశారు. 1975లో ష్టేట్స్ కమిటీవారు దేశమంతా పర్యటించి స్త్రీల సమస్యలను స్త్రీల తరఫున ప్రభుత్వ బాధ్యతలను 32 రికమెండేషన్లు చేశారు. తర్వాత కోపెన్‌హేగెన్ సభలు, మెక్సికో, నైరోబి సభలు స్త్రీలను ఒక్క కుదుపు కుదిపాయి. బేజింగ్ సభలు వారి జీవిత విధానాన్నే మార్చి వేశాయి.

ఈనాడు మహిళల్లో కొందరు ముందుకొచ్చి రచయితలుగాను, సంగీత సాహిత్యాలలో, చిత్ర లేఖనంలో, ఆటల పోటీలలో, చదువులో ముందుకొస్తున్నారు. కుక్కర్లు, గ్రైండర్లు, వాషింగ్ మిషన్ల వల్ల స్త్రీ ఎంతో లాభం పొంది విద్య ఉద్యోగాలకోసం పరుగెత్తుతున్నారు. గర్భస్రావపు హక్కు, ఆస్తి హక్కు, అత్యాచారాలపై తిరగుబాటు చేస్తున్నారు. ప్రేమ వివాహాలు అక్కడక్కడా జరుగుతున్నాయి. ఏ పరిధిలోనూ జండరు డిఫరెన్సు వుండరాదని ఉద్ఘోషిస్తోంది ఈనాటి మహిళా లోకం. కాని ఈ అభివృద్ధి అంతా 10 శాతం మాత్రమేనని సర్వే వల్ల తెలిసింది. అందువల్లే మా సంస్థలు గత 6 ఏళ్ళుగా "ఎంపవర్‌మెంట్ ఆఫ్ ఉమెన్" మీద పోరాటం జరుపుతున్నా 33 శాతం రిజర్వేషన్లమీద ఉద్యమాలు సభలు జరుపుతున్నా కేంద్రంలో 4 సార్లు ప్రభుత్వం మారినా ఇంత వరకు బిల్లు పాస్ కాలేదు.

చట్టాలు: ఇండియాలో ముస్లిం, క్రిస్టియన్, హిందూ మతాలు వేరుగా వుంటాయి. వివాహం, విడాకులు, దత్తత, ఆస్తి హక్కు లాంటివన్నీ మతాన్ని బట్టి వుంటాయి. అన్ని మతాల చట్టాలు స్త్రీలను చిన్న చూపుతో చూశాయి. ద్వితీయ శ్రేణిగా పరిగణించాయి. అంటే స్త్రీలకు ఏమతం గార్డియన్‌షిప్ ఇవ్వలేదు. అన్ని రంగాలలో స్త్రీలను కించ పరచటం, రెండవ శ్రేణిగా పరిగణించటం అన్ని దేశాలలో, అన్నికులాలలో జరుగుతున్న నగ్న సత్యం. ఈ పరిస్థితి మారాలంటే స్త్రీలు అంతా ఐక్యతతో అధికారం కోసం పోరాటాలు జరపాలి. అందుకు అన్ని మతాలవారు, కులాలవారు, జాతులవారు కలిసి ఐక్యతతో సభలు, సమావేశాలు, వర్కుషాపులు జరపాలి. స్త్రీలు పార్లమెంటులో అసెంబ్లీలలో 33 శాతం వున్న నాడు వారి సమస్యలను వారే పరిష్కరించుకో గలరు. అంతే కాదు సహజంగా వారు మాతృహృదయం కలవారు కనుక దేశ సమస్యలను రాష్ట్ర సమస్యలను సరిదిద్ద గలరు. దేశంలో విలయ తాండవం జేస్తున్న లంచగొండితనం, కల్తీలు, బ్లాక్ మార్కెట్, స్మగ్లింగ్ లాంటి దుశ్చర్యలను అరికట్టాలంటే స్త్రీల భాగస్వామ్యం అనివార్యం.

ప్రపంచ స్త్రీలంతా ఒకే ధ్యేయంతో, లక్ష్యంతో తమ హక్కులు తాము అనుభవించగల తాహతు ఏనాడు సాధిస్తారో ఆనాడే అసలైన "ఎంపవర్‌మెంట్ ఆఫ్ వుమెన్" సిద్ధిస్తుంది. ఒక్క మాటలో చెప్పాలంటే కొన్ని దేశాలలో ఆర్థిక స్వాతంత్ర్యం ఉంది. మరికొన్ని దేశాల్లో రాజకీయాధికారం ఉంది. కానీ ఏ దేశంలోనూ సంపూర్ణ స్వాతంత్ర్యం స్త్రీకి లేదు. అభివృద్ధి చెందుతున్న ఇండియాలో స్త్రీలు ఇప్పుడప్పుడే తమ సమస్యలని వృత్తికై పోరాటాలు చేస్తున్నారు. వారి అభివృద్ధికై పాటు పడుతున్నారు. కాని వారి శక్తి ఇంకా చాలటం లేదు. కనుక సోదర దేశాల స్త్రీలు కూడ వారికి తమ సహాయాన్ని అందించిన నాడే వారి అధికారాన్ని వారు పొందగలరు. ఇది చాలా విస్తృత పరిధిలో జరగాలి. అయినా ఇది ఆగని పోరాటంగా మారితేనే తమ కోర్కె నెరవేరుతుంది. అధికారం, స్వేచ్ఛ, సమానత్వం స్త్రీలకు వచ్చే రోజులు దగ్గరలోనే వున్నాయని ఆశించటం అనుచితం కాదు.

(This is the summary of a talk given by Mrs. Malladi Subbamma on June 13, 1999 at a panel on "Empowerment of Women in A.P., India" conducted by TFAS)

* * *

## ఎడబాటు

( "If you were coming in the fall" - Emily Dickinson)

ఆకులు రాలెడు కాలములో
నీ రాకయె నిజమగుచో
వేసవినంతయు
నిర్లక్ష్యముగా నెట్టుదు
ఇల్లాలుయు నొక ఈగనువలెనే.

ఏడాదికి అయినను
నీ దర్శనమగుచో
నెలబంతులనన్నియు
అలమరు కంతలలో నుంచి
తేలికనే గెంతింతునులే

శతాబ్దములే
నిదానమైనను
వ్రేళ్ళను లెక్కించువైతు
''వేండిమాను" దేశములోనవి
ఊడిరాలు వరకూనూ

జన్మాంతమునైనను
నీ నా కలయిక నిశ్చయమగుచో
అవ్యయమగు నా ఆనందము
చవిజూచుటకై
రసహీనంబగు నీ అనువుల
నిముసములో వీడెదలే.

కాని మరి,
కాలపయోనిధి
పరిమితి ఎరుగమిచే
అనుమానము పెనుభూతంబై
నను శంకాపీడిత
గావించునులే.

అనువాదం- ,
రాచకొండ నరసింహాశర్మ,
Lebanon, PA




**For all your beauty needs:**

***Facials, Waxing, Threading, Haircuts***

***Treatments include Galvanic (for dry skin, spots),***

***High Frequency (for dandruff, pimples),***

***Brushing (for deep cleansing, spots, oily skin)***

**Call Shamla at 732-238-1914**

***Very reasonable prices***

**Located in East Brunswick**

# మెఱుపులు : పెద్దన యెత్తుగడ

– ఆచార్య వేమూరి వేంకట రామనాథం, Piscataway, NJ.

పెద్దపులి దూకుడువంటిది పెద్దన మనుచరిత్ర కథాప్రారంభం. "ఆ పురి బాయకుండు" అన్న పద్యంలో ఆ కావ్యం ఆయువుపోసి మొదలుపెడతాడు. ఇది మొదటిది కాక రెండవ పద్యం ఎందుకు కావలసివచ్చినదంటే, 'ఏ పురి' అన్న ప్రశ్న వస్తుందిగదా. అందువల్ల "అరుణాస్పద పురము" అన్న భౌగోళిక నేపథ్యం ముందు సృష్టించి, యిక అన్నాడు:

"ఆ పురి బాయకుండు మకరాంక శశాంక మనోజ్ఞమూర్తి, భా
షా పర శేషభోగి, వివిధాధ్వర నిర్మల ధర్మకర్మ దీ
క్షా పరతంత్రు డంబురుహ గర్భ కులాభరణుండనారతా
ధ్యాపన తత్పరుండు ప్రవరాఖ్యుడలేఖ్య తనూ విలాసుడై."

ఈ ఉత్పలమాలాప్రారంభంలో ఉన్న కథాసాధన-ఔచిత్యం చూతాం. "ఆ పురి బాయకుండు" అన్నది ప్రవరుడి తొలి పరిచయం! అనగా ఎన్నడూ బైటకుపోని "దద్దమ్మ", "పల్లెటూరి పక్షి" అన్నమాట. బైటిప్రపంచం ఎఱుగనివాడు. దీనిలో విశేషం ఏముంది, ఎందఱు లేరు ఇలా పుట్టిన ఊరుకన్న ఎక్కువగా చూసి యెఱుగని వారు! అందులో, ఈనాటి ప్రయాణ సాధనాలు లేని ఆనాడు! ఈ విశేషణంలోని విశేషం ఏమంటే, ప్రవరుడికి-అందువల్ల-మిగతచోట్లు చూడవలెనన్న "గుబలాటం" బాగా పుట్టుకు వచ్చింది, అని ధ్వని. అందువలననే యతిని అడుగుతాడు, "ఏయే దేశములం....." అంటూ. చాల కుతూహలంతో ప్రశ్నించి ప్రశ్నించి తాను కూడ అవి చూడవలెనన్న మనోరథం ప్రకటిస్తాడు. అది తీరటానికి, ఆ యతి "ఒక పసరిది యది! యని చెప్పక పూసె తత్పదాంబుజ యుగళిన్." ఇది యేమని తాను అడగలేదు, అతని పరప్రదేశవిలోకనా-ఉత్సాహం అంత గాఢంగా ఉందన్నమాట, ఎందుకని అతడు పుట్టినప్పటినుంచి "ఆ పురి బాయకుండు"!

కథ జరిగినకొలది ప్రవరుడు తిరిగిరాలేని దుర్దశలో చిక్కుకున్నప్పుడు

"ఎక్కడి యరుణాస్పద పుర
మెక్కడి తుహినాద్రి, క్రొవ్వియే రాదగునే" యని విలపిస్తాడు. "ఆ పురి బాయని" వాని మనస్థితి ఎంత చక్కగా వర్ణించబడింది. దీనికి ప్రథమసోపానం ప్రారంభ పద్యంలోనే వేశాడు పెద్దన.

అతడంత ఉత్సాహంతో పర్యటన సాగించటం ఈ కథకు అవసరం. నిజానికి అది లేనిది యీ కథ యింటి గడి వదలనే వదలదు. స్థల విలోకన కౌతూహలం ఈ పదాలు సూచించటంలో, అతనికి ఒళ్ళు పై తెలియక అదేపనిగా తిరిగి (ఆనందించే) ఉబలాటం తెలియపఱచబడింది. అలా ప్రవరుడు ప్రవర్తించటంవల్లనే అతని "పాదలేపనం" కరగిపోవటం, ఇక అడుగులు కదలని అభాగ్యుడుగా నిల్చిపోవటం తటస్థించింది. ఈ తాటస్థ్యం ఈ కథకు ప్రధానం. ఊరకే కథ చెప్పుకుంటూ పోవటం నా ఉద్దేశ్యం కాదు కనుక, ఇది చదువరి ఊహకు వదులుతున్నాను.

ఇక ప్రవరాఖ్యుడిని "అలేఖ్య తనూవిలాసుడు" అని వర్ణిస్తాడు. మనోహరంగా ఈ పదాలతో ఆ పద్యం అంతంచేస్తాడు పెద్దన. "ఖ్య" ప్రాసను మించిన అంతరార్థం ఉంది యీ వర్ణనలో. అతడు "బ్రాహ్మణ కులాభరణుడు", "అనారతాధ్యాపన తత్పరుండు" – ఇవన్నీ సరే, అతనిలో ఈ కథకు కీలకమైన గుణం ఒకటి, అది అతని సౌందర్యం. అందువల్లనే "అలేఖ్య" మైన "తనూవిలాసుడు" అని పేర్కొంటాడు. నిజానికి అది వరూధిని ఉపయోగించవలసిన ప్రశంసా సమాసం, పెద్దన తన ఉపోద్ఘాత పద్యంలోనే తానుగా సూచిస్తాడు, ముందు రానున్న కథ యీ విశేషణానితో కట్టుబడి ఉన్నదని వ్యంగ్యంగా చెపుతూ.

ఇలాంటివే మఱొక రెండు సూచీప్రాయమైన వర్ణనాంశాలున్నాయి. "బ్రాహ్మణ కులాభరణుండు" అనటంలో, తరువాత ప్రవరుడు "బ్రాహ్మణుండ.... త్రోవ తప్పితిన్" అనటానికి, "బుద్ధి జాడ్య జనితోన్మాదుల్ కదా శ్రోత్రియుల్" అన్న కవి విసురుడుకు, తగిన మూలసోపానం ఏర్పడుతుంది. అంత ప్రముఖంగాను "వివిధాధ్వర నిర్మల ధర్మకర్మ దీక్షాపరతంత్రు" డన్న సమాసంలో ప్రవరునికి హవ్యవాహనునికి గల అర్షసంబంధం, చివరకు తనను ఆ అగ్నిదేవుడే రక్షించవలసివస్తుంది అన్న కథావిషయం సూచితమవుతుంది.

హిమవత్ప్రాంతంలో చిక్కుకుపోయిన తరుణంలో, వరూధిని ప్రణయకలాపంలో "హా శ్రీహరీ" అంటూ "ఓరమోమి" డు సమయంలో, మత్తేత్రోవ దొఱకని యిఱుకులో ప్రవరునికి ఒకటే తుది దిక్కు, హవ్యవాహనుడు. "గార్హపత్యవహ్నినిట్లని పొగడె భావమున దలచి,"

"దాన జపాగ్ని హోత్ర పరతంత్రుడనేని, భవత్పదాంబుజ
ధ్యానరతుండనేని బరదారధనాదుల గోరనేని, స
న్మానము తోడ నన్ను సదనంబున నిల్పుమినుండు పశ్చిమాం
భోనిధిలోన గ్రుంకకయమున్న రయంబున హవ్యవాహనా"

అనే ధ్యానంతో తాను క్షణంలో అరుణాస్పదపురం చేరుతాడు, తన "వివిధాధ్వర....దీక్ష" లు సక్రమంగా నిర్వర్తించుకొనే సంధ్యాపూర్వమే.

ఇక్కడ పెద్దన వాడిన "హవ్యవాహనా" అన్న సంబోధనలోని సార్థక్యం గ్రహించుదాం. ఇది అగ్నికొకపేరు. అంతేకాదు, అగ్నికి ఎన్నో పేర్లు ఉన్నా దీనిని ప్రయోగించటంలో ఒక వైశిష్ట్యంఉంది. వ్యుత్పత్తిదృష్ట్యా, హవ్యము అంటే ఆజ్యం మొదలగు హవిస్సు; దీనిని మోసుకుపోయి ఆరాధింపబడిన దేవునికి అందజేసేవాడు అగ్ని. ఈ "వాహకత్వం" స్ఫురణకు తెస్తూ, ప్రవరుడు తనను ఎలాగయినా తన వాంఛితప్రదేశానికి వాంఛితఘటికలోగా మోసుకు వెళ్ళుమని అగ్నిని ప్రార్థిస్తాడు; అలా చేయగల "రవాణా" కౌశల్యవంతుడు ఇంకెవరున్నారు! పైగా తాను "అగ్నిహోత్రపరతంత్రుడ" గుటచేత తనకీ అర్థనంచేసే హక్కుకూడ ఉంది.

ఈ విధమైన అత్యంత ప్రయోజకమైన శబ్దాలతో కూడిన ప్రవరవర్ణనమీపద్యంలో ఉంది. ఇది కథకు నాందీతుల్యమయిన పద్యం; కథారథపథమంతా ఈ పదప్రయోగాలలో కుదించబడింది.

దానికి వెంటనే మఱొక పద్యం కూర్చుతాడు,

"వాని చక్కదనము వైరాగ్యమున జేసి
కాంక్షసేయు వారకామినులకు
భోగబాహ్యమయ్యె బూచిన సంపెంగ
పొలుపు మధుకరాంగనలకుబోలె."

ప్రవరుని గుఱించి ఎన్నో చెప్పదగిన అర్హతాప్రశంసలు ఉన్నా, ఇలా వాని చక్కదనము, వాని యలేఖ్యతనూవిలాసము వారకామినులకు అందదు, అంటాడు. కథలో ఎవరో ఒక వారకామిని–అందున, దివ్యప్రగల్భం గల "నారీ శిరోరత్నము" తనను వలచబోతున్నది అని, అయినా ఆమెకది వృధా అని ధ్వని ఉంది. తొలిసారి మనుచరిత్ర చదివే వానికి కూడ, ఏదో ఇలాంటిది ఆసన్నమవుతుంది, లేకపోతే ఇలాటి అపశ్రుతి వాక్యం (నెగెటివ్) ఇంత తాపత్రయంతో ఇంత ప్రారంభంలో పెద్దన ఎందుకు పల్కుతాడు, అన్న జిగీష బయలుదేరుతుంది. కుతూహలం (సస్పెన్స్) అన్న కల్పనాప్రక్రియకు ఇదొక చక్కని తార్కాణం.

ఈ పద్యంలో పెద్దన వాడిన ఉపమాలంకారంలో ఒక విశేషం ఉంది. సాధారణంగా మధుకరము, మధుపము, భృంగము, బంభరము అన్న శబ్దం–అది పూవుమీద వ్రాలే సందర్భంలో–పుంలింగంగా మనకు ఆనవాయితీ. కాని యిక్కడ అది స్త్రీ. తేనెటీగలలో కూడా స్త్రీజాతి ఉంటుందిగదా; ఎందుకంటే వారకాంతలలో ఉపమానం కలపదలచాడు కాబట్టి, ముందురానున్న వరూధినితో వ్యంగ్యంగా సాదృశ్యం తెలిపాడు కాబట్టి. మఱొక విషయం, ఈ సందర్భంలో. శ్రీరాముడు ఏకపత్నీవ్రతుడు అన్నఖ్యాతి ప్రతి పుస్తకంలోను ఉన్నది; వ్యాసుడినుండి అందఱు ఈ అంశం వక్కాణించినవారే. కాని, యింతవఱకు, ఆయన అందం వారకాంతలకు చిక్కలేదు అన్న కల్పన ఎవరుచేయలేదు. చేస్తే సత్యదూరంకాదు, కాని చేయలేదు. ఇక్కడ పెద్దన ఉపయోగించిన ఉపమలో వైశిష్ట్యం ఉంది. అదికూడ ఆయన "ఎత్తుగడ" కు తార్కాణం. ఇది కావటం ఒక ప్రకృతిసిద్ధమైన అపారస్పర్యమే– సంపెగకు మధుపానానికి. అయితే దాని ఉపయోగంలో ఉంది పెద్దన పెద్దరికం.

పెద్దన కథనశిల్పం విశిష్టంగా ఉంటుందని చెప్పటానికి అనేక దృష్టాంతాలు ఈయవచ్చు. ఒక్కటి యిచ్చి ఊరుకుంటాను, నా వ్యాసోద్దేశ్యం అదికాదుకాబట్టి.

ప్రవరుడు దారితప్పిన తిరుగుడులో "మగువ పొలుపు తెలుపునొక్క మారుతవొాదవెన్." ఎంత లావణ్యంతో వరూధిని వంటి సౌందర్యవతి సామీప్యం సూచించాడో చూడండి.

ముగింపు: పెద్దన ఎత్తుగడలో "ఆపురి బాయకుండు" అన్న ప్రారంభమే కథాగమనానికి మొదటి అడుగు. ఆ పురినే ప్రవరుడు బాయకుంటే, యీ కథ జరిగేదేకాదు. ఇంకోవిధంగా చెప్పవలెనంటే, యీ కథ జరగవలెనంటే ప్రవరుడు ఆ పురి బాయవలె! అందువలననే, అతని తాహారులలో మొదటిదే "ఆ పురి బాయకుండ" ని తనం!!!! !!!! !!!! !!!! !!!! !!!! !!!! !!!! !!!! !!!! !!!! !!!! !!!! !!!! !!!! !!!! !!!! !!!! !!!! !!!!

We regret to inform you that **Mr. Ramamohana Rao Palanki,** of Newark, DE, - TFAS Life Member and a contributor to Telugu Jyothi passed away on June 5, 1999. Mr. Palanki was the founder-Secretary of Telugu Literary and Cultural Association of NY, the the First Telugu Assocaition in USA started in 1969. Under his stewardship the first tour of Telugu Cine Artistes and Ghantasala's tour was arranged in the USA.
**TFAS and TJ pray for his soul to rest in peace .**

We regret to inform you about the passing away of the distinguished cricketer of 60's and 70's, **Mr. M.L. Jaisimha** of Hyderabad. He was stylish batsman and very affectionatel.The commentator of that era, Maharajakumar of Vizianagaram, known popularly as Vizzy used to call him More Lucky & Joy. More lucky to survive at the wicket and joy to watch his strokeplay.
**TFAS & TJ pray for his soul to rest in peace.**

# ప్రకృతి కన్య

గులాబీ ముగ్ధత్వం
సంపెంగ పరిమళం
శరత్కాల చంద్రుని
చల్లదనం
చేమకూర పస
విశ్వనాథ
చెలియలి కట్ట
తెలుగు జ్యోతి
సాహిత్య సేవ
డా॥ సి.నారె రాక
ప్రకృతి బాలకు
గర్వకారణమై
వింటర్ అనే
విషయాన్ని విస్మరించి
ఆకుపచ్చని ఆకులనూ
అందాలు విరజిమ్మే
అనంతకోటి పుష్పాలనూ
అర నిమిషంలో
సృష్టించి
హొయిహొయని హొయలు పోతూ
మురిసి పోతోంది
ఏమి నీ మిడిసిపాటు
ఈ కవిగార్ని చూసుకునేనా?
అతడిక్కడ స్థిర నివాసి
అనుకున్నావా?
హేళనగా నవ్వింది
వింటర్ వింధ్య
ఏమి నీ ఎగతాళి!
తాళిలేదు కదా అని
ఎగతాళి చేస్తావా?
నేనే కనుక మహిమ
కల దాన్ని అయితే
మరు జన్మలో
ఈ కవిగారి పవిత్ర
దేశంలో పుట్టి
భాగ్య నగరంలో
ఖుషీ ఖుషీగా
ఓ వర్ధమాన
నవలా రచయితని
పెళ్ళాడి, ఈ కవి చేత
నన్ను పొగుడుతూ
కవిత్వం చదివిస్తాను
న్యూ జెర్సీకి ప్రేమ యాత్రకి
వస్తూ ..... నిమిష నిమిషానికి
కవిత్వం చెప్పేందుకు
డా॥ సి.నా.రె. గార్నే
తీసుకు వస్తాను
తెలిసిందా నా తడాఖా!
అణిగిందా నీ పొగరు !
కిలకిలా నవ్వింది.
వింటర్ వింధ్య అసూయతో
భగ్గుమంది
డా॥ సి. నారె తన మీద
వ్రాయబోయే
కవిత్వం తల్చుకుని
నును సిగ్గుగా తలొంచుకుంది
ప్రకృతి కన్య.

– ***K. Saroja***

Toronto

# త్యాగరాజు హృదయంలోని 'సీతమ్మ'

శ్రీ మతి ద్వారం వి.జె.లక్ష్మి తిరుపతి. A.P.

'కావ్యం రామాయణం కృత్స్నం సీతాయాశ్చరితం మహత్
పౌలస్త్య వధమిత్యేవ చకార చరిత వ్రతః'

'రామాయణం', 'సీతాచరితం', 'పౌలస్త్య (రావణ)' వధ గా మన హృదయాల్లో చిరకాలంనుండీ స్థిరపడిన రామాయణ గాథకు మూలం సీతారాములే. సీతమ్మవారి చరితమే రామాయణంగా చెప్పుకోబడిందంటే 'సీతమ్మ' పాత్రపోషణ ఆదికవి వాల్మీకి ఎంత హృద్యంగా చేశాడో ఊహించవచ్చు. అంతర్జాతీయంగా ప్రసిద్ధులైన కొందరు విదేశీ విమర్శకుల అభిప్రాయాలను గమనిస్తే, 'సీతాదేవి' చరిత్ర చిత్రణ ఎంత అత్యున్నతమైనదో స్పష్టమౌతుంది.

మిస్. మేరీ స్కాట్ - పి.సి. రాయ్‌గారికి వ్రాసిన ఒక ఉత్తరంలో 'రామాయణమున కవితారసము నిండియున్నది. నేను చదివిన నారీమణుల చరిత్రలలో మిగుల ఉదాత్తమధురమైనట్టిది సీతాచరితము'

సర్. మోనియర్ విలియమ్స్ - "India in Epic Poetry" లో 'ఆదర్శప్రాయులగు నారీమణులలో సీత ఉత్తమురాలు. ఆమె గృహిణీధర్మజ్ఞులకు మేలుబంతి. ఇందు వర్ణించబడిన నిర్వ్యాజపతిభక్తి, పవిత్ర ప్రణయము, భార్యాభర్తలకు శాశ్వతమైన ఈశ్వరోద్దిష్ట సంబంధమున్నట్లు భావించుట అను ఉదాత్త గంభీరాదర్శముల వంటివి ఏ ఇతర బాషా సాహిత్యములలో కానరావు.

'సుందరే సుందరో రామః సుందరే సుందరీ కథా
సుందరేసుందరో మంత్రః సుందరే సుందరః కపిః
-- సుందరే కిం న సుందరమ్

వాల్మీకి సీతాచరితాన్ని 'సుందరే సుందరీ కథా' అన్నారు. ఈనాటికీ కులమత భేదాలు లేకుండా అందరిచేత పూజింపబడే హనుమంతుడు సీతమ్మను తల్లిగా కొలిచాడు. సీతమ్మవారిని మొట్టమొదటగా అశోకవృక్షం క్రింద కూర్చొని ఉండగా, అతిదీనమైన ఆ పరిస్థితిలో చూసిన సుందరునికి కళ్ళనీళ్ళు నిండాయిట; అవి ఆయన కళ్ళలో ఎప్పుడూ నిలిచే ఉన్నాయట. అందుకే ఆయనను 'బాష్పవారి పరిపూర్ణలోచనం మారుతిం నమత రాక్షసాంతకమ్' అన్నారు.

ఎన్నిసార్లు విన్నా మరెన్ని సార్లు చదివినా, ఎందరు వ్రాసినా రామాయణగాథ తిరిగి వినాలనీ, చదవాలనీ, వ్రాయాలనీ అనిపిస్తుందనేది పరమ సత్యం. అందుకే ఆదికవి వాల్మీకి రామాయణం ఆధారంగా ఎన్నో రామాయణాలు రచింపబడ్డాయి. రచింపబడుతూనే ఉన్నాయి కూడా. ముఖ్యమైన మరో విశేషమేమిటంటే నాస్తికులైన బౌద్ధ, జైన కవులు కూడా రామాయణగాథ రచించారు. వీరికి శ్రీరాముడు గొప్ప ఆదర్శప్రాయుడైన నాయకుడు. సీతమ్మ అత్యున్నతమైన స్త్రీ. ఈ విధంగా ఆస్తికుల చేత, నాస్తికుల చేతా కూడా గొప్పపేరు పొందడం కేవలం రామాయణగాథకే దక్కింది.

ఇక, సంగీతపరంగా శ్రీరామసాన్నిధ్యంలో రచనలు చేసిన భక్తాగ్రగణ్యులెందరో ఉన్నారు. వీరిలో భద్రాచల రామదాసు, మునిపల్లె సుబ్రహ్మణ్య కవి (ఆధ్యాత్మరామాయణ కీర్తనలు), త్యాగరాజస్వామి, ముత్తుస్వామి దీక్షితర్, ప్రయాగ రంగదాసు, తూము నరసింహదాసు, అరుణాచల కవిరాయర్, పాపనాశం శివన్‌ల వంటి వాగ్గేయకారులు ప్రముఖులు.

'నాదసుధా రసంబిలను నరాకృతాయె' అంటూ నాదస్వరూపమే శ్రీరాముడిగా నమ్మి, అమూల్యమైన తన సంగీత రచనలతో సంగీత త్రిమూర్తులలో (రత్న త్రయంలో) ప్రథమస్థానాన్ని పొందిన త్యాగయ్య నాదర్షి. త్యాగరాజస్వామి రామాయణగాథలోని వివిధఘట్టాలను సంక్షేపంగా కీర్తనలుగా రచించారు. ఇపుడు తన అంతరంగంలోని సీతమ్మను త్యాగయ్య సంగీతరచనల్లో ఎంత కమనీయంగా చిత్రీకరించారో చూద్దాం.

'మా జానకి చెట్టబట్టగా
మహరాజువైతివి' - ఈ కీర్తన వినని ఆంధ్రులు, దాక్షిణాత్యులుండరంటే అతిశయోక్తి కాదేమో.

రాజరాజనం! రాజీవాక్ష! విను
రావణారియని ..... రాజిల్లు రీతి'

ఓ శ్రీరామా! నీకు మా జానకిని 'రావణారి' అనే కీర్తి, యశస్సు, మా జానకిని చెట్టబట్టగా కలిగిందయ్యా' అంటాడు త్యాగయ్య అనుపల్లవిలో.

ఇక చరణంలో, చక్కని వివరణనిస్తూ తన నిందాస్తుతిని ఈ విధంగా సమర్థించుకుంటాడు --

'కానకేగి యాజ్ఞమీరక మాయా -
కారమునిచ్చి శిఖిచెంతనే యుండి
దానవుని వెంటనే చని యశోక తరుమూలమున యుండి
వానిమాటలకు కోపగించి కంట
వధియింపకనే యుండి
శ్రీనాయక! యశము నీకే గల్గచేయలేదా
త్యాగరాజపరిపాల'

'ఓ శ్రీరామా! తాను స్వయంగా అత్యంత బలశాలినియై కూడా సీతమ్మ నీ వెంట సహధర్మచారిణిగా అడవికి వెళ్ళి, నీ ఆజ్ఞమేరకు 'మాయా సీత'ను సృష్టించి, రావణుని వెంట వెళ్ళి, అశోక వృక్షము క్రిందనుండి, కేవలం కంటిచూపుతో ఆ రాక్షసుని హతమార్చగల శక్తి వున్నా, ఎంతో సహనంతో నుండి, నీకే 'రావణాసురుణ్ణి చంపిన (రావణారి) కీర్తి, గొప్పతనం కలుగజేయలేదా? ఓ త్యాగరాజ పరిపాల!' అంటారు త్యాగయ్య. తాను స్వయంగా తృటిలో కష్టం తొలగించుకోగలిగినాకూడా, తన భర్త శ్రీరాముడికే ఆ కీర్తి కలగాలనే దృఢనిశ్చయంతో సీతాదేవి చూపిన గొప్పసహనాన్ని వేనోళ్ళ కొనియాడుతూ, - ఆమెవల్లనే శ్రీరాముడికి గొప్పకీర్తి కలిగిందని అన్నారు అద్భుతంగా త్యాగయ్య (కాంభోజిరాగం - ఆదితాళం).

'దహరంబు కరుగ కరమును బట్ట జానకి
తపమేమి చేసెనో
జానకి తపమేమి చేసెనో తెలియ' - అంటారు త్యాగయ్య.

'ఒక మాట ఒక బాణము ఒక పత్నీవ్రతుడే మనసా' అని వేరొక కీర్తనలో శ్రీరాముణ్ణి కీర్తిస్తూనే, సీతారాముల ఆదర్శదాంపత్యాన్ని కొనియాడారు.

'పుంసాం మోహన రూపాయ' అనే విధంగా పురుషులకు సహితం చూస్తూ ఉండిపోవాలనిపించే సమ్మోహనాకారుడు శ్రీరామచంద్రుడు. అటువంటి భగవంతుణ్ణి పరవశంతో చూసి తరించిన పుణ్యామూర్తులుగా సీత, పావని, కైలాసనదనుడు, నారద, పరాశరాది మునులు, పురందరాది భక్తవర్యులను పేర్కొన్నారు త్యాగయ్య.

"కన కన రుచిరా కనకవసన నిన్ను' (వరాళి పంచరత్న కృతి)లోని
మృగమదలలామ శుభనిట్టిల వగ
జటాయు మోక్షఫలద! పవమాన
సుతుడు నీదు మహిమ దెల్ప
సీతదెలిసి వలచి సొక్కలేదా' ॥ కనకన రుచిరా ॥

ఇదే కృతిలో
'కలకలమను ముఖకళగని సీత
కులుకుచు నోరకన్నులను జూచు నిన్ను ॥ కనకన రుచిరా ॥
అని పలికారు త్యాగరాజస్వామి.
అడిగి సుఖము లెవ్వరనుభవించిరిరా ఆదిమూలమా!

రామ! (మధ్యమావతి) కీర్తన చరణంలో నిందాస్తుతి పలికారు ఈ విధంగా

'ఆశ్రయించి వరమడిగిన సీత యడవికి బోనాయె.'

రామాయణంలో కాకాసురుని వృత్తాంతం చిన్నదైనా నేటికీ జనబాహుళ్యంలో చాలా ప్రచారంలో ఉన్నది.

'ఏకాంతమున సీత సోకోర్చి జోగొట్టి
కాకాసురుడు చేయు చీకాకు సైరించు
కోక మదిని దయలేక బాణము నేసి
ఏ రాముని నమ్మితినో నే
నే పూల పూజ చేసితినో -
(వకుళాభరణ రాగం - త్రిపుట తాళం)

ఇంకొక మధురమైన సన్నివేశం సీతారాముల ప్రణయకలాపం

'సీతారమణితో ఓమనగుంటలాడి గెలుచుట
చేతనొకరికొకరు జూచుచు యాభావమెరిగి సా
కేతాధిప నిజమగు ప్రేమతో బల్కుకొన్న ముచ్చట,
వాతాత్మజ భరతులు విన్నటుల త్యాగరాజ సన్నుత ॥'

విడనాడకొనియున్నానుగా(ప్రతాప నగాళి) కీర్తనలో తన ఆశను వెలిబుచ్చాడు త్యాగయ్య.

'చుక్కలరాయని గేగుమోముగల
సుదతి సీతమ్మ సౌమిత్రి శ్రీ రాముని కిరుప్రక్కలనిలబడి
కొలిచే ముచ్చట బాగ దెల్పరాదా''

తనకు అటువంటి దర్శన భాగ్యం కలుగచేయమని ప్రార్థించాడు త్యాగయ్య.

సీతాపరిత్యాగ సందర్భంలో శ్రీరాముని నిర్దయత్వాన్ని 'కఠోర హృదయాన్ని' సీతాదేవి చెలికత్తె ద్వారా వెల్లడించారు త్యాగయ్య (వనజ నయనుడ - కేదారగౌళ)

24,000 శ్లోకాలతో రామాయణాన్ని రచించి ఆదికవిగా చిర స్మరణీయుడైన వాల్మీకి తిరిగి పోతనగా, త్యాగయ్యగా అవతరించారనే ఒక నమ్మకం విద్వాంసులలో ఉంది.


ఆదికవిపై, ఇతర రామాయణ కర్తలపై తన గౌరవాన్ని 'ఏపనికో జన్మించితినని (అసావేరి) అనే కీర్తనలో వ్యక్తం చేశారు. వాల్మీకాది మునులు, నరులు వర్ణించెడి నా యాశతీరునా అని ఆర్ద్రంగా పలికారుత్యాగరాజు.'

'సీతారామ విజయం' అనే గేయనాటకాన్ని త్యాగయ్య రచించినట్టు, క్రీ.శ, 1868 వ సం॥ లో వాలాజానగర్ లోకనారాయణ శాస్త్రులవారిచే ముద్రితమైనదని వినికిడి. ఐతే అది దురదృష్టవశాత్తూ ఎవరికీ లభ్యం కాలేదు. వీరు రచించిన 'నౌకా చరిత్రం', 'ప్రహ్లాద భక్తి విజయం' గేయనాటకాలు రెండూ నేటికీ బహుళ ప్రచారంలో ఉన్నాయి.

## తూరుపు దివ్వె

అదిగో అల్లదిగో
తూర్పు రేఖల వెలుగల్లదిగో
కనిపించెనులే నా కనులకు
సింధూర సూర్య బింబం
తూరుపు వెలుగుల రేఖలలో
ప్రకృతి పులకించి ఆపెనులే
కాంతి కిరణాల వెలుగుల వనిలో
పల్లె నిదుర మేల్కొనులే.
వెలుగులు చిమ్మే తూరుపు దివ్వె
కొండల మధ్యన కనిపించెనులే
సకల జగత్తుకు చైతన్యం తెచ్చి
ఉర్వి ప్రభాతము నింపెనులే.

**ఎ. శైలజ** రాజమండ్రి., A.P.



## NU DESIGNS

*"where creativity blooms"*
Parsippany, NJ
(973) 884-0885



***Professional Decorating Service for Weddings, Parties & Special Events***

■ Wedding Mandaps ■ Custom decorations & Backdrops ■ Exclusive Arches
■ Creative Aisle Props, Aisle Runner ■ Elegant fresh floral centerpieces
■ Hall decorations ■ Wedding garlands
■ Gajara, Corsages & Boutonnieres ■ Dance Stage Decorations

❑ ***Banquet Hall Facilities, Catering*** *with Unbeatable Wedding Mandap & Reception Package* ❑

❖❖❖❖❖❖❖❖❖❖❖❖

✻✻✻✻✻*Specialized Decorations & Favors for Birthdays, Sweet 16, Showers & Anniversaries*✻✻✻✻✻

**"Unique Parties, Plus..."** Offering Largest Selection Of Balloons (Including, of latest summer movies), Balloon Columns & Arches, Sensational Centerpieces, Custom Printing on balloons, Balloon Drops, Novel Theme Decorations, Hand-crafted Cake Top Decorations for all occasions & Decoration Rentals.

*Experienced Designer & Decorator to guide you in making your special event, really Special!*
Call Malini Chandrasekhar at (973) 884-0885 for a personalized consultation.



*By Appointment Only* *Weekends & Evenings Available*

# Livingston Pediatrics

## R.V. Yerramilli, M.D., F.A.A.P.

**Limited to Infants, Children & Adolescents**

345 Livingston Ave.
New Brunswick, NJ 08901
(732) 246-7171

77 Brunswick Wood Dr.
East Brunswick, NJ 08816
(732) 238-6644

# ఇతరభాషల్లో-ముఖ్యంగా ఇంగ్లీషులో-కందపద్యాలు

జి.వి.ఆర్.కె.శర్మ

బోస్టన్, మాసచూసెట్స్

సంప్రదాయకవితలో మత్తేభశార్దూలాది వృత్తాలు సంస్కృతజన్యాలు. కందం, సీసం మొదలైనవి ద్రవిడభాషలనుంచి వచ్చినవి. కొత్తగా హిందీ నుంచి గజల్లు కూడా వచ్చి జాగా చేసుకున్నాయి. ఇంగ్లీషు నుంచి ఫ్రీ వెర్స్ తెలుగులో వచనకవితగా స్థిరపడింది. అయితే సంస్కృత ఆంధ్రకవితలు ఇంగ్లీషులోకి అనువదింపబడినా వాటి ఛందస్సు ఇంగ్లీషులోకి వెళ్లినట్టు లేదు. వెళ్లడానికైనా చాలా సాధకబాధకాలున్నాయి. కఠినమైన దీర్ఘవృత్తాలమాట అటుంచి, కనీసం కందపద్యాలు ఇంగ్లీషులో చేయలేమా? అసలు ఇతరభాషల్లో కందపద్యాలంటూ ఉన్నాయా? అన్న ప్రశ్నలనుద్దేశించినది ఈవ్యాసం.ఇంగ్లీషులోకి వెళ్లేముందు దేశభాషలసంగతి విచారిద్దాం. కందపద్యం సంస్కృతంలో ఉందా? అన్న ప్రశ్నకు నేను ఖచ్చితంగా సమాధానం చెప్పలేను : నా పరిమిత సంస్కృతభాషాపరిచయంతో లేదనే అనుకున్నా. కాని ఈ మధ్యనే ఒక సంస్కృత కందం చూడడం తటస్థించింది. అది శ్రీ కోట సుందరరామశర్మగారి "పర్వతేశప్రభుశతకమ్" లోనిది(1)

శ్రీ జమ్ములమడకాన్వయ

వరమాధవరామశర్మణా వ్యక్తాస్య

గ్రంధస్య శివతపస్యా

సాశిరభినందనాత్మికా ధన్యోహమ్ 11

గమనించేఉంటారు : దీనిలో కందపు గణాలుమాత్రమే ఉన్నాయి. శర్మగారే అథోజ్ఞాపికలో "గురుపరకార్యావృత్తవిశేషః, కందమితి భవతి పద్యంచాంధ్ర్యామ్ ; యతిమైత్రీప్రాస ఇతిచ కతిచిత్ నియమాస్తు సంతి గణరచనేఽపి" అన్నారు. యతిప్రాసలనుగురించిన చిత్రమైనవిశేషమేమిటంటే, సంస్కృతంలో ప్రాసనియమమంటూ లేదు. యతి కూడా వృత్తాలలో విరామచిహ్నంగా మాత్రమే-అంటే పాదమధ్యంలో లయానుసారంగా ఒకచోట పదం నిలవడం. కాని తెలుగులో అది క్లిష్టమై మొదటి అక్షరం (లేదా తత్సంబంధమైనది) ఆవృత్తికావలెనన్న నియమం వచ్చి కూర్చుంది. అసలు ఇంకా ఏవైనా సంస్కృతకందాలుంటే విజ్ఞులు తెలియజేతురు గాక!(శ్రీసన్నిధానం సూర్యనారాయణశాస్త్రిగారు సుమతిశతకపద్యాలని కొన్నిటిని సంస్కృతకందాలుగా అనువదించినట్లు ఇటీవలే తెలిసింది).

ఇక కన్నడం . కందం ద్రవిడభాషాజన్యమని ఇదివరకే అనుకున్నాం. తెలుగుకన్నడభాషలకున్న దగ్గర బంధుత్వం అందరికీ తెలిసినదే. కన్నడంలో కందాలెన్నో ఉన్నాయి. ఉదాహరణకి:(2)

ఏనెంబ పెంపా మనువుం

తానుం సచ్చరితరమరకుజముం తానుం

దానిగళంభోనిధియుం

తానుం గంభీరనెనిప నుదయాదిత్యం.

(అర్థం : "ఉదయాదిత్యుడెంత గొప్పవాడు! తాను, మనువు సచ్చరిత్రులు ; తాను, కల్పవృక్షము వదాన్యులు ; తాను, సముద్రుడూ గంభీరులు").

ఇందులో గణములు, ప్రాస సరిగ్గా ఉన్నా యతి పాటింపబడలేదు. తెలుగుకన్నడకందాలలో ఉన్న ఈ భేదానికి కారణం : "When Sanskrit metrical forms were adopted into Telugu and Kannada, the poets of these languages seem to have acted independently. ..Kannada poets were prepared to abandon the principle of letter correspondence in the matter of Yati (while retaining Prasa) and adopted only the 'visrama' of Sanskrit tradition. When Nannaya adopted Sanskrit metres into Telugu for the first time, he not only followed in the footsteps of Kannada poets but went a step further. He not only furnished those Sanskrit metres with Prasa as in Kannada, but embellished them with another indigenous ornament, Yati."(3).

హిందీలో కందముందా? అంటే లేదనే అనుకోవాలి. కొన్ని హిందీ మాటలున్న కందపద్యం మట్టుకు నాకు జ్ఞాపకముంది. అది ప్రతాపరుద్రీయనాటకంలో వలీఖాన్ తురకయాసతో చెప్పిన కందపద్యం(4):

ఆయన ఇందర్ చందర్

ఆయన జాలీసు సీజరాలీసాందర్

ఆయన మోమ్ చూస్తుంటే

ఆయన బాత్ వింటువుంటె అదె చాల్ నాకీ.

("జాలీసు సీజర"ంటే జూలియస్ సీజర్; ఆలీసాందర్ అంటే అలెగ్జాండర్).కొద్ది హిందీమాటలున్నా ఇది తెలుగు కందమే. పూర్తికందం హిందీలో ప్రయత్నిద్దాం:

హమ్ సబ్ శాయర్ హీ హైం

ప్రేమ్‌సే ఎక్ ఆంధ్రపద్య పేశ్ కర్ దేఖేం

హమ్‌సే దుష్వార్ ఉత్పల్

కమ్‌సే కమ్ కందపద్య కర్ సక్తే హైం

దీని అర్థం(బొత్తిగా హిందీ రాని వాళ్లకి):"మనమంతా కవులమే. ప్రేమతో ఒక తెలుగు పద్యం చెప్పిచూద్దాం.ఉత్పల(వృత్తం) మనవల్ల కాదు. కనీసం కందపద్యం చేయగలం". హిందీలో కవులు, వ్యుత్పన్నులు ఎవరేనా ఉంటే కందం వంటి ఛందం హిందీలో ఉందేమో తెలియజేయప్రార్థన.

ఇక ఇంగ్లీషు : దీన్ని గురించి కొన్ని నెలలక్రితం శ్రీ పిల్లలమర్రి శివరామకృష్ణగారు ఊహాస్ఫోరకమైన వ్యాసమొకటి ప్రచురించారు(5). హలంతభూయిష్ఠమైన ఇంగ్లీషులోకి కందాలని మలచడం కష్టమని సూచించి ఒకటి రెండు చరణాలు సోదాహరణంగా చూపించారు. శ్రీశ్రీ, ఆరుద్రా వాం కవితల్లో ఆంగ్లశబ్దాలుధారాళంగా వాడినా, పూర్తి ఆంగ్లకందం చేయలేదన్నారు. మనం ఒక ఆంగ్లకందం ప్రయత్నించి చూద్దామా?

Rare is English kandam;
Rarer are verses in the lengthy ones; but

Are all we not poets?

Are all not competent in Anglo-Saxon?

అని ధైర్యం చెప్పుకొని అనువాదాలెలా ఉంటాయో చూద్దాం. పైన చూపిన ఆంగ్లకందంలో బ్రాకెట్లు పెట్టినచోటసంధి చేసుకొని చదవాలి. ఉదా: రెండోపాదంలో "వెర్సెసిన్‌ది"; నాలుగోపాదంలో "కాంపిటెంటినాంగ్లోశాక్సన్".(ఆంగ్లపదాలు కవిత్వంలో వాడినప్పుడు సంధి చేయడం కొత్త కాదు ; పూర్వకవిప్రయోగాలు చాలా ఉన్నాయి.తిరుపతివేంకటకవులే "ఎంప్రెసఫిండియా"( ఎంప్రెస్+ఆఫ్+ఇండియా) అంటూ సంధి చేయడమే కాక దీర్ఘాక్షరం (ఆఫ్)ని హ్రస్వం(అఫ్) చేశారు. ఈవిధంగా సాంప్రదాయిక యతిప్రాసయుతకందపద్యం సాధ్యమనిపించినతరువాత అందరికీ తెలిసిన కొన్ని సుమతిశతకపద్యాలను ఇంగ్లీషులోకి అనువదించి చూద్దాం.

| | |
|---|---|
| తన కోపమె తన శత్రువు | His ire is his enemy |
| తన శాంతమె తనకు రక్ష, దయ చుట్టంబౌ | His equanimity is the helpful armor! |
| తన సంతోషమె స్వర్గము | His ecstasy heavenly |
| తన దుఃఖమె నరకమండ్రు తథ్యము సుమతీ. | His anguish is to him a hell for certain! |

ఎ ఆంగ్లకందంలో "ఈక్వానిమిటీ" లో అంత్యాక్షరం(టీ) హ్రస్వం(టి) అవుతుంది. ఇది గాని సులభంగా ఉందనిపిస్తే ఇంతకంటే కొంచెం కష్టమైనది :

| | |
|---|---|
| ఉపకారికి నుపకారము | What is so great in re- |
| విపరీతము కాదు సేయ వివరింపంగా | -quiting someone for all the kindness shown? But, |
| నపకారికి నుపకారము | great is that when unhesi- |
| నెపమెన్నక సేయువాడు నేర్పరి సుమతీ. | -tatingly one assists a terrible enemy! |

ఈ ఇంగ్లీషు కందానికి మొదటి సుమతిశతకపద్యానికున్న ధార లేదని గమనించే ఉంటారు. అర్థం సరిపెట్టుకున్నా, ఒకచోట పాదం, రెండుచోట్ల పదాలూ తెగేయి. తెగకుండా, అర్థం పోకుండా, యతిప్రాసనియమాలు పాటిస్తూ, మూలానికి న్యాయం చేకూర్చడం కష్టమైన పనే. అందుకే, తెలుగు కందాలలాగనే ఇంగ్లీషువికూడా- అంటే, పాదానికి పాదం సరిపెడుతూ, పాదాదిని ఒకేమాట వచ్చేటట్టు - రచిస్తే, వినటానికి బాగుంటాయేమో! ఇటువంటిపద్ధతిలో అందరికీ తెలిసిన మరో సుమతిశతకపద్యం :

| | |
|---|---|
| ఏరకుమీ కసుగాయలు | Don't you pluck unripe fruit |
| దూరకుమీ బంధుజనుల దోషము సుమ్మీ | Don't you ever critique the doyen relative |
| పారకుమీ రణమందున | Don't you flee in battle |
| మీరకుమీ గురువునాజ్ఞ మేదిని సుమతీ. | Don't you transgress at all the Don'ts of teacher! |

ఇందులో ప్రతితెలుగు పాదానికీ సరిపోయేలా ఇంగ్లీషుపాదముంది. ప్రతిపాదంలోనూ మొదటి రెండుమాటలూ (Don't you) పునశ్చరణం అవడం చేత ప్రాస సుకరమైంది. అర్థం గురించిన ఒక మనవి: రెండవపాదంలో "దూరకుమీ బంధుజనుల" అని అంతమంది బంధువులకీ వర్తింపేటట్టు కాకుండా, "డోయెన్ రెలెటివ్" అని ఆంగ్లకందం లోకి అనువదించడంవలన, "రెస్పెక్టెడ్, సీనియర్ రెలెటివ్" అన్న అర్థం వస్తుంది; యతి కూడా సరిపోతుంది.

ఈవిధంగా ఇంగ్లీషులో కందం సాధ్యమనే అనిపిస్తోంది. అందులోనూ, సంస్కృతంలోలాగ యతిప్రాసవిలంఘనం (లాక్షణికుల సమ్మతితో) చేయగల్గితే, సులభసాధ్యమవుతుంది. అయినా, ఎందుకీ అవస్థ అంతా? ఎందుకీ కందాలతో కుస్తీ? హాయిగా ఫ్రీవెర్స్‌లో రాసుకోకూడదా? అంటే - సంతృప్తికరమైన సమాధానా లివ్వలేను. పోనీ, ఉపయోగం లేదనుకున్నా, వినోదానికే అనుకుందాం. లేదా, శ్రీశ్రీ ఎక్కడో అన్నట్టు ఈవ్యాసంగం ఒకవిధమైన ఆనందం- ఒక రకమైన exultation. చివరికి రెండు మూడు ఇంగ్లీషు కందాలతో ముగిస్తాను.

In this august meeting (6)
In the presence of many creative writers,
When this is read you think
Kandam is crucified because of this guy!

కాని, ఇంతకు ముందే అనుకున్నట్టు -

Rare is English kandam!
Rarer are verses in the lengthy ones; and
Are all we not poets?
Are all not competent in Anglo-saxon?

ఏమంటారు?

So, diligently together
Why don't we anglicize our kanda poems?
Adding this metre might
widen and embellish the world of English!

---References----------------------------------------------------------------------------------------------

(1) Parvatesaprabhusatakam by Sri Kota Sundararama Sarma (2) Sabda Manidarpana by Dr . Kedilaya (3)K.Ramakrishnayya:A common literary and prosodial tradition in South Indian languages. A literary festschrift, edited by S. Sonty, Sonty publications 1993. (4). Prataparudriyanatakam by Vedam Venkataraya Sastri. (5) Sri Pillalamarri Sivaramakrishna: TANA Patrika, November 1996.

(6) The First Telugu Literary Symposium (Atlanta,1998), where this paper was presented.

Please Patronize Our Advertisers

**Address for correspondence when the advertisers request to send to an address:** 1 Woodlake Drive, Piscataway, NJ 08854. When responding to this address please send us the particulars of the respondent. TFAS, TJ or any of its members are not responsible for any consequences arising out of this column.

**New Procudures for Advertising in Matrimonials: For immediate family ( like brothers, sisters, daughters and sons) of members of of good standing TFAS the matrimonial ad appears THREE consecutive times free of charge. A written request is needed for continuation for another set of three issues. For others, the ad donation is $10 per insert per issue. As the procedures are being changed from this issue, you will not find the ads ending with nos. 3 - 6 in this Matrimonials, in the next issue.**

**Coding: 1st ltr: Male or Female; Next two digits: Year, Next two digits: Month in which the ad appeared first. Next three digits: ID ; Next digit: No.times it appeared.**

**F990311632:** 39 yrs, elugu Speaking Divorcee with no encumbrances, fair, good looking, Permanent Resident with Professional Job in US seeks alliance from 35-44, non-smoking, mature, professional male. Please conact: Shobha Pemmaraju (912) 476-9137.

**F99031173:** Parents seek alliance for their daughter 25 yrs.5'5", US Citizen and US raised, Working in Management Information group from 27-29 yrs professional, Telugu Srivaishnava or brahmin well settled citizen or permanent residents. Please send details to the address below.

**F99031183:** Telugu brahmin parents invite alliance inquiries for US-raised engineer daughter, 31, 5' 0", pretty, slim, from professionals 32-40 who reside in east coast. Please call evenings (508) 881-3968.

**F99031193:** Brother invites allilances for Telugu Brahmin Doctor sister, 34, slim, fair, 5'3" completing residency in Opthalmology in East Coast, from well established professinals. Brief prior marriage, divorced, no encumbrances.(412)793-8039/ email to collur @hotmail.com

**F99031203**: Telugu Kapu female Software professional in TCS, India, 25, 5'3" seeks Kaput male software professionals below 30. email to gmamidi@yahoo.com

**F99051202:** Telugu Brahmin parents invite correspondence from south indian brahmins, 31-34, MDs, Residents, MBAs, PhDs for pretty, fair vegetarian 2nd yr. medical student. Please call (334) 821-6633 or (606) 806-9216.

**F99051212:** Telugu Brahmin parents (kausikasa gothram) invite alliance for heir daughter, 28, 5'-0", computer consultant, US Citizen, raised in USA, vegetarian and Indian values,f rom preferable US raised and/or educated brahmin boys, vegetarian, 29-32. Please call Prof. Narumanchi at (203) 562-0536.

**F99051222:** Seeking responses from professional men for daughter 22 year old 5'-4" Hindu Arya Vysya Medical Student (England). Visiting USA mid July 99. Will relocate in USA. PH: (914) 725-2918, Subgra@aol.com.

**F99071231:** Physician parents seek alliance for their 29 yrs old, 5'6" physician daughter. Citizen/Green Card Holders only. Well eudcated, family oriented medical or other professionals. Pl. respond to Box 511, Andover, NJ 07821

**M99030963:** Parents seek allliance for their 32, 5'7", US citizen, BS (Comp) from Texas, working as Com.Prog. Analyst, Tabla players, strict vegetarian, non-smoking, tee-totaller. Preference to Telugu speaking, music loving, Srivaishnava brides from US or India willing to settle in US. Pl. correspond with the address given below.

**M99030973:** Telugu brahmin parents invite alliance inquiries for US-raised MBA son, 31, 5'3". Good complexion from professional south indian brides 24-30 residing in the east coast. Pl. call evenings, (508) 881-3968.

**M99030983:** Telugu kapu Naidu male, 27, 5'10", software professional seesk telugu female elow 26 in the same field. Pl. write to gmamidi@yahoo.com.

## న్యూయార్క్

స్వేచ్ఛ చిహ్నంబుగ 'లిబర్టి స్టేట్యు' హార్బ
రునకు ముందుగా న్యూయార్కు లోన గలదు,
జ్యోతి పైకెత్తి EXILES (ఎక్సైల్సు)మాతచాటు
"పుడమి జనులు స్వేచ్ఛావాయువులను పీల్చు
డ" న్న రీతి మౌనముగ ప్రసన్న వదన
యగుచు, నది మూడు వందల ఐదడుగుల
అతి మహోన్నత మద్భుతమైన స్టేట్యు.
ఆమె చేయెత్తి చూపు "టార్చ్ ఆఫ్ లిబర్టి"
నూట ఏడు అంతస్థుల మేటి సౌధ
మగు వరల్డు ట్రేడ్ సెంటరు నధివసించి
కాంచ కార్లు చీమల రీతి కానుపించు
నంబరము దాకునచటి సౌధాగ్రములును
'ఐక్యరాజ్య సమితి' వి కార్యాలయాలు
"బ్రాడ్వే" "టైమ్ స్క్వేరు" "వాల్స్ట్రీటు" ప్రాంతములును
వసుధ పేర్గన్న "బ్రూక్లిను" వంతెనయును
కాంచదగ్గ "ఎంపైర్ స్టేటు" కట్టడములు
భూమి గర్భంబున స్వరంగములను రైళ్ళు
వాటి క్రిందను వేరొక వరుసలోన
లంబరేఖ మార్గంబున రైళ్ళు గలవు
భూమి క్రిందను ఆకాశమునకు క్రింద
అంగుళము వీడ లేదు న్యూయార్కు ప్రజలు.
లిఫ్టు నిమిషాన అంతస్తు లెక్కువంద
దండిగా నీరు విద్యుత్తు లుండు నచట
మిగుల శుభ్రంబుగా నుండు నగర మెల్ల
భూమి క్రిందను రైళ్లలో పోవునపుడు
దీపముల కాంతిని, తదేక దీక్ష, పుస్త
కములు చదువుదురలసట కానరాదు
వలచు సుఖములు కష్టముల్ పడిన పిదప.

- *D.A.L.N.* మూర్తి

HYDERABAD, AP

## "సన్యాసి"కి సాదర శుభాకాంక్షలతో *

జి. వి. ఆర్. కె. శర్మ
బోస్టన్, మాసచుసెట్స్

అవును మరి :
అదృష్టవంతులు , అన్వర్థనామధేయులు
అనాయాసంగా అస్త్రసన్యాసం చేశారు –
ప్రవృత్తిపరమైన పనులన్నీ పూర్తి చేసుకున్నారు
నివృత్తి మార్గం లోకి వెళ్తున్నారు నిక్షేపరాయుడిలా
బరువు దించుకున్న భారవాహుడిలా
కులాయం చేరుకుంటున్న విహాయసంలా
తేలిగ్గా , హాయిగా .
ఇక ముందు
చీకటి తోనే లేవాలని కాని
చేత కాఫీ మగ్గుతో కారెక్కాలని కాని
అరుస్తున్న బీపర్ కై నడుము తడుము కొని
హైవేలో ఆలోచిస్తూ పోవాలని కాని
అడ్డమైన వాటికీ పిలుస్తారని కాని
అర్ధరాత్రి లేచి వెళ్ళాలని కాని
హెచ్ ఎమ్ వో గురించిన హైరాణ కాని
సీ ఎమ్ ఈ గురించిన చింత కాని
మాల్ ప్రాక్టిస్ గురించిన మథన కాని
ఏవీ లేవు .
ఇంటా బయటా అంతా అనుభవాని కొచ్చినట్టే
ఇక మిగిలింది ఆముష్మికం ఒక్కటే –
అరిషడ్వర్గాల కోలాహలంలో "కోహం" అన్వేషణ
అంతరంగ ప్రశాంతభావనకై
అప్రాప్తమనోహరి ముక్తికాంతకై
అహరహమూ అనుస్మరణ –
విజయ సాహచర్య జీవనపథకంలో
ఆధ్యాత్మిక నిత్యానుష్ఠానపు తమకంలో
గీతాధ్యయన తత్పరులు కండి
ఉపనిషత్సుధామాధురి చవి చూడండి
తప్పక లభిస్తుంది నిశ్చల చిత్తవృత్తి
తదుపరి చిదచిత్సంశయ నివృత్తి
చివరికి జీవన్మోక్షప్రాప్తి .

---

* ( సోదరుడూ, సరళ హృదయుడూ, సాటి(లేని)వైద్యుడూ నేమాన గోపాలరావు (సన్యాసి ) రిటైరవుతున్న సందర్భంలో )

## విలన్


సినిమాలలో చివరవరకు పోరాడి
విన్ కాలేకపోయేవాడు.
– ఒ.వి.నర్సన్, కలువాయి.

డ్రయివర్ సుబ్బు, రామనాథాన్ని ఆస్పత్రి పాల్జేసిన యాక్సిడెంట్ కేసు కోరువారి విచారణకు వచ్చింది. లాయర్లు వాదించుకుంటున్నారు.

'నా క్లయింట్ సుబ్బుకి పాతిక సంవత్సరాల డ్రయివింగ్ అనుభవం ఉంది. పరధ్యానంగా నడుస్తూ....'

'శుద్దాబద్ధం. నా క్లయింట్ రామనాథానికి నలభై ఏడేళ్ల వాకింగ్ అనుభవం ఉంది. ఆ పరధ్యానం సుబ్బుదే!'

కె. అనందరావు
హైదరాబాదు-7




**An Appeal:**

If you wish please send us information and news about yours and your children achievements, marriages, births etc. We will publish them in Telugu Jyothi so that all of us can share your happiness and offer our congratulations .


**NIRMALA AKKAPEDDI, MD**

*Board Certified Internist*

**66 Sunset Strip, Suite 400**
**Succussana, NJ 07876**
**(973) 584-3545**

*Evening & Weekend*
*Appointments Available*
*Most HMOs are Accepted*
*On Staff at*
**Morristown Memorial Hospital**

# Mala Corals

Corals ◆ Jades ◆ Pearls
(All precious & semi-precious beads & stones)

Vijitha Reddy
Phone: (718) 739-1875
Fax: (718) 206-3922

*By Appointment Only in New York, U.S.A.*



# Usha Avva, M.D.

Board Certified in Pediatrics

Specialized in Pediatric Asthma

New Patients Welcome

Most Insurances Accepted

**Middlesex Pediatrics**
908 Oak Tree Road, Suite C
South Plainfield, NJ 07080

**(908) 754-6556**

Flexible Hours for Working Parents
Evening and Weekend Appointments



**The Telugu Fine Arts Society,Inc.**
(A TAX EXEMPT & NOT FOR PROFIT CORPORATION)
10 Taylor Run, Holmdel, NJ 07733
(732) 957-0404
తెలుగు కళా సమితి


## MEMBERSHIP APPLICATION FORM

From__________ To__________ (New/Renewal)
(Month/Year) (Month/Year)

MEMBER: (Dr./Mr./Mrs./Ms.) __________ Last Name __________ First Name

SPOUSE: (Dr./Mr./Mrs./Ms.) __________ Last Name __________ First Name

SPOUSE: (Dr./Mr./Mrs./Ms.) __________ Maiden Last Name __________ Maiden First Name

CHILDREN/ DATE OF BIRTH __________ __________

ADDRESS: __________
Number Street Apartment No.
__________
City State/Zipcode

PHONE: __________ Home (Member) __________ Office (Member)
__________ E-Mail __________ Office Phone (Spouse)

OCCUPATION:__________ Member __________ Spouse

I do not have any objection to publish my name/spouse's name/children's names/ children's ages/dates of birth/address/phone number/e-mail number/my occupation/spouse's occupationin TFAS annual directory.
(PLEASE STRIKE OUT UNWANTED ITEMS)

SIGNATURE: __________ DATE: __________

MEMBERSHIP DUES: ( ) LIFE US $150 ( ) ANNUAL US $35/Year
CANADIAN MEMBERS: ADD US$50 FOR LIFE AND US$10 FOR ANNUAL

Please make check payable to Telugu Fine Arts Society and mail it along with duly completed application form to: TFAS, C/O Dr. Murali Kolli, 23 Sagamore Ave. Suffern, NY 109701

Children of members automatically become members of TFAS Youth Association. Children above 18, working and living away from home should seek membership separately.

## MOVED?

Telugu Jyothi is sent on US Bulk Mail which normally takes about 2-3 weeks before it reaches the addressee. ***US post office do not redirect bulk mail.*** When it is returned to us, it costs $0.50 each time. ***Please send us your new address everytime you move promptly.***

Effective Date:__________

Name:__________

**New Adress**: Street:__________

City, State, Zip:__________

Phone & E -Mail:__________

**Old Address**: Street:__________

City, State, Zip:__________

Mail to: TFAS C/O Dr.Ramakrishna Seethala, 17 West Kincaid Dr. West Windsor, NJ 08550. Your cooperation is well appreciated



Sekhar Vemparala MBA, CFP

# American Express Finanical Advisors Inc.

## Talk To Us About A Roth IRA. We *Might* Make A Convert Out Of You.

With all the media attention about the new Roth IRA, you might think converting to one is an automatic decision.

For many, a Roth conversion is a good move. But for others, a traditional IRA is still the way to go. So how do you decide?

At American Express Financial Advisors we can interpret the new rules — then help you determine what works best for you.

Call today for a free, initial consultation.

*Financial advice for changing times.*

**Sekhar Vemparala MBA, CFP**

**61, South Paramus Road, Mack Center IV, Paramus NJ 07652**

**(800) 437-8526**

AMERICAN EXPRESS® FINANCIAL ADVISORS

0198/1298

# Shanthi Travel, Inc.

194 DIAMOND BRIDGE AVENUE
HAWTHORNE, NEW JERSEY 07506

**Phone: (973) 423-4444**
**Fax: (973) 423-4459**

AUTHORIZED AGENT FOR AIR INDIA
DELTA, LUFTHANSA & SINGAPORE AIRLINES

FRIENDLY & COURTEOUS SERVICE

FULLY COMPUTERIZED

WE SPEAK TELUGU, HINDI, KANNADA & URDU

ALL DOMESTIC & INTERNATIONAL TRAVEL

TICKETS SENT BY FEDERAL EXPRESS FOR NEXT DAY DELIVERY

COMPLETE VACATION & BUSINESS TRAVEL

Please call
**Satyam Srikonda CTC**
**Shanthi Srikonda CTC**

HOURS

Mon. – Fri. : 10 am - 6 pm
Saturday : 10 am - 2 pm

PLEASE CALL (973) 423-4444 ANY TIME FOR EMERGENCIES

AMERICAN EXPRESS **Travel Agency** Representative

Member
ASTA
American Society of Travel Agents